Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039


అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 | సంచిక : 287 | బుధవారం | జూన్ 10, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 03 | Issue No : 287 | Wednesday | 10 JUNE 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana




# వీరు రెవెన్యూ అధికారులా..!
## లేక యమకింకరులా..




వివరాలు 2లో..

- పేదలంటే వీరికి చులకనా.. » మహిళలంటే మరింత హేళన.. » కాసులే ముఖ్యం కాగితాలతో పనిలేదు..
- భూకబ్జాదారులకే కొమ్ము కాసుకుంటూ.. » ఏ తహసిల్దార్ వచ్చినా ప్రజల్లో చులకన చేసేలా.. » చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందంగా » చేతివాటం చూపిస్తున్న వీఆర్వోలు » విసిగిపోతున్న ప్రజలు » ముడుపులు చెల్లిస్తే ఎలాంటి తప్పుడు డాక్యుమెంట్లకయిన రెడీ అంటూ » పౌర సమాచార చట్టాన్ని కూడా తుంగలో తొక్కుతూ » ఏర్పేడు మండల సర్వేయర్ పనితీరుపై సోకిస్తున్న ప్రజలు
- మండల మేజిస్ట్రేట్ కే మాయని మచ్చ తెస్తున్నారా.. » రాజశేఖరా ఓసారి చూడలేరా వీరిని..

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి/ఏర్పేడు :

ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజకీయ పార్టీలు, ప్రజా ప్రభుత్వాలు , అధికారుల తీరును చూసి విసిగి వేసారిపోయి ఒకనాటి ఆంగ్లేయుల పాలనను గుర్తుకుతెచ్చుకుంటారని స్వాతంత్ర్యము రాకమునుపే చక్రవర్తి రాజగోపాలాచారి చెప్పినది అక్షర సత్యాలుగా నిలుస్తున్నాయని చెప్పడానికి సిగ్గుతో సోకిస్తుంది ఈ ప్రజానీకం. నవ్విపోదురు గాక నాకేల సిగ్గు అన్న చందాన నాలుగు రూపాయల కోసం నమ్మి వచ్చిన నిరుపేద ప్రజల పట్ల నిర్లక్ష్యం, అశ్రద్ధ, అవమానకర రీతిలో చూస్తున్న ఈ అవినీతి అధికారులు వీరికి అండగా ఉన్న నేతలను చూసి నేల తల్లి నిలువునా దహించి పోతుందని చెప్పడంలో తప్పులేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటుతున్న దళితుల పట్ల ఇంకా వివక్ష కొనసాగుతుందంటే పేద బడుగు బలహీన వర్గాల ,అణగారిన, అభివృద్ధి కి నోచుకోని అభాగ్యులెందరు ఈ అవినీతి తిమింగలాల మధ్య బ్రతికి బట్ట కట్టడం సాధ్యమా అన్న ప్రశ్న అణగారిన వర్గాలోంచి పుట్టుక రావడం తప్పేమీ కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇంతకీ ఇలాంటి పరిస్థితి నెలకొన్న గ్రామం మండల ఎక్కడ ఎందుకు ఏమిటీ ఎలా అనే వివరాలలోకి వెళితే..



---

## మమతా బెనర్జీ నివాసంలో సిఐడి సోదాలు



కోల్ కతా : మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నివాసంలో సిఐడి సోదాలు చేపట్టింది. పార్టీ ఎమ్మెల్యే సంతకాలను ఫోర్జరీ చేశారన్న ఆరోపణలకు సంబంధించి, పశ్చిమబెంగాల్ పోలీస్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ (సిఐడి) మంగళవారం 30బి, హరీష్ చటర్జీ వీధిలోని మమతా బెనర్జీ నివాసానికి చేరుకుంది.

2 లో

## లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం వైమానిక దాడి



» ఎనిమిది మంది మృతి

బీరూట్ : ఇజ్రాయిల్ సైన్యం దక్షిణ లెబనాన్‌లోని టైర్ నగరంలో నివాసిత భవనాన్ని లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఎనిమిది మంది మృతి చెందారని పౌర రక్షణ శాఖ మీడియాకు వెల్లడించారు.

2 లో

---


# మండుతున్న ఎండలు..

## శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటితే ప్రాణాంతకమే!

- దేశవ్యాప్తంగా 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు » తీవ్రమైన వడగాల్పులతో పెరుగుతున్న మరణాల సంఖ్య » వృద్ధులు, చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఎండలు » రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గకపోవడంతో తప్పని ఆరోగ్య ముప్పు
- తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్న వైద్య నిపుణులు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా తీవ్రమైన వడగాల్పులు ప్రజలను వణికిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ దాటి నమోదవుతుండటంతో ప్రజారోగ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ అధిక ఉష్ణోగ్రతల కారణంగా మరణాల సంఖ్య కూడా పెరుగుతోందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.కేవలం ఒక్క రోజు తీవ్రమైన వేడి కారణంగా దేశవ్యాప్తంగా సుమారు. 3,400 అదనపు మరణాలు సంభవించవచ్చని, అదే ఐదు రోజుల పాటు వడగాల్పులు కొనసాగితే ఈ సంఖ్య 30,000కు చేరవచ్చని ఓ అధ్యయనం అంచనా వేసింది.వైద్య నిపుణుల ప్రకారం, అధిక వేడి వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు దశలవారీగా తీవ్రమవుతాయి.

- మిగతా 2లో..



---



## స్టీల్ ప్లాంట్ బాధితులకు అండగా ఉంటాం

- బాధిత కుటుంబాలకు లోకేశ్ పరామర్శ
- అధికారుల నుంచి ప్రమాద వివరాలు ఆరా

ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. మంగళవారం ఉదయం కేజీహెచ్ ఆస్పత్రికి చేరుకున్న మంత్రి.. మార్చురీలో ఎంతమంది ఉన్నారనే దానిపై జాయింట్ కలెక్టర్ విద్యాధరిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో చనిపోయిన ఎమినిది మంది బంధువులను పరామర్శించారు. వారి నుంచి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.

- మిగతా 2లో..

---

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదం దురదృష్టకరం

## డిప్యూటి సిఎం పవన్

- బాధితులకు పూర్తి అండగా ఉంటాం » ఏపీ ఉపముఖ్యమంత్రి



ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం : విశాఖ ఉక్కు కర్మాగారంలో మెటల్ లిక్విడ్ లాడిల్ పేలి ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న ఆయన, మొదట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.

2 లో..

అనంతరం స్టీల్ ప్లాంట్ పరిధిలోని ప్రమాద స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, యాజమాన్యంతో మాట్లాడారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఘోర ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు కోసం ముగ్గురు నిపుణులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, త్వరలోనే ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆస్పత్రిలో ఉన్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని స్పష్టం చేశారు.

---



## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు

- బొత్స సత్యనారాయణ » విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం బాధాకరమన్న బొత్స » బాధితులు కోరుతున్న పరిహారం ఇవ్వాలని వ్యాఖ్య » మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్ ఘోర ప్రమాదంలో గాయపడి కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, కేకే రాజులతో కూడిన బృందం పరామర్శించింది. అనంతరం మీడియాతో బొత్స మాట్లాడుతూ...

వివరాలు 2లో..

---

# వైసీపీ 'శవ రాజకీయాలు' చేస్తోంది

- మంత్రి నారాయణ » విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించిందన్న నారాయణ » సీఎం, డిప్యూటీ సీఎం, లోకేశ్ ఘటనను పర్యవేక్షిస్తున్నారని వెల్లడి
- 2029 ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు మళ్లీ గుణపాఠం చెబుతారని హెచ్చరిక



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ దుర్ఘటనపై కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించిందని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి గ్రీవెన్స్ సెల్‌లో పాల్గొన్న ఆయన, ఈ ప్రమాదం నేపథ్యంలో తాను తిరుపతిలో పాల్గొనాల్సిన అధికారిక కార్యక్రమాన్ని కూడా రద్దు చేసుకున్నట్లు వివరించారు.

2 లో

## సంపాదకీయం

# ట్రంప్‌కు వీసా దెబ్బ !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మహాశయుడికి ఎదురుగాలి వీస్తోంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఇరాన్‌పై యుద్ధం చేయడాన్ని అమెరికా పౌరులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ఇక ప్రపంచమంతా కూడా ట్రంప్ యుద్ధ పిపాసపై మండిపడుతోంది. అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో పడ్డాయి. ఇంధనం దొరక్క అనేక దేశాలు అల్లాడి పోతున్నాయి. ఈ తరుణంలో ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా విదేశీ వృత్తి నిపుణుల హెచ్1బీ వీసాలకు ట్రంప్ సర్కార్ విధించిన లక్ష డాలర్ల ఫీజు చట్టవిరుద్ధమంటూ అమెరికాలోని బోస్టన్ ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుతో అనేక కంపెనీలకు ఊరట లభించినట్లయ్యింది. దీనిపై ప్రవాస భారతీయ సంఘాలు, డెమోక్రాట్లతో పాటు ట్రంప్ సొంత పార్టీ అయిన రిపబ్లికన్ నేతలూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ పరిణామాలు వీసాల జారీపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయన్న చర్చ జరుగుతోంది. అలాగే ఈ తీర్పుతో భారతీయులకు ప్రయోజనం ఎంతన్నది కూడా చర్చిస్తున్నారు. అమెరికా హెచ్-1బీ అనేది.. నాన్ ఇమిగ్రెంట్ వీసా. ప్రధానంగా ప్రత్యేక వృత్తుల్లో సాంకేతిక నైపుణ్యమున్న విదేశీయులను ఉద్యోగాల్లో నియమించుకోవటానికి యూఎస్ కంపెనీలను ఇది అనుమతిస్తుంది. అగ్రరాజ్యం ఏటా 65వేల మందికి ఈ వీసాలను జారీ చేస్తుంది. దీంతోపాటు అక్కడే మాస్టర్స్ చేసిన మరో 20వేల మందికి ఇవ్వాలనే నిబంధన ఉంది. అంటే మొత్తంగా ఏటా 85వేల హెచ్-1బీ వీసాలు జారీ అవుతుంటాయి. ఈ వీసాలు పొందినవారిలో దాదాపు 70శాతం మంది భారతీయులే ఉంటున్నారు. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉంది. సాధారణంగా వీసాల కోసం అయ్యే ఖర్చును కంపెనీలు భరిస్తాయి. గతంలో ఇందుకోసం 2 వేల నుంచి 5 వేల డాలర్ల వరకూ ఖర్చు కాగా.. గతేడాది సెప్టెంబరులో ఈ వీసా ఫీజును ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచేసారు. విదేశీ ఉద్యోగులపై ఆధారపడకుండా కంపెనీలు అమెరికన్లను నియమించుకోవాలనే ఉద్దేశంతో ఈ ఫీజును పెంచారు. దీంతో భారతీయులపై పెను ప్రభావమే పడింది. ఈ స్థాయిలో ఫీజును భరించలేక చాలా కంపెనీలు హెచ్-1బీ నియామకాలను తగ్గించాయి. ఈ ఫీజును సవాల్ చేస్తూ పలు న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే హెచ్-1బీ వీసా ఫీజులపై విచారణ జరిపిన బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు.. అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలపనందున దానిని చట్టవిరుద్ధ పన్నుగా పరిగణిస్తున్నామని స్పష్టం చేసింది. ఈ ఫీజు చెల్లబోదంటూ కీలక తీర్పు వెలువరించింది. దీంతో అమెరికా కంపెనీలపై తక్షణ ఆర్థికభారం తగ్గినట్లయ్యింది. అయితే, తీర్పు నేపథ్యంలో ఈ ఫీజును పూర్తిగా ఎత్తివేస్తారా? అంటే కాదనే సమాధానమే వినిపిస్తోంది. బోస్టన్ కోర్టు తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీల్ చేస్తామని వైట్‌హౌస్ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. అదే జరిగితే.. మరికొన్ని నెలల పాటు ఈ అంశం న్యాయస్థానాల్లో మగ్గనుంది. గతంలో కింది కోర్టు ఇచ్చిన తీర్పును ట్రంప్ సర్కారు అప్పీల్ చేసి గెలిచిన సందర్భాలూ ఉన్నాయి. దీన్నిబట్టి చూస్తే.. ఫీజు భారం నుంచి కంపెనీలకు పూర్తి మినహాయింపు దక్కనట్టే..! ఈ తీర్పు వల్ల ఏటా ఇచ్చే హెచ్-1బీ కోటాలో ఎలాంటి మార్పు ఉండదు. వీసా వస్తుందన్న గ్యారెంటీ కూడా లేదు. కాకపోతే.. ప్రస్తుతానికి ఫీజు భారం తగ్గడంతో ఈ అవకాశాన్ని అమెరికా కంపెనీలు సద్వినియోగం చేసుకునే వీలుంది. ఇప్పటికే వృత్తి నిపుణుల కొరతతో సతమతమవుతున్న కంపెనీలు.. మళ్లీ విదేశీ ఉద్యోగుల నియామకాలు పెంచుకునే వీలుంది. సాధారణంగా వీరిలో అత్యధిక అవకాశాలు భారతీయులకే దక్కుతాయి కాబట్టి.. మనవాళ్లకు కొంతమేర ఉపశమనం లభించినట్లేనని వృత్తి నిపుణులు భావిస్తున్నారు. అయితే అనేక వివాదాస్పద నిర్ణయాలతో ట్రంప్ ప్రజలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఈ వీసా నిబంధనల కారణంగా అమెరికాకు వచ్చే వృత్తి నిపుణులకు కొరత ఏర్పడింది. ఈ క్రమంలో హెచ్-1బీ వీసా ఫీజుపై ట్రంప్ నిర్ణయాన్ని కొట్టివేస్తూ.. ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై అమెరికా లోని ప్రవాస భారతీయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది. ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పోరా స్టడీస్ కి చెందిన చీఫ్ స్పందించారు. హెచ్-1బీ వీసా రుసుముపై ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఆధారిత వలసల వ్యవస్థపై స్థిరత్వాన్ని ఇది తిరిగి తీసుకొస్తుందన్నారు. అమెరికాలో సాంకేతిక, ఆరోగ్య సంరక్షణ, అధునాతన తయారీ రంగాల వృద్ధికి ప్రపంచంలోని ప్రతిభావంతులు అవసరమని ఇక్కడి నిపుణులు అభిప్రాయపడ్డారు. విధానపరమైన మార్పులు, చట్టబద్ధమైన అధికారం, ఆర్థిక గణాంకాలపై ఆధారపడి ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇండియాస్పోరా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ జోషిపురా కోర్టు తీర్పుపై హర్షాతిరేకాలు తెలియజేశారు. అయితే, ట్రంప్ యంత్రాంగం ఈ విషయాన్ని ఇంతటితో ముగుస్తుందా.. లేదా అనే దానిపై అనుమానం వ్యక్తంచేశారు. ట్రంప్ యంత్రాంగానికి, న్యాయవ్యవస్థలకు మధ్య ఇటీవల జరిగిన పలు వివాదాలను ప్రస్తావించారు. చట్టానికి విరుద్ధంగా.. విధానపరమైన అంశాలతో అమెరికా ప్రభుత్వం హెచ్-1బీ వీసాదారుల కు మరిన్ని అడ్డంకులు సృష్టించవచ్చని హెచ్చరించారు. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ గతేడాది సెప్టెంబరులో ట్రంప్ తీసుకొన్న నిర్ణయం సంచలనం సృష్టించింది. ట్రంప్ నిర్ణయాన్ని యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో సహా పలు డెమోక్రటిక్ రాష్ట్రాలు కోర్టులో సవాల్ చేశాయి. ఈక్రమంలో బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు ట్రంప్ నిర్ణయం చట్టవిరుద్ధమైనదని ప్రకటించింది. అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకుండా అధ్యక్షుడు మాత్రమే దీనిపై నిర్ణయం తీసుకోలేరని స్పష్టం చేసింది. అయితే, ఈ తీర్పుపై ట్రంప్ యంత్రాంగం అప్పీల్ చేయనున్నట్లు తెలుస్తోంది.

## మమతా బెనర్జీ నివాసంలో సిఐడి సోదాలు

అయితే ఈ చిరునామా పార్టీ కార్యాలయంగా నమోదై ఉంది. దీంతో అక్కడికి చేరుకున్న సిఐడిని పార్టీ కార్యకర్తలు అడ్డుకున్నారు. కొంత సేపు వాగ్వివాదం అనంతరం సిఐడి బృందం ఆ నివాసంలో సోదాలు చేపట్టింది. మమతా బెనర్జీ, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ఇద్దరూ ఇంట్లో లేనందున సిఐడి అధికారులను లోపలికి అనుమతించలేమని టిఎంసి మాజీ ఎంపి సుభాశిష్ తెలిపారు. వారు నివాసంలో ఉన్న సమయంలో, రెండు రోజుల తర్వాత తిరిగి రావాలని అధికారులను కోరారు. తమ దర్యాప్తుకు సుభాశిష్ ఆటంకం కలిగిస్తున్నారని సిఐడి అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇరువురి మధ్య కొంత సేపు వాగ్వివాదం నెలకొంది.

## లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం వైమానిక దాడి

ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపొమ్మని నివాసితులకు ఇజ్రాయిల్ సైన్యం మంగళవారం ఉదయం ఆదేశాలు జారీ చేసిన కొద్దిసేపటికే దాడులకు పాల్పడడం గమనార్హం. ఈ దాడుల్లో అమాయక ప్రజలు ఎనిమిది ప్రాణాలు కోల్పోయారు.కాగా, లెబనాన్‌పై జరుపుతున్న దాడులకు ప్రతిగా ఇజ్రాయిల్‌పై ఇరాన్ సోమవారం క్షిపణులతో దాడులకు పాల్పడింది. దీంతో ఉద్రిక్త పరిస్థితులకు దారితీశాయి.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదం దురదృష్టకరం



బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ పవన్ కల్యాణ్ కీలక ప్యాకేజీని ప్రకటించారు. ప్రమాదంలో మరణించిన రెగ్యులర్ ఉద్యోగుల కుటుంబాలకు రూ. 1.72 కోట్లు, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు రూ. 45.75 లక్షల పరిహారంతో పాటు, మృతుల కుటుంబాలకు అదనంగా రూ. 25 లక్షల సహాయం అందజేస్తామన్నారు. అంతేకాకుండా, స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికులు ఎవరూ నివాసాల గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రతి కార్మికుడు తమ రిటైర్మెంట్ వరకు స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్ లోనే కొనసాగేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# వీరు రెవెన్యూ అధికారులా..!

అది కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం.పేదల పాలిట దేవుడిలా కనిపించే వెంక టేశ్వరుడి నామ ధ్యేయం కలిగిన వెంకటేశ్వర్లు జిల్లా సర్వోన్నతాధికారి గా ఉన్న తిరుపతి జిల్లా లోని జిల్లా కేంద్రంకు కూతవేటు దూరం లో ఉండే ఏర్పేడు మండలం. ఈ మండలానికి ఏ తహసీల్దార్ వచ్చినా అక్కడే తిష్ట వేసి ఉన్న ఒక అవినీతి ముఠా ఆటలో ఆడాల్సి ఉంటుంది.అలా కాదని భిన్నంగా పోయారా ఒక విఆర్వో కి ఒక పార్టీ నాయకుడు అండ దండ, ఇక మండల సర్వేయర్ కు అయితే అందరూ అండగా ఉండి తీరాల్సిందే .ఇక వీరకి డిప్యూటీ తహసీల్దార్ నాయకత్వ. ఇలా ఈ ఏర్పేడు మండల పరిస్థితి అని ప్రజలలో ఒకటే చర్చ సాగుతోంది. కారణం

లిఈ మండలంలో ఎండి పుత్తూరు గ్రామానికి చెందిన పుత్తూరు బత్తెమ్మ అనే ఎస్సీ మహిళను తన పొలం విషయంలో రెవెన్యూ కార్యాలయం చుట్టూ కొన్ని సంవత్సరాలు తరబడి తిప్పుకుంటూ కాలయాపన చేస్తూ..ఇదే విషయంపై సాక్షాత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అదేవిధంగా మంత్రి నారా లోకేష్ ని కూడా కలిసి అర్జీలు ఇచ్చినా న్యాయం జరగలేదని దీనికి అంతటికి కారణం మండల సర్వేర్ కి మండల డిప్యూటీ తాసిల్దార్ కి విఆర్ఓకి మూడు లక్షలు డబ్బులు అడిగారని ఇస్తేనే తన పని చేస్తామన్నట్లు సదరు మహిళ వాపోతుంది.బాధిత మహిళ బాధ విన్న ఆర్డిఓ నేరుగా పొలం వద్దకు వచ్చి సర్వే చేసి జెండాలు నాటి వెళ్ళి తన పొలాన్ని తనకు కేటాయిస్తమని అన్న తర్వాత కూడా స్థానిక సర్వేయార్ తన పొలాన్ని తనకు కేటాయించకుండా జాప్యం చేస్తుంటే నాలుగు నెలలు మండలం చుట్టూ తిరిగిన గాని ఫలితం లేకపోవడంతో తిరుపతి జిల్లా కలెక్టర్ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగిందని బాధితమహిళ వాపోయింది. తిరుపతి జిల్లా కలెక్టర్ విఆర్ఓ కి ఫోన్ చేసి తన పొలాన్ని తన పేరుతో చేసి ఇవ్వమని చెప్పడం జరిగిందని అయినా కూడా మండలంలో పట్టించుకోక పోగా ఈ మధ్యకాలంలో తాసిల్దారులు బదిలీలపై వెళ్లడంతో కొత్తగా వచ్చిన తాసిల్దార్ రాజశేఖర్ ప్రతి పేదవాడికి పని చేయమని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పై అధికారుల మాటలు ధిక్కరించిన వారిలో మండల సర్వేయర్ అదే విధంగా మండల డిప్యూటీ తాసిల్దార్ ,విఆర్ఓ లేనని బాధిత మహిళ ఆవేదన వ్యక్తంచేస్తోంది.వచ్చిన ప్రతి ఎమ్మార్వో ని కలిసి ఆమె కన్నీటి పర్యంతం అవ్వడమే ఆమె పనయిందని వాపోతుంది.

ఆమె మండలానికి వెళ్ళిన ప్రతిసారి తనను చూసి హేళన చేస్తూ మనోవేదనకు గురి చేస్తున్నారని దిక్కు ఉన్న చోట చెప్పుకోవచ్చన్న విధంగా తనను కించపరిచి మాట్లాడడం మానసికంగా బాధపడుతున్నానని ఆమె బాధాకరం వ్యక్తం చేసింది. ముఖ్యంగా మండలంలో పై స్థాయి అధికారులు పనితీరు చాలా చక్కగా ఉందని అయితే ఈ ముగ్గురి వలన తాను మనోవేదనకు గురవుతున్నానని 14 సంవత్సరాలు తిరిగి ఆరోగ్యం కూడా క్షీణించి ఆయుస్సు కూడా పోయే స్తితికి వచ్చిందని ఈ ముగ్గురు అధికారులే బాధ్యత వహించాలని ఆమె బాధను వెళ్ళబోసుకున్నారు.

14 సంవత్సరాలుగా తాను తిరుగుతున్నప్పటికీ ఈ విధంగాతనని ఈ విధంగా ఈ ముగ్గురు అధికారులు చూసిన విదంగా ఎప్పుడు ఏ అధికారి కూడా హేళన చేసి మాట్లాడలేదని ఇప్పుడు వచ్చిన ఈ అధికారులు కేవలం డబ్బు ఇవ్వలేదని నెపంతో కించపరిచి మాట్లాడడం జరుగుతుందని పై అధికారులు స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి తనలాంటి బాధ మరొకరు అనుభవించకూడదని ఆమె ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజలు కష్టార్జితంతో జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు ప్రజలకు మంచి చేయాలే తప్ప ప్రజలను చూసి అవహేళన చేయకూడదని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వీరి ముగ్గురిపై మునుముందు మానవ హక్కుల కమిషన్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు ఆమె తెలియజేశారు.

పై అధికారులు ఆమెను డబ్బులు అడిగినప్పుడు తాము డబ్బులు అడిగినట్టు ఆధారాలు చూపించిన తర్వాతే మాట్లాడే విదంగా బెదిరిస్తున్నారని ఆమె తెలియజేశారు. అయినా కూడా సాధారణమైన ప్రజలను ఒక అధికారి డబ్బులు అడిగేటప్పుడు ఎలా చూపించగలమని ఆమె ప్రశ్నించారు. 14 సంవత్సరాలు తాను తిరిగేటప్పుడు కూడా ఇలాంటి అధికారులు ఎప్పుడు తనకు కనబడలేదని ఇంత నీచంగా మాట్లాడుతూ చేతనైంది చేసుకో అని చెప్పిన అధికారులను వీళ్ళ ముగ్గురిని చూస్తున్నానని ఇలాంటి అధికారులు వలన ప్రజలు కొంతమంది ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తారని దయచేసి ఉన్నతాధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని ఇక తిరిగి విసిగి వేసారి పోయానని ఇక నాకు ఆత్మహత్య శరణ్యమని ఆమె ఆవేదనను వ్యక్తపరిచారు.

ఇంతటి దారుణానికి ఒడిగట్టి తనని హేళన చేసిన ఈ ముగ్గురి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే మానవ హక్కుల కమిషన్ కి. అలాగే రాష్ట్రపతికి తన గోడు విన్నవించుకుంటానని బాధిత మహిళ పుత్తూరు బత్తెమ్మ ఉన్నతాధికారులను వేడుకొంటోంది.చూడాలి మరి జిల్లా సర్వోన్నతాధికారి స్పందిస్తారా లేదా అన్నది.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు



ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు.

బాధితులు కోరుతున్న పరిహారం గొంతెమ్మ కోరిక కాదని, ప్రభుత్వం వారి డిమాండ్లను తక్షణమే అంగీకరించాలని చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి స్టీల్‌ప్లాంట్‌ను తమ తాబేదార్లకు కట్టబెట్టేందుకు, ప్రైవేటీకరణ చేసేందుకే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఈ కుట్రల వల్లే ప్లాంట్‌లో వరుస ప్రమాదాలు జరుగుతూ కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ నుంచి సమర్థులైన, అనుభవజ్ఞులైన అధికారులను దొడ్డిదారిన బదిలీ చేయడం వల్లే ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుందని బొత్స విమర్శించారు. ఇప్పటికే దాదాపు 10 వేల మంది శాశ్వత, కాంట్రాక్ట్ ఉద్యోగులను అన్యాయంగా తొలగించారని, ఇకనైనా బలవంతపు వీఆర్ఎస్ చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 'ఎల్జీ పాలిమర్స్' తరహాలో కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని, ఈ విషయంలో వైసీపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు. అలాగే, బాధితులను పరామర్శించేందుకు జగన్ రేపు విశాఖలో పర్యటిస్తారని వెల్లడించారు.

# స్టీల్ ప్లాంట్ బాధితులకు అండగా ఉంటాం





ఆపై సెవెన్ హిల్స్ ఆస్పత్రికి మంత్రి వెళ్లారు. స్టీల్ ఎలాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సూరిబాబు, పైడిరాజు, పి.శ్రీనివాసరావు ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని, ఆసుపత్రిలో అందుతున్న చికిత్సను వైద్యులను అడిగి తెలుసుకున్నారు . అనంతరం గాయపడిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని లోకేశ్ చెప్పారు. మంత్రి లోకేశ్‌తో పాటు కేంద్రమంత్రి భూపతి రాజు, హోంమంత్రి అనిత, ఎంపీ భరత్, పల్లా శ్రీనివాసరావు.. వాసంసెట్టి బాధితులను పరామర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం జరిగింది. లాడిల్ నుంచి ద్రవ ఉక్కు బకెట్లు కింద పడిపోయాయి. పలువురు కార్మికులపై ద్రవ ఉక్కు పడి అక్కడికక్కడే బూడిదయ్యారు. ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని విధంగా మారాయి. అటు ఎనిమిది మృతదేహాలను పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కు తరలించారు. మృతదేహాలను గుర్తించేందుకు మృతుల బంధువుల శాంపిల్స్‌ను తీసుకుని ల్యాబ్‌కు పంపిస్తామని వైద్యులు చెబుతున్నారు. డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యేందుకు నాలుగు రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో గాయపడిన వారు విశాఖలోని కిమ్స్, సెవెన్ హిల్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# గోదావరి ప్రక్షాళనకు కేంద్రం భారీ నిధులు..

- **పవన్ కల్యాణ్ చర్యలపె సోము వీర్రాజు ప్రశంసలు!**
- **గోదావరి ప్రక్షాళనకు కేంద్రం ఏడాదికి రూ. 400 కోట్లు కేటాయించిందన్న వీర్రాజు**
- **పుష్కరాల నేపథ్యంలో 290 గ్రామాలను అభివృద్ధి చేయాల్సి ఉందని వ్యాఖ్య**
- **ఆంధ్ర పేపర్ మిల్లుకి నోటీసులు ఇవ్వాలని పవన్ ఆదేశించడంపై హర్షం**



**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :**గోదావరి నదిని కాలుష్యం నుంచి కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని ఏపీ బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. నది ప్రక్షాళన కోసం కేంద్రం ఏడాదికి రూ.400 కోట్ల చొప్పున నిధులు ప్రకటించిందని, అందులో ఇప్పటికే రూ.100 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. రాబోయే గోదావరి పుష్కరాల నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంతంలోని 290 గ్రామాలను అభివృద్ధి చేయాల్సి ఉందన్న ఆయన.. మునికూడలిలో ఘాట్ నిర్మాణం కూడా శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఇదే సమయంలో, గోదావరి నది కాలుష్యంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించిన తీరును సోము వీర్రాజు అభినందించారు. నదిని కాలుష్య కోరల నుంచి కాపాడేందుకు ఆంధ్ర పేపర్ మిల్లుతో పాటు రాజమండ్రి నగరపాలక సంస్థ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని పవన్ ఆదేశించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. గతంలో పేపర్ మిల్లు కాలుష్యంపై ఎవరు మాట్లాడినా బ్లాక్‌మెయిల్ చేస్తారనే వాదన ఉండేదని, కానీ ఒక డైనమిక్ లీడర్‌గా పవన్ కల్యాణ్ ఆ అడ్డంకులను అధిగమించి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలు అందిస్తున్న నరేంద్ర మోదీ పాలన స్ఫూర్తితోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని సోము వీర్రాజు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ప్రధాని మోదీ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.



# మండుతున్న ఎండలు...

తొలుత కండరాల నొప్పులు, వాపులు, సొమ్మసిల్లడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీని తర్వాత అలసట, తలతిరగడం, వికారం, తీవ్రమైన చెమటలతో కూడిన 'హీట్ ఎగ్జాషన్' దశకు చేరుకుంటుంది. అత్యంత ప్రమాదకరమైన 'హీట్‌స్ట్రోక్' దశలో శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ దాటితే, మెదడు, గుండె, కిడ్నీల వంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇది మూర్ఛ, కోమా వంటి ప్రాణాంతక పరిస్థితులకు దారితీయవచ్చు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, గుండె జబ్బులు, అధిక రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, బయట పనిచేసే కార్మికులు ఈ వేడికి ఎక్కువగా ప్రభావితమవుతారు. పగటిపూట వేడికి అలసిన శరీరానికి ఉపశమనం లేకుండా రాత్రి ఉష్ణోగ్రతలు కూడా అధికంగా ఉండటం ఆరోగ్య సమస్యలను మరింత పెంచుతోంది.

ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. నీరు, ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్స్ (ఓఆర్ఎస్), మజ్జిగ, ఉప్పు కలిపిన నిమ్మరసం వంటివి ఎక్కువగా తీసుకోవాలి. వదులుగా ఉండే లేత రంగు దుస్తులు ధరించాలి. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లడం మానుకోవాలని హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా భవిష్యత్తులో ఇలాంటి వడగాల్పుల తీవ్రత, సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# వైసీపీ 'శవ రాజకీయాలు' చేస్తోంది

మొదటి పేజీ తరువాయి

బాధితులకు మెరుగైన వైద్యం, తక్షణ సహాయక చర్యలు అందించడంపైనే ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించిందని మంత్రి తెలిపారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఈ ఘటనను పర్యవేక్షిస్తున్నారని నారాయణ పేర్కొన్నారు. అయితే, ఈ విషాదాన్ని ఆసరాగా చేసుకుని వైసీపీ దారుణమైన శవ రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలని హితవు పలికిన ఆయన, 2029 ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు మళ్లీ తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇక గ్రీవెన్స్ సెల్‌కు వచ్చిన 56 ఫిర్యాదుల్లో 60 శాతానికి పైగా రెవెన్యూ సమస్యలే ఉన్నాయని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల వల్లే ప్రజలు నేటికీ ఇబ్బందులు పడుతున్నారని, వీటి పరిష్కారానికి మంత్రుల కమిటీ పనిచేస్తోందని తెలిపారు. సీఎం చంద్రబాబు వారానికోసారి దీనిపై సమీక్ష నిర్వహిస్తున్నారని, వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ బాలాజి



## పాఠశాల అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా.. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదేశం

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

గుడ్లవల్లేరు మండలం కౌతవరంలోని కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)ను మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా, అక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అభివృద్ధి పనుల క్షేత్రస్థాయి పరిశీలనపర్యటనలో భాగంగా కలెక్టర్ పాఠశాలలోని వివిధ విభాగాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారుభవన నిర్మాణాలు దాతల సహకారంతో పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న పలు భవనాల నిర్మాణ పురోగతిని అడిగి తెలుసు కున్నారు.ఒకేషనల్ భవనం: ఒకేషనల్ కోర్సుల భవన నిర్మాణం కోసం మెరక చేసిన స్థలాన్ని పరిశీలించి, పనులను వేగవంతం చేయాలన్నారు.కంప్యూటర్ ల్యాబ్: పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను సందర్శించి, విద్యార్థులకు అందుతున్న సాంకేతిక విద్యా వసతుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకు న్నారు.ప్రహరీ నిర్మాణానికి అదనపు నిధులుపాఠశాల రక్షణ కోసం ప్రహరీ గోడ నిర్మాణానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గతంలోనే రూ. 10 లక్షలు మంజూరు చేసినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశిస్తూ, అవసరమైతే పాఠశాల అవసరాల దృష్ట్యా మరిన్ని అదనపు నిధులను కూడా సమకూరుస్తామని అధికారులకు భరోసా ఇచ్చారు."పాఠశాలలో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, భోజనశాల, అదనపు తరగతి గదులు,



క్రీడల భవనం తదితర మౌలిక వసతుల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతలు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పాఠశాలను మరింత తీర్చిదిద్దాలి."— డీకే బాలాజి, జిల్లా కలెక్టర్పాల్గొన్న అధికారులుకలెక్టర్ పర్యటనలో ఆయన వెంట పంచాయతీరాజ్ ఎస్‌ఈ రమణారావు, మండల విద్యాధికారి గోపాలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని కుమారి, తహసిల్దార్ లోకరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# పెడన మండలం పుల్లపాడు గ్రామంలో "మీ భూమి- మీ హక్కు" పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్

ప్రజాభూమి పెడన

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసి ఈ పట్టాదారు పుస్తకాల ద్వారా రైతన్నలకు భూములకు సంపూర్ణ రక్షణ లభిస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో రెవెన్యూ శాఖలో వినూత్న సంస్కరణలు అమలు చేస్తూ ప్రజలకు, రైతులకు అత్యంత పారదర్శకమైన , వేగవంతమైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది..ఆస్తి అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగ బద్ధ హక్కు అన్నారు. గత ప్రభుత్వం హయాంలో వ్యక్తిగత ఫోటోలతో ముద్రించిన పాసు పుస్తకాలు ఇవ్వడం వల్ల అనేక సాంకేతిక, న్యాయ సంబంధిత సమస్యలు తలెత్తాయన్నారు. ప్రత్యేకంగా అప్పట్లో జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ముద్రించిన పుస్తకాల విషయంలో సమాజంలో గందరగోళం ఏర్పడిందన్నారు. భూమి రికార్డుల విషయంలో స్పష్టత లోపించిన కారణంగా రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తూ భూ యజమానులకు హక్కులపై సంపూర్ణ భరోసాను కల్పిస్తోందని తెలిపారు.కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం తగు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, సోలార్ యూనిట్లు, అన్నదాత సుఖీభవ కింద యేడాదికి రూ.20 వేలు, సకాలంలో ఎరువులు పంపిణీ, పంటలకు గిట్టుబాటు ధర కల్పన, పాడి రైతులకు గోకులం షెడ్స్, పలు ప్రోత్సాహకాలు ఇస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.



# 22-A భూముల సమస్యలపై కలెక్టర్‌తో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ భేటీ

### నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే"

### పెనమలూరు నియోజకవర్గంలో ఏళ్ల తరబడి పట్టిపీడిస్తున్న 22-A నిషిద్ధ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే ధ్యేయం

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

పెనమలూరు నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు కీలక ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక శాసనసభ్యులు బోడె ప్రసాద్ మంగళవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ పరిధిలోని పలు రెవెన్యూ, మున్సిపల్, మరియు ప్రజా సమస్యలపై కలెక్టర్‌తో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో వేలాది మంది ప్రజలు, రైతులకు ఇబ్బందిగా మారిన 22-A (నిషిద్ధ ఆస్తుల జాబితా) భూముల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.కలెక్టర్‌తో భేటీ అనంతరం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. కలెక్టర్‌తో భేటీలో ప్రధాన చర్చనీయాంశాలు22-A భూముల చిక్కుముడి విప్పడమే లక్ష్యం నియోజకవర్గంలో ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న 22-A భూముల సమస్య వల్ల సామాన్య ప్రజలు, రైతులు తమ సొంత భూములపై ఎలాంటి హక్కులు లేక, రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. మౌలిక వసతుల కల్పన నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో, కాలనీల్లో డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

ప్రజా సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో ఉందని, కలెక్టర్ కూడా ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వివరించారు.గత ప్రభుత్వ హయాంలో పెనమలూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పూర్తిగా గాలికి వదిలేశారు. ముఖ్యంగా 22-A భూముల సమస్య వల్ల ఎంతోమంది పేదలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాం. జిల్లా కలెక్టర్ కి నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలను వివరించడం జరిగింది. అధికారులు కూడా సానుకూలంగా స్పందించారు.

రాబోయే రోజుల్లో పెనమలూరును అన్ని రకాలుగా అభివృద్ధి చేసి, తీర్చిదిద్దుతాం.బోడె ప్రసాద్, ఎమ్మెల్యే, పెనమలూరుత్వరలోనే క్షేత్రస్థాయి పరిశీలనఎమ్మెల్యే బోడె ప్రసాద్ విన్నపంపై స్పందించిన జిల్లా కలెక్టర్.. పెనమలూరు నియోజకవర్గంలోని 22-A భూముల సమస్యలతో పాటు ఇతర ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రేమించి పెళ్లాడి.. వేరే పెళ్లికి సై అంటున్నాడు



### గూడూరు మండలంలో కలకలం రేపుతున్న యువతి ప్రేమ వ్యవహారం

### తిరుపతిలో పెళ్లి చేసుకుని.. ఇప్పుడు మొహం చాటేసిన వైనం

### తనకు న్యాయం చేయాలంటూ బాధితురాలు గడ్డం హిమబిందు ఆవేదన

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రేమ పేరుతో నమ్మించి, తిరుపతిలో రహస్యంగా వివాహం చేసుకుని, ఇప్పుడు కుటుంబ సభ్యుల ఒత్తిడి నెపంతో మరో పెళ్లికి సిద్ధమవుతున్న ఒక యువకుడి ఉదంతం కృష్ణ జిల్లా పెడన నియోజకవర్గం గూడూరు మండలంలో స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఏడో తరగతి పరిచయం.. తిరుపతిలో వివాహంగూడూరు గ్రామానికి చెందిన గడ్డం హిమబిందు ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రముఖ ఏఐజీ (AIG) హాస్పిటల్స్‌లో స్టాఫ్ నర్స్‌గా విధులు నిర్వహిస్తోంది. ఆమెకు అదే గ్రామానికి చెందిన శీలం బుజ్జిబాబుతో ఏడో తరగతి చదువుకునే రోజుల నుంచే పరిచయం ఉంది. కాలక్రమేణా ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఈ క్రమంలోనే హిమబిందును పెళ్లి చేసుకుంటానని నమ్మించిన బుజ్జిబాబు, ఆమెను తిరుపతికి తీసుకెళ్లి వివాహం చేసుకున్నాడు. హిమబిందు మెడలో మూడు ముళ్లు వేసి, నల్లపూసల గొలుసు కూడా కట్టాడు.భార్యాభర్తలుగా కాపురం.. తీరా చూస్తే ప్లేట్ ఫిరాయింపు!వివాహం అనంతరం ఇద్దరూ



ఉద్యోగాల రీత్యా వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్నప్పటికీ, నిరంతరం ఫోన్ ద్వారా సంప్రదింపులు జరుపుకునేవారు. బుజ్జిబాబు పలుమార్లు హైదరాబాద్‌కు వచ్చి హిమబిందుతో కలిసి ఉంటూ భార్యాభర్తలుగా కాలం గడిపారు. అయితే, కొద్దిరోజులుగా బుజ్జిబాబు ప్రవర్తనలో మార్పు వచ్చింది. నిన్ను పెళ్లి చేసుకోలేనని, మా కుటుంబ సభ్యులు వేరే అమ్మాయితో వివాహం జరిపించాలని ఒత్తిడి తెస్తున్నారని చెప్తూ హిమబిందును దూరం పెట్టడం ప్రారంభించాడు.నమ్మించి మోసం.. ఫోన్ కాల్స్ కట్ఈ విషయమై బాధితురాలి కుటుంబ సభ్యులు మాట్లాడేందుకు ప్రయత్నించినా బుజ్జిబాబు కుటుంబం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాలేదు. కాగా, ఇటీవలే హిమబిందును చల్లపల్లిలోని తన సోదరి ఇంటికి తీసుకెళ్లిన బుజ్జిబాబు, నీతోనే ఉంటానని నమ్మబలికి.. మళ్లీ ఆమెను ఇంటి వద్ద వదిలేసి పరారయ్యాడు. ఆ తర్వాత నుంచి ఆమె చేసే ఫోన్ కాల్స్‌కు కూడా స్పందించడం మానేశాడు.మా అన్నయ్య మాట్లాడడు.. తమ్ముడి తెగింపుఇదే విషయమై బుజ్జిబాబు కుటుంబ సభ్యులను నిలదీయగా.. మా అన్నయ్య ఇకపై నీతో మాట్లాడడు, పెద్దల సమక్షంలో మరో యువతితో వివాహం నిశ్చయించాం అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని బాధితురాలు కన్నీరుమున్నీరవుతోంది.వైద్య పరీక్షలకైనా సిద్ధం.. నాకు న్యాయం చేయండిశీలం బుజ్జిబాబు నన్ను పెళ్లి చేసుకున్న మాట వాస్తవం. నా వద్ద ఇందుకు సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయి. అవసరమైతే వైద్య పరీక్షలకు సైతం నేను సిద్ధంగా ఉన్నాను. నన్ను పెళ్లాడి, ఇప్పుడు మరో వివాహానికి సిద్ధమవుతున్న బుజ్జిబాబుపై చట్టపరమైన చర్యలు తీసుకుని, నాకు న్యాయం చేయాలి.– గడ్డం హిమబిందు (బాధితురాలు)నమ్మిన వాడే నట్టేట ముంచడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న సదరు యువతి.. తమకు న్యాయం చేయాలంటూ ఉన్నతాధికారులను వేడుకుంటోంది.

# కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మితే సహించేది లేదు

### మాజీ ఎమ్మెల్యేలు కోన రఘుపతి, మల్లాది విష్ణులకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ తీవ్ర హెచ్చరిక

### వైసీపీ హయాంలో పదవులు కాపాడుకోవడమే తప్ప.. బ్రాహ్మణ జాతికి ఆ ఇద్దరూ చేసింది శూన్యం.

### దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది వారి తీరు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యేలు కోన రఘుపతి, మల్లాది విష్ణులు విషం చిమ్మితే బ్రాహ్మణ సమాజం చూస్తూ ఊరుకోదని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి. వి. ఫణి కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం మచిలీపట్నంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడలో జరిగిన బ్రాహ్మణ మేధావుల సదస్సులో కూటమి ప్రభుత్వంపై మల్లాది విష్ణు, కోన రఘుపతి మాట్లాడిన విధానం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.వైసీపీలో ఉన్నప్పుడు మీ గొంతు ఎందుకు లేవలేదు?బ్రాహ్మణ జాతి ఎమ్మెల్యేలుగా చలామణి అయిన కోన రఘుపతి, మల్లాది విష్ణు నాడు తమ పదవులను కాపాడుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని ఫణి కుమార్ విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలపై వారిని నిలదీస్తూ పలు ప్రశ్నలు సంధించారుగుడులపై దాడులు జరిగినప్పుడు ఏమయ్యారు? గత ప్రభుత్వంలో ఎన్నో దేవాలయాలపై దాడులు జరిగాయి. గుడివాడలో ఆంజనేయస్వామి చేయి విరిగితే ఏమవుతుంది? అని అప్పటి వైసీపీ మంత్రి కొడాలి నాని మాట్లాడితే, ఈ బ్రాహ్మణ ఎమ్మెల్యేలు ఎందుకు మౌనంగా ఉన్నారు?భోగరాజు పట్టాభి స్మారక భవనానికి అడ్డంకులు మచిలీపట్నంలో బ్రాహ్మణ జాతి ముద్దుబిడ్డ, స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి నాటి మంత్రి పేర్ని నాని అడ్డుపడుతుంటే.. బ్రాహ్మణులకు జరుగుతున్న అన్యాయంపై పేర్ని నానిని ఎక్కడైనా నిలదీసిన దాఖలాలు ఉన్నాయా?కార్పొరేషన్ నిర్వీర్యం దేశంలోనే తొలిసారిగా బ్రాహ్మణుల కోసం చంద్రబాబు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే, జగన్ రెడ్డి దాన్ని నిర్వీర్యం చేశారు. అప్పుడు మీరేం చేశారు?బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం – సంక్షేమ పథకాల జోరుబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె. బుచ్చి రాంప్రసాద్ నాయకత్వంలో నిరుపేద బ్రాహ్మణులకు అన్ని రకాల సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని ఫణి కుమార్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ విజయాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు:డివిడెండ్ల పంపిణీ: బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా సభ్యత్వం తీసుకున్న వారికి 2017 నుండి 2022 వరకు డివిడెండ్ కింద ₹8.18 కోట్లు పంపిణీ చేశాం. 2026 వరకు చెల్లించాల్సిన డివిడెండ్‌ను ఈ సెప్టెంబర్ నెలాఖరులోగా సభ్యులకు చెల్లిస్తాం.ధూప దీప నైవేద్య పథకం రెట్టింపు: రాష్ట్రంలో 7 వేల దేవాలయాలకు ఈ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. గతంలో ఉన్న ₹5,000 ఆర్థిక సాయాన్ని ₹10,000లకు పెంచిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదే.అర్చకుల జీతాల పెంపు: పెద్ద దేవాలయాల అర్చకుల జీతాలను ₹10,000 నుంచి ₹15,000 వరకు పెంచారు. యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే అర్చకుల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం అండగా నిలిచింది.దేవాలయ కమిటీల్లో బ్రాహ్మణులకు చోటు: ప్రతి ఎండోమెంట్ దేవాలయ కమిటీలోనూ అర్చకుడితో పాటు ఒక బ్రాహ్మణుడు ఉండేలా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది.త్వరలో సబ్సిడీ రుణాలురాబోయే రోజుల్లో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా నిరుపేద బ్రాహ్మణులకు సబ్సిడీ రుణాలు అందజేస్తామని, ఇప్పటికైనా కోన రఘుపతి, మల్లాది విష్ణులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని ఫణి కుమార్ హెచ్చరించారు.ఈ పాత్రికేయుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ విజయవాడ బ్రాంచ్ మేనేజర్ గొర్తి శ్రీనివాస్, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చోడవరపు లక్ష్మీప్రసన్న, బీజేపీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, రామలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ నిమ్మగడ్డ శ్రీధర్, బ్రాహ్మణ సంఘం నాయకులు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.




# మచిలీపట్నంలో కాల్చేస్తున్న విద్యుత్ అంతరాయం



### పడకేసిన శనివారం లైన్ మెయింటెనెన్స్.. గాల్లో దీపంగా మారిన విద్యుత్ సరఫరా

### వైర్లు తెగడానికి, కండక్టర్లు ఫెయిల్ అవ్వడానికి కారణం ఇదే.. ఇప్పటికైనా అధికారులు స్పందించేనా?

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కృష్ణాజిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నంలో గత కొన్ని రోజులుగా అప్రకటిత విద్యుత్ అంత రాయం, నిరంతర బ్రేక్‌డౌన్లు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. ఒకవైపు భానుడి భగభగలు, మరోవైపు ఉక్కపోతతో జనం విలవిల్లాడుతుంటే, కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ తీవ్రమైన ఎండలకు, కరెంట్ లేకపోవడంతో చిన్న పిల్లలు, బాలింతలు, వృద్ధులు, రోగులు నరకయాతన అనుభవిస్తున్నారు. అసలు బ్రేక్‌డౌన్ ఎందుకు అవుతుంది? సాంకేతిక కారణాలు ఇవేవిద్యుత్ సరఫరా వ్యవస్థలో ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే పదే పదే బ్రేక్‌డౌన్లు జరుగుతుంటాయి. వీటికి ప్రధాన కారణాలు:అధిక లోడ్ వేసవిలో ఏసీలు, కూలర్ల వాడకం

## ఉక్కపోతతో అల్లాడుతున్న చంటిపిల్లలు, బాలింతలు, వృద్ధులు

విపరీతంగా పెరుగుతుంది. దీనికి తగ్గట్టుగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచకపోతే, లోడ్ ఎక్కువై ఫ్యూజులు పోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం (బ్రేక్‌డౌన్) జరుగుతుంది. మెయింటెనెన్స్ లోపం విద్యుత్ లైన్లను, సబ్‌స్టేషన్ పరికరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, అరిగిపోయిన విడిభాగాలను మార్చకపోతే వ్యవస్థ కుప్పకూలుతుంది.వైర్లు, కండక్టర్లు ఎందుకు తెగుతున్నాయి?గతంలో ప్రతి శనివారం లైన్ మెయింటెనెన్స్ పేరుతో విద్యుత్ సరఫరాను నిలిపివేసి, లైన్మెన్లు క్షేత్రస్థాయిలో పనులు చేసేవారు విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను నరకడం, లూజ్ వైర్లను బిగించడం చేసేవారు. కానీ గత కొన్ని నెల లుగా ఈ మెయింటెనెన్స్ పూర్తిగా పడకేసింది. దీనివల్ల జరిగే నష్టాలు ఇవే1. చెట్ల కొమ్మల ఘర్షణ గాలి వీచినప్పుడు చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లపై పడటం వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగి వైర్లు తెగిపోతున్నాయి 2. కండక్టర్ల ఫెయిల్యూర్ ఎండ తీవ్రతకు విద్యుత్ వైర్లు (కండక్టర్లు) వేడెక్కి సాగుతాయి. సరైన మెయింటెనెన్స్ లేక లూజ్ కనెక్షన్లు ఏర్పడినప్పుడు, ఆ జాయింట్ల వద్ద స్పార్కులు (నిప్పురవ్వలు) వచ్చి కండక్టర్లు పూర్తిగా ఫెయిల్ అవుతాయి.3. ఇన్సులేటర్ల నష్టం దుమ్ము, దూళి చేరడం వల్ల ఇన్సులేటర్లు దెబ్బతిని కరెంట్ లీకేజ్ అవుతుంది, ఇది కూడా బ్రేక్‌డౌన్‌కు దారితీస్తుంది.ఆందోళనలో కృష్ణా జిల్లా ప్రజలు.. అధికారులారా ఇకనైనా స్పందించండి.గతంలో ఉన్న నిరంతర నిర్వహణ మెయింటెనెన్స్ పద్ధతులను పక్కన పెట్టడం వల్లే నేడు మచిలీపట్నం ప్రజలు ఈ ఘోరకలిని అనుభవించాల్సి వస్తోంది. చిన్న చిన్న సమస్యలను ముందే గుర్తిస్తే పెద్ద బ్రేక్‌డౌన్లను నివారించవచ్చు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పం దించాలి. యుద్ధప్రాతిపదికన క్షేత్రస్థాయిలో లైన్మెన్లను రంగంలోకి దించి, విద్యుత్ తీగలను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలి. లూజ్ వైర్లను, బలహీనమైన కండక్టర్లను పునరుద్ధరించి, మచిలీపట్నంతో పాటు కృష్ణా జిల్లా ప్రజలందరికీ అంతరాయం లేని నిరంతర విద్యుత్‌ను అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దెందులూరులో.... మాఫియా రాజ్యం నడుస్తోంది

- ఈడుపుగంటి శ్రీనివాసరావు ధ్వజం
- శాండ్, ల్యాండ్, మైన్, వైన్ మాఫియాలు విచ్చలవిడి
- ప్రజాస్వామ్యం కూనై వ్యక్తిస్వామ్యమే నడుస్తోందని విమర్శ

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

దెందులూరు నియోజకవర్గంలో శాండ్, ల్యాండ్, మైన్, వైన్ మాఫియాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు ఈడుపుగంటి శ్రీనివాసరావు తీవ్ర ఆరోపణలు చేశారు.దెందులూరులో ప్రజాస్వామ్యం పూర్తిగా కూనైపోయి వ్యక్తిస్వామ్యమే నడుస్తోందని, ప్రభుత్వ యంత్రాంగం అట్టర్ ఫ్లాప్‌గా మారిందని మండిపడ్డారు.ఏలూరు అశోక్‌నగర్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.దెందులూరు నియోజకవర్గంలో బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. పేకాట ఆడేవారిని డ్రోన్లతో గుర్తించి పట్టుకునే పోలీసులు, జగన్నాధపురంలో ప్రతిరోజూ జరుగుతున్న కోడిపందాలను, పోలవరం ప్రాంతంలో సాగుతున్న మట్టి మాఫియాను ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. మట్టితో వెళ్లే టిప్పర్లు, లారీల రాకపోకలు అధికారులకు కనిపించడం లేదా అని నిలదీశారు.

**వ్యక్తిగత విమర్శలు కాదు.. ప్రజా సమస్యలపై మాట్లాడండి**

బెల్ట్‌షాపుల అంశంపై మీడియా సమావేశం నిర్వహిస్తే కొందరు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ఈడుపుగంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రోత్సాహంతో కొందరు తనపై వీడియోలు చేస్తున్నారని ఆరోపించారు.తాను ఎవరిపైనా వ్యక్తిగత దూషణలు చేయలేదని, ఏ మహిళ గురించి అనుచితంగా మాట్లాడలేదని స్పష్టం చేశారు. తన కుటుంబ సభ్యులపై కూడా అసభ్య వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన



వ్యక్తం చేస్తూ, వ్యక్తిగత అంశాలను పక్కనపెట్టి ప్రజా సమస్యలపై చర్చించాలని కోరారు.

ప్రభుత్వ ఆస్తులు ఎమ్మెల్యే ఆధీనంలోకి వెళ్లాయి

పట్టిసీమ కాల్వ నుంచి ఇతర ప్రభుత్వ ఆస్తుల వరకు అనేక వనరులు అధికారపక్ష నాయకుల ఆధీనంలోకి వెళ్లిపోయాయని ఆయన ఆరోపించారు.దెందులూరులో ప్రతిరోజూ భారీ ఎత్తున మట్టి తరలింపు జరుగుతోందని, సొంత భూమిలో మట్టి సరిచేసుకోవాలన్నా ఎమ్మెల్యే అనుమతి కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.దెందులూరులో తట్టెడు మట్టి కూడా దొరకని పరిస్థితి నెలకొన్నదని ఎద్దేవా చేశారు.

**రైతుపై భారీ జరిమానా విధింపు**

చల్ల చింతలపూడికి చెందిన రైతు దాసరి బాబు రావు తన భూమిలో హెచ్చుతగ్గులు సరిచేసుకునేందుకు అగ్రిమెంట్ చేసుకున్న సందర్భంలో, ప్రభుత్వ అనుమతులు లేకుండా తవ్వకాలు నిర్వహించారనే పేరుతో జేసీబీ ద్వారా వారి కారును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అనంతరం మైనింగ్ శాఖ రూ.1.24 కోట్ల జరిమానా విధించిందని పేర్కొన్నారు.పోలీసుల సమక్షంలోనే అక్రమ మట్టి తవ్వకాలు జరిగాయని, కానీ బాధిత రైతులపైనే చర్యలు తీసుకోవడం అన్యాయమని అన్నారు.దెందులూరు నియోజకవర్గంలో సామాన్య ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అక్రమాలపై ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఈడుపుగంటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత విమర్శలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన హెచ్చరించారు.

## వర్షాకాలానికి ముందే ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు

-ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

రానున్న వర్షాకాలంలో నగరంలో ఎక్కడా వర్షపు నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలతో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బడేటి చంటి తెలిపారు. నగరంలోని ప్రధాన డ్రైన్లలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాల తొలగింపు పనులను గత 20 రోజులుగా యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని చెప్పారు.మంగళవారం 45వ డివిజన్‌లోని జాలిపూడి డ్రైన్, 7వ డివిజన్ తూర్పువీధి గంగానమ్మ గుడి సమీపంలోని డ్రైనేజీల్లో సిల్ట్ తొలగింపు పనులను ఎమ్మెల్యే పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించడంతో పాటు డ్రైన్లలో చెత్త వేయకుండా సహకరించాలని కోరారు.నగరాన్ని స్వచ్ఛమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి మరియు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వామపక్షాల రాస్తారోకో




ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఏలూరు పాత బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రాస్తారోకో కారణంగా కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి వాహనాలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపు వల్ల సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతోందని విమర్శించారు. కేజీ బేసిన్ గ్యాస్‌లో రాష్ట్రానికి 50 శాతం వాటా ఇవ్వాలని, పెట్రోలు, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని వామపక్ష నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ వామపక్ష పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనవాణీకి విశేష స్పందన.. 25కు పైగా అర్జీలు స్వీకరణ



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "జనవాణీ–జనసేన భరోసా" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో రెండో రోజు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 25కు పైగా సమస్యలపై అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు పాల్గొని ప్రజల వినతులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అందిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.జనవాణీ ద్వారా ప్రజల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తోందని, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆలోచన ప్రజలకు భరోసా కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, లీగల్ సెల్ ప్రతినిధులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ఉలవల ఆంజనేయస్వామి సివిల్ ఎస్సైగా ఎంపిక అవడం మండలంలో ఆనందాలు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి



జీలుగుమిల్లి గ్రామానికి చెందిన ఉలవల ఆంజనేయ స్వామి 2012 లో రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ (ఆర్.ఎస్.ఐ)గా పోలీసు శాఖ లో భర్తీ అయ్యి ప్రస్తుతం విజయవాడలో డీజీపీ కార్యాలయంలో విధులు నివర్తిస్తున్నాడు. నిన్న ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ విడుదల చేసిన బదిలీలలో ఏలూరు రేంజ్ లో సబ్ ఇన్స్పెక్టర్ (సివిల్) గా ఎంపిక అవడం పై కుటుంబ సభ్యులు మరియు గ్రామ స్థులు హ ర్షం వ్యక్తం చేశారు. ఈయనను ఆదర్శంగా తీసుకొని పలువురు పదోన్నతులు పొంది మండ లానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ట్రైకార్ చైర్మన్ బొరగం.

ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం



పోలవరం నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన వారికివైద్య సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పంపిణీ చేశారు. మండలంలోని బుసరాజుపల్లి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. లబ్ధిదారులైన కురం మోహన్ ప్రియా, సంగోజు సత్యనారాయణ (బుట్టాయగూడెం),బన్నే పార్వతి (కోర్సవారిగూడెం) మోడియం వెంకటేశ్వరరావు (కోర్సవారిగూడెం)కు మొత్తం రూ.1,81,264 రూపాయల విలువైన చెక్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బిజెపి కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలుకు సిపిఎం నిరసన

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

బిజెపి ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ సిరిబత్తుల సీతారామయ్య మండల కమిటీ సభ్యుడు చిట్టి బొమ్మ కొండల రావు మాట్లాడుతూ పదకొండు రోజుల్లో మోడీ ప్రభుత్వం నాలుగుసార్లు డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచింది మే నెలలో 15 నా పెట్రోల్ డీజిల్ పై లీటర్ కు మూడు రూపాయలు మే 19 వ తారీఖున 90 పైసలు 23న పెట్రోల్ పై 87 పైసలు డీజిల్ పై 91 పైసలు 25న పెట్రోల్ పై రెండు రూపాయల 86 పైసలు డీజిల్ పై రెండు రూపాయల 83 పైసలు పెంచింది వాణిజ్య గ్యాస్ ధరను భారీగా పెంచి చిన్న వ్యాపారుల జీవితాలను వీధులలోకి నెట్టినవి ఇంతటితో ఈ భారాలు మోత ఆగింది అనుకుంటే పొరపాటు పెట్రోల్ డీజిల్ పై 30 రూపాయల వరకు పెంచాలని కేంద్రం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది కేజీ బేసిన్ చమురులో రాష్ట్రానికి వాటా ఇవ్వాలని మన రాష్ట్రంలోని కృష్ణ గోదావరి బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న సమురును గుజరాత్ మహారాష్ట్ర తరలించి అక్కడనుండి దేశమంతటా అమ్ముకొని రిలయన్స్ లాంటి కంపెనీలు భారీగా లాభపడుతుంటే మనం ఆయిల్ కొరత తో ఇబ్బందులు పడుతున్నాం కేజీ బేసిన్ లో ఉత్పత్తి



అవుతున్న గ్యాస్ ఆయిల్ లో చట్టబద్ధంగా 50% వాటా రాష్ట్రానికి రావాలి దీన్ని సాధించడం ద్వారా పెట్రోల్ డీజిల్ గ్యాస్ చౌకగా ప్రజలకు అందించవచ్చు రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ఆదాయం వస్తుంది టిడిపి జనసేన వైసిపి పార్టీలు ఈ హక్కును సాధించుకోవడానికి ఎందుకు సిద్ధం కావడం లేదు ప్రజలు ప్రశ్నించాలి కూటమి ప్రభుత్వం మచిలీపట్నం చమురు సహజవాయ బావులను వేదాంతకి ఇస్తున్నారు ట్రంప్ సేవలో మోడీ భజనలు టిడిపి జనసేన వైసిపి పార్టీ నాయకులు ఉండటాన్ని రాష్ట్ర ప్రజల నిలదీయాలని పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.జీలుగుమిల్లి సెంటర్లో షాపులకు ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కారం నాగదుర్గ,రైతు సంఘం నాయకులు సుంకవల్లి శేషగిరిరావు, ఐద్వా మండల కార్యదర్శి నేలటూరి నిర్మల, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

ఏ.ఐ.కె.ఎమ్.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్ముల సురేష్.

ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయిగూడెం

రైతుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్ముల సురేష్ డిమాండ్ చేశారు.మండలంలోని దొరమామిడిలో అఖిల భారత రైతు కూలి సంఘం మండల మహాసభ మంగళవారం నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరైన సురేష్ మాట్లాడుతూ అఖిల భారత రైతు కూలి సంఘం ప్రజా ఉద్యమాలు చేయడంలో ముందు ఉంటుందని అన్నారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న పరిపాలన చాలా అద్వానంగా ఉందని విమర్శించారు. నిత్యావసరంగా ఉపయోగించే గ్యాస్, పెట్రోలు, డీజీల్ ధరలను వెంటనే తగ్గించాలన్నారు.అఖిల భారత రైతు కూలి సంఘం ఏలూరు జిల్లా కార్య వర్గ సభ్యుడు కారం రాఘవ మాట్లాడుతూ దేశంలో రాష్టంలో జరుగుతున్నా అరాచకాలను ఎండగట్టారు. ముఖ్యంగా రాష్ట్రంలో రైతు సమస్యల మీద అఖిల భారత రైతు కూలి సంఘం అనునిత్యం పోరాటం చేస్తుందని రైతులకు ఎరువులను వెంటనే ఇవ్వాలని కోరారు. పొగాకు



రైతులకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వాలని, పెరుగుతున్న విత్తనాలు, ఎరువులు రేట్లను తగ్గించి, వాటిని సబ్సిడీపై ఇవ్వాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో అలివేరు ఎంపిటిసి కొవ్వసి గోవింద్ రాజు, మండలం కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు, పివైఎల్ నాయకులు కొమరం నాగార్జున, మామిడి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కిషోరి వికాసం కార్యక్రమాలు



బుట్టాయిగూడెం

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణగా చేపట్టిన కిషోరి వికాసం కార్యక్రమాలు ముగిసాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. ఝాన్సీ తెలిపారు. స్థానిక అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కిషోర్ వికాసం ముగింపు కార్యక్రమాల సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ మే ఒకటవ తేదీనుండి జూన్ తొమ్మిదవ తేదీ వరకు వేసవి సెలవుల సందర్భంగా 12 శిక్షణ కార్యక్రమాలు నిర్వ హించినట్లు చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాలు జూన్ 9వ తేదీతో ముగిసినట్లు ప్రకటించారు. బాల్యవివాహాల నిరోధం, బాలికల భద్రత, విద్యా ప్రోత్సహం వంటి అంశాలపై కిశోర బాలికలకు సూపర్వైజర్ ఝాన్సీ అవగాహన కల్పించారు. కిశోర బాలికలకు బాల్యవివాహాల వల్ల వచ్చే ఇబ్బందులు గురించి షార్ట్ ఫిలిం ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థుల కోసం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని, ప్రతి ఒక్క విద్యార్థిని ప్రీస్కూల్ కి అంగన్వాడీ కేంద్రంలో ఫైవ్ ప్లస్ చిల్డ్రన్ ని ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే జాయిన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలు, కిశోర బాలికలు, బాలురు, వారి తల్లులు హాజరైనారు.

## రాజముద్ర పాసుపుస్తకాల పంపిణీతో రైతులకు భరోసా

- భూ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

మండలంలోని వడ్లమాను రైతు సేవా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన "మీ భూమి–మీ హక్కు" కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి వడ్లమాను, ఈదులగూడెం, సగ్గూరు గ్రామాలకు చెందిన రైతులు, భూయజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సర్వే పూర్తైన ప్రతి రైతుకు ఆధునిక సాంకేతికతతో రూపొందించిన పాసుపుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. మిగిలిన పాసుపుస్తకాల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దారు పి.ఎన్.వి. ప్రసాద్, ఎంపీడీవో షేక్ అబ్దుల్ సలాం, వివిధ శాఖల అధికారులు, తెదేపా మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, శివరామకృష్ణయ్య, మదుపల్లి గోపాల్, వై ప్రణీత్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

డాక్టర్ ముచ్చర్ల సంజయ్

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

యుకేవీఎస్సీ పాలకొల్లు ఆధ్వర్యంలో రెండు రోజుల టీమ్ బిల్డింగ్ మరియు ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ శిక్షణ యునైటెడ్ కాపు వనితా సర్వీస్ క్లబ్ (యుకేవీఎస్సీ), పాలకొల్లు ఆధ్వర్యంలోౖా పి ఎస్ట్ప 2025–26 కార్యక్రమాలలో భాగంగా రెండు రోజుల పాటు టీమ్ బిల్డింగ్ మరియు ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.క్లబ్ అధ్యక్షురాలు డా. మౌని కావలి నేతృత్వంలో ఆర్కిడ్స్ గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది మరియు యుకేవీఎస్సీ సభ్యులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. సభ్యుల్లో జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, సమర్థవంతమైన సంభాషణ నైపుణ్యాలు మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా వివిధ కార్యాచరణలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డా. సంజయ్ పాల్గొని, పబ్లిక్ స్పీకింగ్ మరియు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన విలువైన సూచనలు అందించారు. రీజినల్ చైర్మన్ మంగిన అరుణ కార్యక్రమాన్ని అభినందించారు. ఆర్కిడ్స్ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ జనకిరామ్ ఇటువంటి



విలువలతో కూడిన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు యుకేవీఎస్సీ పాలకొల్లు అధ్యక్షురాలు డా. మౌని కావలి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా సభ్యులందరికీ సేంద్రియ విత్తనాలు, అతిథులకు మొక్కలు అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి తోట గాయత్రి, సభ్యులు దేవరప కాంచన, లక్ష్మి, సృజన, అడబాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, ఉపాధ్యాయులు మరియు సభ్యులందరికీ అధ్యక్షురాలు డా. మౌని కావలి కృతజ్ఞతలు తెలిపారు.




## ఓటరు జాబితా సవరణపై అవగాహన పెంచాలి: మంత్రి పార్థసారథి

కార్యకర్తల సమన్వయంతో 2029లో మరోసారి ఘన విజయం సాధిస్తామని వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామంలోని పొన్నం కళ్యాణ మండపంలో నిర్వహించిన బూత్, క్లస్టర్ ఇన్‌చార్జీల సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కార్యకర్తలకు అవగాహన కల్పిస్తూ, ఓట్ల చేర్పులు, మార్పులు, తొలగింపులు, ద్వంద్వ ఓట్ల నివారణ వంటి అంశాలపై సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి ప్రతి ఓటరును చేరుకుని సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ తప్పుడు ప్రచారాన్ని కార్యకర్తలు ప్రజల్లో తిప్పికొట్టాలని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు వివరించాలని అన్నారు. కార్యకర్తలంతా ఐక్యంగా కృషి చేస్తే 2029లో మరోసారి ఘన విజయం సాధించడం ఖాయమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, పామర్తి నరసింహారావు, ఆరేపల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రెవిన్యూ సేవలలో నిర్లిప్తత ప్రదర్శించే అధికారులపై చర్యలు

ఏలూరులో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి రెవిన్యూ సేవలపై అధికారులతో సమీక్షించిన భూపరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

రెవిన్యూ సేవలు ప్రజలకు అందించే విషయంలో నిర్లిప్తత ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకుంటానని రాష్ట్ర భూ పరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి అధికారులను హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం రీ సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, పిజిఆర్ఎస్ , 22 ఏ కేసుల పరిష్కారం, తదితర రెవిన్యూ అంశాల అమలు తీరుపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వితో కలిసి సిసిఎల్ఏ జయలక్ష్మి సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ భూ రికార్డులు స్వచ్ఛీకరణ రీ సర్వే ప్రధాన ఉద్దేశ్యమని, రీ సర్వేలో ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించి ఎటువంటి పొరపాట్లు లేని భూ రికార్డులు రూపొందించాలన్నారు. ప్రజల 22ఏ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. జిల్లా పరిపాలనలో రెవిన్యూ శాఖది ప్రత్యేక స్థానమని, గ్రామ స్థాయి వరకు ప్రజలతో సుపరిచయమైన శాఖని, అటువంటి రెవిన్యూ శాఖ పనితీరుపై ప్రజలలో సానుకూల దృక్పధం పెంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ సిబ్బంది ప్రజలకు అందించే సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిని రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా తెలుసుకుంటున్నదని, రెవిన్యూ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి కనీసం 80 శాతంగా ఉండాలని, ఈ సర్వే లో ప్రజలకు సేవలందించడంలో నిర్లక్ష్యంతో చివరి స్థానంలో నిలిచిన అధికారులు, సిబ్బంది చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఏలూరు జిల్లాలో రెవిన్యూ సేవలలో ఐవిఆర్ఎస్ సర్వే లో ఏప్రిల్ నెల కన్నా, మే నెలలో ప్రజల సంతృప్తి స్థాయి తక్కువగా నమోదైందని, తహసీల్దార్లు ఆఫీస్ లో కూర్చుని విధులు నిర్వర్తించడం కాదు... క్షేత్రస్థాయిలోకి వెళ్ళాలి.. ప్రజల సమస్యలపై అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి.. వారితో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జయలక్ష్మి తహసీల్దార్లను ఆదేశించారు. అధికారులు ప్రజలతో మమేకం అయితేనే అధికారులపట్ల సానుకూల దృక్పధం పెంపొందించుకుంటారన్నారు. రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రజలకు రెవిన్యూ సేవలందించడంలో వెనుకబడిఉన్న అధికారులు తమ పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు. ఏలూరు జిల్లాలో తాను ఆకస్మికంగా తనిఖీలు చేస్తానని, విధులపట్ల ప్రతిభ కనపరచిన వారిని ప్రోత్సహిస్తానని, అదే సమయంలో ప్రజలకు మెరుగైన సేవలందించడంలో విఫలమై పనితీరు మెరుగుపరచుకొని తహసీల్దార్లను రివర్షన్ ఇస్తానని జయలక్ష్మి హెచ్చరించారు. జిల్లాలో ప్రతీ నెల ఒక మండలంలో ఒక గ్రామంలో రీ సర్వే అనంతరం సవరించిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే కు సంబంధిత రైతులకు నోటీసులు అందించి, రైతు సమక్షంలో రీ సర్వే చేపట్టాలన్నారు. రీ సర్వే పై అందిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కలెక్టర్ పనితీరు భేష్: జయలక్ష్మి గతంలో నిబంధనలకు విరుద్ధంగా వివాదాస్పద భూములను 22ఏ జాబితాలో నమోదు చేసిన భూములను 22ఏ జాబితా నుండి తొలగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లాలో ఇటీవల రెండుసార్లు మెగా 22ఏ పరిష్కార మేళాను నిర్వహించి వందలాది ఎకరాలను నిషేదిత భూముల జాబితా నుండి తొలగించారని, అంతే కాక కైకలూరు నియోజకవర్గంలో 300 మందికి పైగా రైతులకు సంబంధించిన 700 ఎకరాలకు పైగా భూములను నిషేదిత భూముల జాబితా నుండి తొలగించేందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని సిసిఎల్ఏ జయలక్ష్మి ఈ సందర్భంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో రెవిన్యూ అధికారులు పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి భూ సమస్యలు, రెవిన్యూ, తదితర సమస్యలపై అందిన అర్జీలు నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో జిల్లాలో ఇటీవల రెండుసార్లు మెగా 22ఏ పరిష్కార మేళాను నిర్వహించి వెయ్యి ఎకరాలకు పైగా భూములను నిషేదిత భూముల జాబితా నుండి తొలగించామన్నారు. జిల్లాలో పట్టాదార్ పాస్ పుస్తకాలను నూరు శాతం పంపిణీ చేశామన్నారు. రీ సర్వే పనులను నిర్దేశించిన లక్ష్యాల మేర పూర్తిచేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు లక్ష్మి ప్రసన్న, రమణ, సర్వే శాఖ డిడి అన్సారీ, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి విజయానికి బడేటి చంటి జెట్‌స్పీడ్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల విజయమే లక్ష్యంగా జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వేగంగా కార్యాచరణ కొనసాగిస్తున్నారు. కూటమి పార్టీల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ సమన్వయానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలో టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావుతో చర్చలు జరిపిన బడేటి చంటి, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై సమీక్షించారు. అనంతరం పార్టీ శ్రేణులతో సమావేశమై ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మంగళవారం భీమవరంలో ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావును మర్యాదపూర్వకంగా కలిసిన బడేటి చంటి, కూటమి ఐక్యతను మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో కూటమి శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపుల ప్రక్రియను నిశితంగా పరిశీలించి ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు సహకరించాలని కోరారు. కూటమి నేతల మధ్య కొనసాగుతున్న ఈ సమన్వయం ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోంది.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలకు నిరసనగా సిపిఎం ధర్నా




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలకు నిరసనగా పాలకొల్లు గాంధీ సెంటర్ వద్ద సిపిఎం నేతృత్వంలో ధర్నా చేసి కొద్దిసేపు రాస్తారోకో చేశారు. మే నెలలో 11 రోజుల్లో మోడీ ప్రభుత్వం నాలుగుసార్లు డీజిల్, పెట్రోల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరిసిందని మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వలన అన్ని రకాల సరుకుల ధరలు దారుణంగా పెరిగాయని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కూడా వారికి మద్దతు ఇవ్వడంతో ధరలు దారుణం అదుపు లేకుండా పోతున్నాయి అన్నారు. అమెరికా ఇరాన్ సంక్షోభాన్ని మోడీ ప్రభుత్వం విమర్శించకుండా నాన్చుడి ధోరనితో ఉండటం వల్ల ఇరువురు ఇంకా యుద్ధం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. సిపిఎం మండల కార్యదర్శి బాతి రెడ్డి జార్జి, చల్లా సోమేశ్వరరావు, యాకల రాము,బాతిరెడ్డి సుగుణ,వై అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డేడికేటెడ్ కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్ర ఏలూరు రాక

### బి.సి. రిజర్వేషన్ కోటాపై వినతుల స్వీకరణ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

రాష్ట్ర డెడికేటెడ్ కమీషన్ చైర్మన్, విశ్రాంత ఐ.ఏ.యస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్ర ఈనెల 11వ తేదీన ఏలూరులో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రత్యేకంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సి రిజర్వేషన్ కోటాకు సంబంధించి వివిధ బిసి సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి అభిప్రాయాలు, వినతులను స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాష్ట్ర డెడికేటెడ్ కమీషన్ చైర్మన్, విశ్రాంత ఐ.ఏ.యస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్ర ఈనెల 11 వతేదీ ఉదయం 10 గంటల నుండి ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో బిసి సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల బిసి సంఘాలు, ప్రజా ప్రతినిధులు మరియు సాధారణ ప్రజలతో సమావేశమై అభిప్రాయాలు, సూచనలు, వినతిపత్రాలు స్వీకరిస్తారని, కావున, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలలో బీసీ వర్గాలకు చెందిన సంఘాలు లేదా అవగాహన కలిగిన వ్యక్తులు స్థానిక సంస్థలకు సంబంధించిన రిజర్వేషన్ల మదింపుకు అవసరమయిన తమ అభిప్రాయాలు, సూచనలు వినతి పత్రముల రూపంలో సంబంధిత ఆధారాలతో డెడికేటెడ్ కమిషన్ ను కోరవచ్చని కలెక్టర్ తెలియజేసారు.

## భూ హక్కుల పరిరక్షణే లక్ష్యం

### రీ-సర్వే పనులను సమీక్షించిన ప్రధాన కమిషనర్

ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మి ఐఏఎస్ మంగళవారం నూజివీడు మండలంలోని పల్లెర్లమూడి, అన్నవరం గ్రామాల్లో జరుగుతున్న రీ-సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీ-సర్వే పనుల పురోగతి, భూ రికార్డుల నవీకరణ, సర్వే ప్రక్రియ అమలు తీరును సమీక్షించారు. సంబంధిత రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించిన ఆమె భూ రికార్డుల్లో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రీ-సర్వే ప్రక్రియ ద్వారా ప్రజల



భూ హక్కులకు సంపూర్ణ రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## మహిళల భద్రతపై అవగాహన సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి ప్రసాద్ ఆదేశాల మేరకు, నూజివీడు రూరల్ సీఐ ఐ.వి. నాగేంద్ర కుమార్ నేతృత్వంలో, ఆగిరిపల్లి ఎస్ఐ ఎన్. శుభశేఖర్ సమక్షంలో ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా పోలీసులు, గ్రామ మహిళా సంరక్షణ కమిటీ సభ్యులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలపై నేరాల నివారణ, శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాల నుంచి రక్షణ, సామాజిక మాధ్యమాల దుర్వినియోగంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా పోలీసులను, కుటుంబ సభ్యులను వెంటనే సంప్రదించే విధానాన్ని తెలియజేసి, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## భూగర్భ జలాలు తగ్గుముఖం
## నీటిని పొదుపుగా వినియోగించండి: ఈవోపీఆర్డీ ఆనంద్ బాబు

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి పంచాయతీ పరిధిలో భూగర్భ జలాల మట్టం గణనీయంగా తగ్గిపోవడంతో పంచాయతీ తాగునీటి పంపులు, గృహ వినియోగ పంపుల ద్వారా నీటి సరఫరా నిర్వహించడం కష్టం గా మారిందని ఈవోపీఆర్డీ ఆనంద్ బాబు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు నీటిని అత్యంత పొదుపుగా వినియోగించి, వృథాగా పారబోయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రెండు పూటలుగా అందిస్తున్న నీటి సరఫరాను ఇకపై ఒక పూటకు మాత్రమే పరిమితం చేయ నున్నట్లు తెలిపారు. అలాగే నీటి వినియోగదారులు పంపులకు మోటార్లు బిగించకుండా సాధారణ పద్ధతిలోనే నీటిని వినియోగించాలని సూచించారు. తనిఖీల సమయంలో మోటార్లు ఉపయోగిస్తున్నట్లు గుర్తిస్తే వాటిని స్వాధీనం చేసుకుని సంబంధిత పంపులకు డమ్మీలు అమర్చే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకుని మోటార్లను తొలగించి పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## శ్రీనివాస్ లా ప్రతి ఒక్కరు సొంత గ్రామం కోసం ఆలోచన చేయాలి

### మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం గ్రామపంచాయతీకి గ్రామంలో ఇంటింటికి చెత్త సేకరణ జరిపేందుకు అదే గ్రామానికి చెందిన నున్నబోయిన శ్రీనివాస్ ఆయన తండ్రి నాగవల్లి సత్యనారాయణ జ్ఞాపకార్థం ఎలక్ట్రికల్ ఆటోను విరాళంగా ఇచ్చారు. గ్రామంలో పారిశుద్ధ నిర్వహణకు ఉపయోగపడి గ్రామమంతా పరిశుభ్రంగా, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఇచ్చానని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ శ్రీనివాస్ లాగా ప్రతి ఒక్కరు ఆలోచించి సొంత గ్రామం కోసం, పుట్టి పెరిగిన ఊరు కోసం ఎంతో



కొంత సహాయంగా ఉండాలని కోరుతూ శ్రీనివాసు ను అభినందించి సత్కరించారు.

# తాగునీటి ఎద్దడికి వైసీపీ నిర్లక్ష్యమే....

- 253 కోట్ల ప్రాజెక్టును గాలికి వదిలేసారు.
- అధికారం ఇస్తే ఐదేళ్లు ఏం చేశారు.
- ఆ పార్టీ నాయకులకు తాగునీటి గురించి మాట్లాడే అర్హత లేదు.
- సురక్షిత తాగునీరు అందించేది కూటమి ప్రభుత్వమే
- మీడియా సమావేశంలో మంత్రి నిమ్మల

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణ ప్రజల తాగునీటి సమస్యపై వైకాపా నేతలు మొసలి కన్నీరు కార్చడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని, ఏడాది పొడవునా 365 రోజులు రోజుకి 24 గంటలు సురక్షిత తాగునీరు అందించే 253 కోట్ల మంచినీటి ప్రాజెక్టును గాలికి వదిలేసారని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. ఐదేళ్లు అధికారంలో ఉండి పదవులు అనుభవించేరే గాని ప్రజల ఇబ్బందులు పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడటం దొంగే దొంగ దొంగ అంటూ అరిచిన ట్లేనని విమర్శించారు. పాలకొల్లు పట్టణంలో కొట్లాది రూపాయలతో జరుగుతున్న 27 వార్డులో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్, ముస్లిం షాది ఖానా , టిడ్కో గృహాలు, కాలవపై వంతెన, బస్సు షెల్టర్, ఎన్టీఆర్ కళాక్షేత్రం తదితర పలు అభివృద్ధి పనులను కూటమి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ హాల్లో అభివృద్ధి పనులపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష చేశారు. పనులు వేగవంతం అయ్యేలా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో పాలకొల్లు పట్టణంలో తాగునీటి పరిస్థితులపై స్పందించారు. గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు నియోజకవర్గం ను అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో నిలిపేలా కోట్లాది రూపాయలతో పనులు చేపట్టామన్నారు. గత వైసిపి ఐదేళ్ల విధ్వంసం పాలనతో ఇరవై ముప్పై ఏళ్లు వెనక్కి వెళ్లిందని, మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే జరుగుతున్న కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను వారం వారం సమీక్షిస్తూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. పాలకొల్లు ప్రజలంటే తన గుండె చప్పుడు అని, వారి కష్టసుఖాలు తన ఉచ్ఛ్వాస నిశ్వాసాలని మంత్రి పేర్కొన్నారు. పట్టణ తాగునీటి అవసరాలు, సరఫరా పరిస్థితులపై పూర్తిస్థాయి అవగాహన తనకు ఉందన్నారు. 2014లో ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పాలకొల్లు తాగునీటి సమస్యపై సమగ్ర అధ్యయనం చేసి, గోదావరి జలాలను నేరుగా పట్టణానికి తీసుకురావాల్సిన అవసరాన్ని ప్రతిపాదిస్తూ టిడిపి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లగా సమస్య తీవ్రతను గుర్తించి విజ్జేశ్వరం నుంచి పైప్లైన్ ద్వారా గోదావరి జలాలు నేరుగా వచ్చేలా 253 కోట్లతో ప్రాజెక్టు ను మంజూరు చేయడంతో పాటు టెండర్లను పిలిచి ఏజెన్సీకి పనులను అప్పగించిందన్నారు. దురదృష్టవశాత్తు 2019లో ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. అదే సంవత్సరం జూలై 16న అసెంబ్లీలో విజ్జేశ్వరం-పాలకొల్లు గోదావరి జలాల ప్రాజెక్టుపై ప్రశ్నించగా, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రూ.253



కోట్ల ప్రాజెక్టు ఆమోదం పొందిందని, రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారని వివరిస్తూ ఆనాడు అసెంబ్లీలో మంత్రి ప్రసంగాన్ని సెల్ఫోన్లో వీడియో ద్వారా మీడియాకు వినిపించారు. 2021 నాటికి పూర్తికావాల్సిన ఈ ప్రాజెక్టును వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో కూడా పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. అప్పట్లో ప్రజల తాగునీటి సమస్యలు వారికి కనబడలేదా అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు పదవులు అనుభవించారే గాని పాలకొల్లును, ప్రజలను పట్టించుకోలేదన్నారు. వేసవిలో ఒక పూట మాత్రమే నీటి సరఫరా చేయడం అనేది అనాదిగా వస్తున్న విధానమని, కాలువలు మూసివేయడం, ఓ అండ్ ఎం పనుల కారణంగా నీటిని పొదుపుగా వినియోగించాల్సి ఉంటుందని వివరించారు. కానీ వైకాపా ప్రభుత్వం ఓ అండ్ ఎం పనులు చేయకుండా కేవలం కొన్ని రోజులు రెండు పూటల నీటి సరఫరా చేసి గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో రూ 15 కోట్లతో ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చేలా గతంలో ఉన్న 10 మ్మెల్ట్ నీటి సరఫరాతో పాటు అదనంగా మరో 11 మ్మెల్ట్ పెరిగేలా రెండు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలు, ఫిల్టర్ బెడ్ లు, సంపులు, పైప్ లైన్ విస్తరణ వంటి పనులు చేపట్టి కొంత సమస్యను తీర్చామన్నారు.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విజ్జేశ్వరం-పాలకొల్లు గోదావరి జలాల ప్రాజెక్టుకు రూ.100 కోట్లు మంజూరు చేయించామని, టెండర్లు కూడా ఖరారై త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 365 రోజులు పాటు వేసవిలో సైతం శాశ్వత ప్రాతిపదికన పాలకొల్లు ప్రజల దాహార్తి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.

“ ఆనాడు ప్రతిపాదించింది మేమే... నేడు పూర్తి చేసేది కూడా మేమే” అని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పాలకొల్లు నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇంటింటికి సురక్షిత తాగునీరు అందేలా అమరజీవి జలధార , జలజీవన్ మిషన్ ద్వారా కోట్లాది రూపాయలతో మంచినీటి పథకం పనులు జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి, ఆర్డీవో దాసిరాజు, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ రాజకుమార్, మున్సిపల్ ఏఈ పబ్లిక్ హెల్త్ డీఈ విజయ్, టిడ్కో ఈఈ తోట నారాయణరావు, ఏ ఈ మణికంఠ, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది, జక్కంపూడి కుమార్, బిట్ట లక్ష్మీనారాయణ, విన్నకోట గోపి తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని తాడిపత్రి, అనంతపురం మెయిన్ రోడ్ నందు. ఏ కొండాపురం నందు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్ రేట్లు తగ్గించాలని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాస్తా రోకో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి డి పెద్దయ్య, సిపిఎం మండల కార్యదర్శి, ఎస్,సూరి మాట్లాడుతూ! మన రాష్ట్రంలో రాజమండ్రి దగ్గర గ్యాస్ వనరులు ఉండగా వాటిని రిలయన్స్ కంపెనీకి అప్పజెప్పడంతో ఆ గ్యాస్ ను గుజరాత్ కు తరలించి అమ్ముకుంటుంది. ప్రభుత్వ రంగం సంస్థ ఓఎన్జిసి కి కేటాయించిన బావుల నుండి కూడా అక్రమంగా గ్యాస్ తవ్వకాలను పదుల వేల కోట్లు లాభాలు ఆర్జించింది. ప్రభుత్వమే రిలయన్స్ పై 25 వేల కోట్ల జరిమానా వేసింది. దేశంలో అందుబాటులో ఉన్న గ్యాస్ వెలికి తీయడం పై శ్రద్ధ పెడితే మనం వాడే గ్యాస్ 65% దిగుమతి చేసుకోవలసిన దుస్థితి ఉండేది కాదు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముడి సమురు ( 65 లీటర్ల పీప ) 105 డాలర్లు ఉండగా పెట్రోల్ లీటర్ 65 రూ" డీజిల్ లీటర్ 56 రూ " ఉండేది.2014 నుండి ప్రస్తుత 2026 12సం"లకాలంలో బ్యారెల్ ధర 50 డాలర్లకు అటు ఇటుగా నడిచింది. ఇప్పుడు తాజా ముడి సమురు ధర 94,79 డాలర్లు ఉంది. ఇప్పుడు పెట్రోలు 117,54 డివిజన్,105,23 పెరిగాయి. ఇతర దేశాలు తో పోలిస్తే ఇప్పుడు పెట్రోలు 117 కి బదులు 46 రూ"లకే అమ్మాలని నిపుణులు చెబుతున్నారు. మిగిలినదంతా కేంద్ర రాష్ట్ర పన్నులు, ఆయిల్ కంపెనీల లాభాలే, 2013 లో యూపీఏ (కాంగ్రెస్) ప్రభుత్వం ఉండగా పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్రం వసూలు చేసిన పన్ను52 వేల 537 కోట్ల కాగా ఇప్పుడు 8 రెట్లుపెరిగి సం"4 లక్షల చేరింది. అలాగే మన చంద్రబాబు ప్రభుత్వం 31 % పన్నుతో పాటు 4 రూ" వ్యాట్ ను, లీటరుకు 1రూ" చొప్పునరోడ్డు పన్ను వసూలు చేస్తూ దేశంలోనే అత్యంత అధిక పన్నులు వసూలు చేస్తున్నది. కార్పొరేట్ కంపెనీలకు దాదాపు 71 లక్షల 52 కోట్ల మేర అప్పు రద్దు వగైరా చేయడం జరిగినది. సామాన్యులపై పెట్రోల్,డీజిల్ ధరలపై పన్నుల రూపంలో ఎంత కనీసం లెక్కలేసుకున్న 65 లక్షల 56,18 కోట్ల సాధారణ ప్రజల నుండి గుంజుకుంటున్నారు. కావున పెట్రోల్,డీజిల్, ధరలను తక్షణమే తగ్గించాలి, కేంద్ర, రాష్ట్రాల పన్ను భారాన్ని తగ్గించాలి, ప్రపంచంలో ఎక్కడ ముడి చవకగా లభిస్తుందా అక్కడ చమురు కొనుక్కునే స్వేచ్ఛను మన పాలకులు ప్రదర్శించాలి, దేశంలో ఆయిల్, గ్యాస్ అన్వేషణపై ఓఎన్జిసి దృష్టి సారించి స్వదేశీ ఉత్పత్తిని పెంచాలి,కేజీ దేశంలో దొరుకుతున్న గ్యాస్ సగం వాటా మన రాష్ట్రానికి ఇవ్వాలి, సిపిఐ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలు, టీ,పెద్దయ్య, చేతి వృత్తిదారుల మండల అధ్యక్షులు , ఓబుళపతి, , పెద్దయ్య, నడిపి నారాయణ, రాజు, రాఘవ, భాస్కర్ రెడ్డి, బలరాముడు,, వెంకటనారాయణ,, రాజు, నారాయణ, దావీదు, ఓబులేసు,నారాయణ దేవరాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## అకాల వర్షాలు, ఈదురుగాలులతో నష్టపోయిన ఉద్యాన, వాణిజ్య పంటల రైతులను వెంటనే ఆదుకోవాలి.

### ఆంధ్రప్రదేశ్ రైతు కౌలు సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు వీటీ రామాంజనేయులు.

ప్రజాభూమి, పుట్లూరు.




ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలోశ్రీ పుట్లూరు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగినది. పుట్లూరు మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు,ఈదురుగాలుల కారణంగా అరటి, బొప్పాయి, మామిడి, కూరగాయలు తదితర ఉద్యాన పంటలతో పాటు వివిధ వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పంటలు నేలమట్టమై రైతులు భారీ ఆర్థిక నష్టాన్ని చవిచూశారని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పుట్లూరు మండల తహసీల్దార్ కువినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు వి.టి. రామాంజనేయులు మాట్లాడుతూ అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగి రైతులు అప్పుల పాలవుతున్న పరిస్థితుల్లో ఈ ప్రకృతి విపత్తు మరింత భారంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన సందర్భంగా మండలంలోని అన్ని ఆర్బికే కేంద్రాలలో 90% శాతం సబ్సిడీ తో వేరు శనగ విత్తనాలతో పాటు అన్ని రకాల విత్తనాలు అందుబాటు ఉంచి ప్రభుత్వం పంపీనీ చేయాలి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఎన్. గోపాలకృష్ణ, సత్తార్ గోపాల్ యాదవ్ మాట్లాడుతూ పంట నష్టం జరిగిన వెంటనే అధికారులు స్పందించి సమగ్ర సర్వే నిర్వహించాలని, నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం, పంట రుణాల పునర్వ్యవస్థీకరణ వంటి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు బుసగాంచిన కృష్ణ యాదవ్, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి టి ఓబులయ్య, మండల కమిటీ సభ్యులు ఓబుల్ రెడ్డి, ఆంజనేయులు, అంకిరెడ్డి, పెద్ద ఓబులయ్య,రైతు సంఘం మహిళా నాయకులు వీటి నారాయణమ్మ,షాలిన, సుశీలమ్మ,, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీ కొత్త విధానం -వ్యవసాయ అధికారిని కాత్యాయిని

ప్రజాభూమి, పుట్లూరు.



ఖరీఫ్ సీజన్ లో ఎరువుల పంపిణీ పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేసిందని. పుట్లూరు మండల వ్యవసాయాధికారిని కాత్యాయిని పేర్కొన్నారు . మంగళవారం మండల వ్యవసాయ కార్యాలయం నందు ఎరువులు పంపిణీలో భాగంగా రూపొందించిన ఎ.పీ.ఎ.ఐ. ఎం.ఎస్ 2.0 వ్యవస్థపై మండల పరిధిలోని ఎరువుల డీలర్లలకు అవగాహన కల్పించింది. రైతులకు ఎరువుల కేటాయింపు నుంచి విక్రయాల వరకు మొత్తం ప్రక్రియ ఆధారంగానే కొనసాగుతుందని ఏవో తెలిపారు. గత ఖరీఫ్ సీజన్లో నమోదైన ఈ క్రాప్ బుకింగ్ వివరాలు ఆధారంగా తీసుకొని రైతులకు ఎరువుల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. రైతుల తమకు సమీపంలోని గుర్తింపు పొందిన ఈ రిటైలర్లు ద్వారా విడతలవారీగా కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. మండలంలోని ఎరువుల రీటైలర్లు వారికి ఏ.పీ.ఎఐ.ఎం.ఎస్ 2.0 లో నమోదు చేసే రైతుసేవ కేంద్రాలకు అనుసంధానం చేసినట్లు ఏవో తెలిపారు.

## గాయపడ్డ వైకాపా నాయకులను పరామర్శించి వేణురెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



చిలమత్తూరు మండలం కొడికొండలో జరిగిన టిడిపి, వైకాపా దాడిలో గాయపడ్డ వైకాపా నాయకులను మంగళవారం వైకాపా నేత గుడ్డంపల్లి వేణురెడ్డి పరామర్శించారు. దాడిలో గాయపడ్డ బాధితులు హిందూపు రం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుం డగా వేణురెడ్డి బాధితులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుడ్డంపల్లి వేణురెడ్డి మాట్లాడుతూ, హిందూపురం శాంతికి మారుపేరని, అలాంటి హిందూపురాన్ని అశాంతి పురంగా టిడిపి నాయకులు మారుస్తున్నారని ఆరోపించారు. చిలమత్తూరు మండలం కొడికొండ గ్రామ సమీప పొలంలో పనిచేస్తున్న వైఎస్ఆర్సీపి నాయకులు కొడికొండ రామచంద్రారెడ్డి సోదరులు ఆదినారాయణ రెడ్డి, రత్నమ్మ, దంపతుల పై దాడి చేసిన టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు గాండ్ల బాలాజీ తన అనుచరులపై వెంటనే పోలీసు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీటన్నింటినీ ప్రజలందరూ గమనిస్తున్నారు త్వరలోనే గట్టిగా బుద్ధి చెప్తారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బాలకృష్ణ షూటింగ్ లను వదిలి, పీఏల పాలనకు కాకుండా, ప్రజలకు అందుబాటులో ఉండి ఇక్కడ ఓట్లు వేసి గెలిపించిన పురం ప్రజల బాగోగులను పట్టించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు, అధ్యక్షులు నాయకులు వివిధ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పచ్చని భవిష్యత్తుకు బాటలు వేద్దాం... -పారిశ్రామిక వేత్త శ్రీనివాసరావు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ విరివిగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. వేగంగా పెరుగుతున్న కాలుష్యం, కరుగుతున్న పచ్చదనం, మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. హిందూపురం రూరల్ మండలంలోని తూమకుంట పారిశ్రామిక వాడలో మంగళవారం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమం పర్యావరణ ప్రేమికులను ఆకట్టుకుంది. పారిశ్రామిక వాడలోని తమ పరిశ్రమ ఆవరణలో 50 మొక్కలన, పచ్చని భవిష్యత్తుకు శ్రీకారం చుట్టారు. మొక్కలు నాటడం కేవలం ఒక కార్యక్రమం కాదని, అది భావితరాలకు అందించే అమూల్యమైన సంపద అని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి తన జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షిస్తే పర్యావరణ సమతుల్యతను కాపాడగలమన్నారు. చెట్లు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా భూగర్భ జలాల సంరక్షణ, ఉష్ణోగ్రతల నియంత్రణ, జీవవైవిధ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పర్యావరణాన్ని రక్షించేందుకు పారిశ్రామిక సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక నాయకులు రవికుమార్, పి. బాబు, తిప్పేస్వామి, శివప్ప, సోమశేఖర్ తదితరులు మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

# కూటమిని కూకటి వేళ్ళతో పెకలించాలి

### రాష్ట్రానికే వెన్నుపోటు పొడిచిన బాబు! - చంద్రబాబుకు మేనిఫెస్టో చిత్తు పేపర్! - ఉరవకొండ రౌండ్ టేబుల్ లో ప్రజల ఆగ్రహం!

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం




జిల్లాలో వైఎస్ ఆర్ సి పి ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్ళ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉరవకొండ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ చర్చా కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు అన్ని ప్రజా సంఘాలు పాల్గొని, కూటమి ప్రభుత్వ రాక్షస పాలన నుండి ప్రజలను విముక్తి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రెండేళ్ల కాలంలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని, అన్ని వర్గాల ప్రజలు బాధలు పడుతున్నారని ప్రశ్నించే వాళ్ళని అణచివేస్తున్నారని, ఉరవకొండ నియోజకవర్గం నందు ఈ ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి సంక్షేమం జరిగిందో చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. ఏమీ చేయకనే చేసినట్లు చెప్పునే, అబద్ధాలు చెప్పుకుంటున్న ఆర్థిక మంత్రి అయ్యావుల కేశవ్ అందుకే అందరూ ఐక్యమై ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజా పాలనను పునః స్థాపించుకోవాలని పిలుపు నిచ్చారు. వైయస్సార్సీపి గ్రేటర్ రాయలసీమ అధికార ప్రతినిధి కేవీ రమణ మాట్లాడుతూ స్వాతంత్ర్యా నంతరం రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోను చిత్తు పేపర్ గా చూస్తే, జగన్ పవిత్ర గ్రంథంగా భావించి అమలు చేశాడని అన్నారు. నేడు చంద్రబాబు నాయుడు ఈ మేరకు అర కొర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడంటే గతంలో వైసిపి తూచా తప్పకుండా అమలు చేసిన ఎన్నికల మేనిఫెస్టో ప్రభావమే అన్నారు. చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికలలో సూపర్ సిక్స్ తో పాటు 140 హామీలు ఇచ్చి అన్నింటినీ తుంగలో తొక్కాడని, అభివృద్ధి పేరు మీదగా అవినీతికి తెరలేపి పచ్చదండు రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నదని అన్నారు. గతంలో వైయస్సార్సీపి తన మేనిఫెస్టోను ప్రజల ఇళ్ల వాకిళ్లకు బహిరంగంగా అతికిస్తే, చంద్రబాబు నాయుడు 2014 మేనిఫెస్టోలో 600 హామీలు ఇచ్చి వెబ్సైట్ నుంచి తొలగించడం, నేడు వారి మేనిఫెస్టో ఎక్కడ ఉందో వెతికినా కనపడక పోవడమే అని అన్నారు. చంద్రబాబు నాయుడుకు, జగన్ మోహన్ రెడ్డికి ఉన్న తేడా, చంద్రబాబు నాయుడు మామకు మాత్రమే వెన్నుపోటు పొడిచాడని అనుకోవడం పొరపాటు అన్నారు. యావత్తు రాష్ట్ర ప్రజలకు అందరికీ వెన్నుపోటు పొడిచాడని, ఒక అబద్ధాన్ని ఎంతో ధైర్యంగా చెప్పగలిగిన ఏకైక నాయకుడు ప్రపంచంలో చంద్రబాబు నాయుడు మాత్రమేనని అతని మాటలను రాష్ట్ర ప్రజలు ప్రతిసారి మారిన చంద్రబాబు అని నమ్మి మోసపోతున్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం అప్పులు చేసి ఈ రాష్ట్రాన్ని శ్రీలంకగా మార్చేసిందని చెప్పిన పెద్దమనిషి, అధికారం రాగానే మాట మార్చి డబ్బు లేదు, కాబట్టి సంక్షేమం అమలు జరపలేమని చెప్పడంతో పాటు, రెండు సంవత్సరముల కాలంలోనే 3.37 లక్షల కోట్లు అప్పు చేశారని, ఆ డబ్బు ఎక్కడికి పోయిందో చెప్పడం లేదు. విద్య, వైద్యాన్ని అటకెక్కించారు, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి ప్రజల గడప దగ్గర జరిగిన సేవలను మరింత దూరం చేశారు. నిరుద్యోగులకు డీఎస్సీ లాంటి ఉద్యోగ నియామకాలలో అవినీతి, ఉద్యోగ, కార్మికులపై కక్ష సాధింపులు ఆకాశాన్ని అంటాయి. గతంలో జగన్ చేసిన అప్పు యావత్తు డిబిటినాన్ డిబిటి కింద ప్రజల ఖాతాలో వేసిన విషయం ప్రజలు మర్చిపోలేదని అన్నారు. అందుకే జగన్ మోహన్ రెడ్డి పాలనను తిరిగి తెచ్చుకోవడానికి సంసిద్ధు లైనారు. ఈ చర్చ కార్యక్రమానికి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర నాయకులు బసవరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చర్చా వేదికలో చేనేత కార్మిక సంఘం, రైతు, విద్యార్థి యువజన, మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరంజిల్లా నాయకులు కొండారెడ్డి, ఉరవకొండ ఎంపీపీ నరసింహులు, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, వైసిపి జిల్లా కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

# పెరిగిన ధరలపై వామపక్షాల గర్జన

### -పెట్రో ఉత్పత్తులధరలు తగ్గించాలంటూ భారీ ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పెరిగిపోతున్న గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా హిందూపురంలో సీపీఎం, ఎస్‌యూసీఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందిరా పార్కు నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా చేరుకున్న నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జడ్పీ శ్రీనివాసులు, ఎస్‌యూసీఐ జిల్లా కార్యదర్శి గిరీష్ మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సామాన్య ప్రజలపై నిరంతరం భారాలు మోపుతోందని విమర్శించారు. 2014 నుంచి నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెరగడం వల్ల ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. ధరల పెరుగుదలతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రజల ఆదాయాలు తగ్గిపోతుండగా, మరోవైపు కార్పొరేట్ దిగ్గజాలైన అదానీ, అంబానీల ఆస్తులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం, బ్యాంకులకు వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్న పెద్ద వ్యాపారవేత్తలకు మద్దతు ఇవ్వడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరుగుతోందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తీవ్ర నష్టాలు ఎదురవుతున్నాయని, అప్పుల భారం భరించలేక అనేక మంది రైతులు తమ భూములను తక్కువ ధరలకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలోని కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తక్కువ ధరలకు అందించాల్సి ఉండగా, లాభాల కోసం ఇతర రాష్ట్రాలకు విక్రయించడం వల్ల రాష్ట్ర ప్రజలు అధిక ధరలకు గ్యాస్ కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆరోపించారు. ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి కార్పొరేట్ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఖండించారు. ప్రజలపై మోపుతున్న భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకోకపోతే ప్రజల తరఫున మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వి.ఆర్. రాము, సీపీఎం నాయకులు రాజప్ప, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రమణ, జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ, సీఐటీయూ పట్టణ నాయకులు మురళి, శ్రీరాములు, రామాంజనప్ప, ప్రదీప్, ఈశ్వరమ్మ, పి. శ్రీరాములు, ఎస్‌యూసీఐ నాయకులు రంగనాయకులు, కీర్తి, సంజురాయప్ప పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర సమన్వయంతో అనంతపురం పర్యాటక రంగానికి వేగవంతమైన అభివృద్ధి: ఎంపీ అంబికా

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం




అనంతపురం నగరంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏపీ టూరిజం శాఖ సెంట్రల్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ అధికారులతో జిల్లా పర్యాటక అభివృద్ధిపై అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూచనలతో అనంతపురం జిల్లాను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా గుత్తి కోట, అనంతపురం శిల్పారామం అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. గుత్తి కోటను చారిత్రక వైభవంతో పాటు సాహస పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. ఇందులో గుర్రపు స్వారీ, గో-కార్టింగ్ ట్రాక్, జిప్ లైన్, ట్రెక్కింగ్, హైకింగ్, టెంట్ స్టేలు, ఏటీవీ రైడ్స్, బర్మా బ్రిడ్జ్, ర్యాపెల్లింగ్ వంటి అడ్వెంచర్ స్పోర్ట్స్‌తో పాటు బాలల ఉద్యానవనం, ఆకర్షణీయమైన ప్రవేశ తోరణం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రవేశ తోరణంను ఎంపీ నిధుల కింద ఏర్పాటు చేస్తామన్నారు. అనంతపురం శిల్పారామాన్ని కుటుంబాలందరికీ ఆహ్లాదకరమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు స్కేటింగ్ సదుపాయం, ఈత కొలను, లేజీ రివర్ వాటర్ రైడ్, నక్షత్ర వనం వంటి ఆధునిక సౌకర్యాలను అభివృద్ధి చేయాలన్నారు. గుత్తి కోట అభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణానికి వీబిజి రాంజీ పథకం కింద రూ.1 కోటి, కోట మెట్ల అభివృద్ధికి ఏపీ టూరిజం ద్వారా రూ.1.50 కోట్లు ప్రభుత్వం కేటాయించనున్నట్లు అధికారులతో సమీక్షించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ నిధులను సమన్వయం చేస్తూ జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేయడమే మా లక్ష్యం అన్నారు. అనంతపురం జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, జిల్లా చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ప్రతి ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అనంతపురం జిల్లాను ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తూ, అభివృద్ధి, ఉపాధి, పర్యాటక ప్రగతిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం అధికారి ఓబులమ్మ, టూరిజం శాఖ అధికారులు దీపక్, సీనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ రాజేష్, కన్జర్వేషన్ అసిస్టెంట్ అచ్యుత్ నరహరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రసవం ప్రతి మహిళ హక్కు

### -గర్భిణీలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమానికి దశాబ్ద కాలం పూర్తైన సందర్భంగా మంగళవారం హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణ, ముందస్తు ప్రమాదాల గుర్తింపు, సకాలంలో వైద్యం అందించడం ద్వారా సురక్షిత గర్భధారణను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వైద్యాధికారిణి ఉషారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సురక్షితమైన ప్రసవం ప్రతి మహిళ హక్కు అని పేర్కొన్నారు. గర్భధారణ అనేది మహిళ జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, ఈ సమయంలో సరైన వైద్య పరీక్షలు, పౌష్టికాహారం, వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతినెలా 9వ తేదీన నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. దేశం వికసిత భారత్ దిశగా పయనిస్తున్న నేపథ్యంలో ప్రతి గర్భం సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవడం, మాతృ మరణాలను నివారించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గర్భిణీలలో రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా తల్లీబిడ్డల ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు ఆరోగ్య విద్య, పౌష్టికాహారం ప్రాముఖ్యత, హైరిస్క్ గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రసవానంతర సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గర్భధారణ కాలంలో నిరంతర వైద్య పర్యవేక్షణతో పాటు సమతుల్య ఆహారం తీసుకోవడం సురక్షిత ప్రసవానికి బాట వేస్తుందని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొని గర్భిణీలకు అవసరమైన సేవలు అందించారు.



# ఇండియా కూటమి సభ ఘనవిజయం

## 2029లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తులసిరెడ్డి ఆశాభావం



ప్రజాభూమి, వేంపల్లె

కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో సోమవారం ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో నిర్వహించిన ఇండియా కూటమి సమావేశం ఘనవిజయం సాధించడం హర్షనీయమని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమికి చెందిన 25 రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటం, పార్లమెంట్‌లో ఐక్య గళం వినిపించడం, ప్రతి రెండు నెలలకు ఒకసారి ఇండియా కూటమి సమావేశాలు నిర్వహించడం వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. తదుపరి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్థిక సమస్యలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలపై పోరాటం చేయా లని సమావేశంలో నిర్ణయించినట్లు చెప్పారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమిని ఓడించి, కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని తులసిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి, వేంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, చక్రాయపేట మండల అధ్యక్షుడు రామాంజనేయులురెడ్డి, వేముల మండల అధ్యక్షుడు వెంకటేశు, నాయకు లు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్‌రెడ్డి, బద్రీనాథ్, రాఘవయ్య, వేమా రాజా తదితరులు పాల్గొన్నారు.

# చెత్త డంప్ కోసం స్థలం కేటాయించాలి

## తహశీల్దారుకు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో సేకరించే చెత్తను పాపాగ్ని నది పరివాహక ప్రాంతంలో, కడప బైపాస్ రహదారి పక్కన వేయడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్య లకు గురవుతున్నారని, చెత్త డంపింగ్ కోసం ప్రత్యేక స్థలం కేటాయించాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త (ఇన్‌చార్జ్) ధ్రువకుమార్ రెడ్డి కోరారు. మంగళవా రం వేంపల్లె రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శివశంకర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధృవ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో పాములూరు రహదారి సమీపంలోని గుట్టల ప్రాంతంలో చెత్త డంపింగ్ కోసం స్థల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం పారిశుద్ధ్య సిబ్బంది పట్టణంలోని చెత్తను పాపాగ్ని నది పరివాహక ప్రాంతంలో, కడప బైపాస్ రహదారి పక్కన వేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని పేర్కొన్నారు. చెత్తను అక్కడ వేయకుండా ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి డంపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పాపాగ్ని నదిలో ఆక్రమణలు, అక్రమ బోర్లు, ఇసుక తవ్వకాల కారణంగా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు రామకృష్ణ, చక్రాయపేట మండల అధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి, వేముల మండల అధ్యక్షు డు వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, రాఘవయ్య, వేమ, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్, డీజిల్,వంట గ్యాస్ నిత్యావసర వస్తులు ధరలు తగ్గించాలని సిపిఐ, సీపీఎం

## ఆధ్వర్యంలో రాస్తారోకో.. నిత్యవసర వస్తువులు, డీజిల్, పెట్రోల్ గ్యాస్ బండను భుజాన పై మోస్తూ నిరసన

ప్రజాభూమి పోరుమామిళ్ల :





డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ నిత్యవసర వస్తువుల రేట్లు తగ్గించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ లు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పోరుమామిళ్ల గ్రామపంచాయతీ ఆఫీస్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డౌన్ డౌన్ అని నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యుద్ధం షాపుగా చూపించి, డీజిల్ పెట్రోల్ పెంచి, మరోసారి ఐదు రాష్ట్రాల ఎలక్షన్ అయిపోయింత వరకు ఎలాంటి రేట్లు పెంచమని ఓట్లు దండుకొని అందులోవెక్కిన తర్వాత ఐదుసార్లు డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలు బతకలేని విధముగా నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవహరించిన తీరు చాలా బాధాకరమన్నారు. ఈరోజు భారతదేశంలో మోడీ ప్రభుత్వం దుర్మార్గంగా, దుశ్శాసనను లాగా ప్రజలను ఒకపక్క పీడించి, మరొకపక్క మతోన్మాదాన్ని పోషించి ప్రజలను జలగల్లా పీడించడం సిగ్గుచేటు అన్నారు. అలాగే కూరగాయల రేట్లు, నిత్యవసర వస్తువులు, రవాణా చార్జీలు, ట్రాన్స్ పోర్ట్ రంగం ఎక్కడి వాహనాలు లారీలు, ఆల్వేన్ల ఆటోలు ఫైనాన్స్ వాళ్లకు అప్పజెప్పాల్సిన పరిస్థితి నెలకొన్నది. పెరిగిన రేట్లు హోటల్ యజమానులు గ్యాస్ కొనలేక అర కోర హోటల్లో ఉంటే రెండు ఇడ్లీ 30 రూపాయలు, దోష నలభై ఈ విధంగా అన్ని రేట్లు పెరిగిపోవడం జరిగింది. వ్యవస్థ అంతా నాశమైపోవడానికి ప్రధాన కారణమైన నరేంద్ర మోడీ, ప్రభుత్వం ప్రజలు పడే బాధలు, వారు పడే అగసాట్లు ఏవి కూడా కళ్ళు ఉంది చూడలేని గుడ్డివాడిలాగా, చెవులుంది వినలేని చెవిటి వాడిలాగా వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అనుగుణంగా నిత్యవసర వస్తువుల రేట్లు తీసుకురావాలని, డీజిల్ పెట్రోల్ గ్యాస్ రేట్లు తగ్గించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తానని కూటమి ప్రభుత్వాన్ని వామపక్ష పార్టీలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి కేశవ, సఫా పిరయ్య , సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గౌస్య బేగం, మండల నాయకులు సోమయ్య రవి, ఇసాక్, షాహిదా, జాకోబ్, మేరీ, అలీ భాష, చంద్ర, రఫీ అధిక సంఖ్యలో వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన రామకృష్ణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కాశినాయన మండలం వరికుంట్ల గ్రామాన్నికి చెందిన ఆమణి అనే మహిళకు గర్భ సంచి శస్త్ర చికిత్స చేయడానికి బి పాజిటివ్ రక్తం అవసరమైంది. ఆమె కుటుంబ సభ్యులు వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ని సంప్రదించారు . స్పందించిన రామకృష్ణారెడ్డి తానే రక్తదానం చేసి ఆదుకోవడంతో ఆమె కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. రామకృష్ణారెడ్డి ఇప్పటి వరకు 14 సార్లు రక్తదానం చేశాడు. అంతేకాకుండా రామకృష్ణారెడ్డి తమ వివేకానంద ఫౌండేషన్ సంస్థ ద్వారా ఆపదలో ఉన్నవారికి రక్తం సమకూరుస్తూ, రక్తదానం పట్ల అపోహలను తొలగిస్తూ యువతను, ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామన్నాడు.

# డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలపై సీపీఐ నిరసన కార్యక్రమం

## -ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతు

ప్రజాభూమి, వేంపల్లె



కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ నాయకులు మంగళ వారం వేంపల్లెలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో గ్యాస్ సిలిండర్ ఎత్తుకొని, ఆటోకు తాళ్లతో కట్టి లాగుతూ ధరల పెరుగుదలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, జిల్లా కో-కన్వీనర్ దాదా పీర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రహమతుల్లా మాట్లాడుతూ, పెరుగుతున్న ఇంధన ధరలు సామాన్య ప్రజలపై భారంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ధరలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా ధరల నియంత్రణకు చర్యలు అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ మండల సభ్యులు ఎస్.ఎం.డి గౌస్, అల్లాబక్షు, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :




ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 1947 జూన్ 9న ఆవిర్భవించిన రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆనాటి నుండి నేటి వరకు నీతి,నిజాయితీ నిబద్ధత, క్రమశిక్షణలతో పని చేస్తూ,79 సంవత్సరాలు పూర్తి చేసుకుని 80వ వసంతంలోనికి అడిగిడుతున్న సందర్భంగా ఎస్టీయూ పోరుమామిళ్ల రీజియన్ ఆఫీసు నందు రీజినల్ కన్వీనర్ వి. వి.కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టియు జెండా ఆవిష్కరణ మరియు ఉద్యమ పితామహులు కీ.శే.వీణా విజయరామరాజు, మఖ్దూమ్ మొహిద్దీన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్ఈటివో జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి,ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి యు.సుబ్రమణ్యం మాట్లాడుతూ సంఘం కోసం అహర్నిశలు కృషి చేసిన పోరాటయోధుల స్ఫూర్తితో నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని సంఘ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. నాటి ప్రభుత్వాలపై, పాలకులపై పోరాడి సాధించుకున్న అనేక ప్రయోజనాలకు తూట్లు పొడిచే విధంగా వ్యవహరించడం తగదన్నారు.ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం,ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎస్టీయు ఎల్లప్పుడూముందుంటుందన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు వి. చంద్రశేఖర్ ఓ.చంద్రహాస్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.వెంకట్ రెడ్డి,ఆర్.గురవయ్య , బాలరాజు,శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య,శివారెడ్డి, రీజనల్ కో కన్వీనర్ ఆర్ .రమణ, ఆఫీస్ ఇంచార్జ్ కె.శ్రీనివాసులు తదితర జిల్లా,మండల బాధ్యులు పాల్గొన్నారు.

# సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుంచి సరైన విధంగా మందులను పంపిణీ చేయాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**- : అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎరువుల షాపులను, సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ని, రాప్తాడు మండల కేంద్రంలోని 1వ సచివాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుంచి సరైన విధంగా మందులను పంపిణీ చేయా లని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరం లోని ఏపీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలోని సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, పలు ఫైల్స్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుంచి అన్ని పీహెచ్సీలు, సిహెచ్సిలు, ఏరియా ఆస్పత్రులకు, జిల్లా ఆస్పత్రులకు స్టాకు ఉన్నంతవరకు సరైన విధంగా మందులను పంపిణీ చేయాలని ఆదేశించారు. మందులు సరిగా సరఫరా చేయడం లేదని పీహెచ్సీల వారు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలుపగా, డ్రగ్స్ స్టోర్ లో ఉన్న మందులు అన్నిటిని సరఫరా చేస్తున్నామని అధికారులు తెలుపగా, ఎప్పటికప్పుడు స్టాక్ పంపించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎరువుల షాపులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న గ్రోమోర్, లక్ష్మీరంగా, శ్రీలక్ష్మీ ట్రేడింగ్ కార్పొరేషన్ ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగాతనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయాఎరువుల దుకాణాల్లో ఏపీఏఐఎంఎస్ అప్లికేషన్ ద్వారా ఎరువుల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలన చేశారు. ఎరువుల పంపిణీ సక్రమంగా చేపట్టాలని ఆదేశించారు. రాప్తాడు-1వ సచివాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాప్తాడు మండల కేంద్రంలోని రాప్తాడు-1వ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్షర ధార కార్యక్రమం, ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పురోగతి తక్కువగా ఉందని, వేగవంతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చెన్నకేశవ, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారులు, ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి చదవడం, రాయడంతో పాటు గణితం రావాలి -ఎఫ్ఎల్ఎన్ అమలులో రాజీ పడొద్దు

## -ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం పరిశీలనలో డీఈఓ క్రిష్ణప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు చదవడం, రాయడం, మాట్లాడడం, గణిత నైపుణ్యాలను పటిష్టంగా అందించడం ద్వారా విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని జిల్లా విద్యాశాఖాధికారి క్రిష్ణప్ప పేర్కొన్నారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసి ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. హిందూపురం పట్టణంలోని బసవనపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఆరు మండలాల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన సందర్శించి పరిశీలించారు. శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులు రూపొందించిన టీఎల్ఎంలు (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్), డీఆర్పీలు నిర్వహిస్తున్న బోధనా విధానాలను పరిశీలించిన డీఈఓ వాటిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాలను విధిగా నిర్వహించాల్సిన పనిగా కాకుండా తమ బోధనా నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశంగా భావించాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా రెండో తరగతి పూర్తయ్యే సమయానికి ప్రతి విద్యార్థి భాషా, గణిత అంశాల్లో కనీస అభ్యాస సామర్థ్యాలను సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతోనూ సత్సంబంధాలు నెలకొల్పి, పిల్లల అభ్యాస పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్, హిందూపురం ఎంఈఓ డాక్టర్ హెచ్. గంగప్ప, లేపాక్షి ఎంఈఓ నాగరాజు, ఎంఈఓ-2 ప్రకాష్, చిలమత్తూరు ఎంఈఓ సల్మాన్ రాజ్, బసవనపల్లి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, డీఆర్పీలు మను జయకృష్ణ, చంద్రమౌళి, ఎంఆర్సీ సిబ్బంది తౌసిఫ్, ప్రవీణ్, లక్ష్మణ్, మంజునాథుడు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న కారును ఢీకొట్టిన ద్విచక్రవాహనం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

రహదారి పక్కన నిలిపి ఉంచిన వైట్ కలర్ టొయోటా గ్లాంజా కారును వెనుక నుంచి వచ్చిన ఒక ద్విచక్ర వాహనదారుడు బలంగా ఢీకొట్టాడు. రోడ్డు పక్కన కలసపాడు మండలం పెండ్లిమర్రి గ్రామం వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న కారు వెనుక భాగాన్ని వెళ్తున్న ద్విచక్ర వాహనం గుడిమే రామ్మోహన్ అనే వ్యక్తి వేగంగా వచ్చి ఢీకొట్టాడు ఈ ప్రమాదం లో కారు వెనుక భాగం (డిక్కీ మరియు బంపర్) మరియు కార్ వెనుక భాగం గ్లాస్ పూర్తిగా దెబ్బతింది, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా టిడిపి యువ నాయకుడు జయశంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



టిడిపి యువ నాయకుడు సింగారెడ్డి జయశంకర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం వేంపల్లెలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి కుమారుడు జయశంకర్ రెడ్డి స్వగృహంలో అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనకు శాలువ కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న జయశంకర్ రెడ్డి సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సంక్షేమానికి చేస్తున్న కృషిని అభిమానులు కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరుకుని ప్రజాసేవలో రాణించా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండూరు చైతన్య కుమార్, సింగారెడ్డి సాయి కృష్ణారెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు వెంకటేష్, నిరంజన్ రెడ్డి, రాముడు, లక్ష్మణ్, చంద్రాయుడు, శ్రీకాంత్, కిట్టూ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.


# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి 'జనబాట' కార్యక్రమం



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం గ్రామపంచాయతీ పరిధిలో ఏపీ ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో "కరెంటోళ్ల జనబాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ జయచంద్ర మాట్లాడుతూ, ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ లోతేటి శివశంకర్ ఐఏఎస్ ఆదేశాల మేరకు విద్యుత్ వినియోగదారుల సమస్యలను వారి ఇంటి వద్దకే వెళ్లి తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు ఉన్న వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ పి. సుబ్బయ్య, జూనియర్ ఇంజనీర్ ఎస్. పెంచలయ్య, లైన్‌మన్ సుబ్బారెడ్డి తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాధవరం-1లో వీధిలైట్ల సమస్యకు పరిష్కారం ఎప్పుడో?

## - అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలో వీధిలైట్లు నెలలుగా వెలగకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యపై పలుమార్లు అధికారులకు వినతులు అందజేసినా, స్థానిక పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం అధికారుల పాలన కొనసాగుతున్నప్పటికీ గ్రామంలోని ప్రాథమిక సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొంటూ, వెంటనే వీధిలైట్లను మరమ్మతు చేసి వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

## -యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ విజ్ఞప్తి.

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టబోయే ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, ఎలాంటి అవకతవకలు లేకుండా చనిపోయిన, ఒకే వ్యక్తికి రెండు మూడు రెండు మూడు ఓటర్లు ఉన్నటువంటి ఓట్లను మాత్రమే తొలగించి సజావుగా ఈ ప్రక్రియను జరపాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ ఎన్నికల సంఘానికి, ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు. కడప జిల్లా పోరుమామిళ్లలో ఆయన నివాసంలో మాట్లాడుతూ అనేక రాష్ట్రాల్లో జరిగినటువంటి ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ప్రతిపక్షాలుతమ యొక్క ఓటమిని చవిచూశాయని, అలా కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిజాయితీగా ఖచ్చితత్వంతో కూడిన ఎస్ఆర్ ప్రక్రియ నిర్వహించి, ఎన్నికల సంఘం తన యొక్క పారదర్శకతను నిరూపించుకోవాలని అలాగే ప్రభుత్వం కూడా అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారి చేసి ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ఎన్నికల సంఘానికి , ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# మోడీ పరిపాలన సంక్షేమ పథకాలు అభివృద్ధిపై కొనియాడిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :




12 ఏళ్ల మోడీ పరిపాలన , సంక్షేమ పథకాలు అభిరుద్ది పైన కడప జిల్లా కలసపాడు మండల సర్వసభ్య సమావేశంలో ప్రసంగించిన బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నారిశెట్టి సుప్రజ బద్వేల్ నియోజకవర్గంలో జాతీయ రహదారుల నిర్మాణం , అభిరుద్ది పెద్ద ఎత్తున జరుగుతుంది అని అన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి నీరు, ఉపాధి హామీ , రైతులకు ఎరువుల సబ్సిడీ , వ్యవసాయ పరికరాలు , మహిళా సంక్షేమ పథకాలు , దేశ అభిరుద్ది ఎన్నో కార్యక్రమములు కూటమి ప్రభుత్వం చేపట్టడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అయ్యా మా ఇంట్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ను తొలిగించండి.. వృద్ధుల ఆవేదన

ప్రజాభూమి ప్రతినిధి ఏర్పేడు

అధికారులు వెంటనే ట్రాన్స్ఫార్మర్ తొలగించడానికి చర్యలు తీసుకోవాలి -ఐతీ గానుగపెంట రమేష్,యువ సమాజ్ నిర్మాణ్ సేవ సంస్థ ఫౌండర్ ఢచైర్మన్,నేషనలిస్ట్ జనశక్తి పార్టీ తిరుపతి జిల్లా ఇంచార్జ్. బందారుపల్లి పంచాయతీ,ఏర్పేడు మండలం, శ్రీకాళహస్తి తాలూకా తిరుపతి జిల్లా. బందారు పల్లి గ్రామం నందు బందారు పల్లి మునస్వామి శెట్టి వారి సతీమణి ఇద్దరు ఆహ్వానం మేరకు అక్కడకు వెళ్లి స్థలం పరిశీలించడం జరిగింది ట్రాన్ఫర్మర్ ఇంట్లో నే ఉంది అందులో నుండి నెమ్మదిగా పొగలు వస్తున్నాయి..తరువాత బందారుపల్లి మునస్వామి శెట్టి మాట్లాడుతూ గత 4సంవత్సరాలు నుండి నేను ప్రతి ఒక నాయకుడికి మరియు సచివాలయ సిబ్బందికి, ఈ విషయాన్ని తెలియజేసాను. ఎవరు దీనిపైన చర్యలు తీసుకోకుండా అలానే వదిలేస్తున్నారు శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి స్పందించి తీసివేయ్యాలన్న కూడా ఇంకా తీయలేదు, వర్షాకాలం లో మరియు ఇప్పుడు భయానకంగా పొగలు, శబ్దాలు మంటలు రావడం అప్పడప్పుడు షాక్ లు కొట్టడం వలన మేము ఉండాలన్న వస్తువులు పెట్టాలన్న జంతువులు కట్టుకోవాలన్నా చాలా ఇబ్బంది పడుతున్నాము కావున అధికారులు స్పందించి ట్రాన్ఫర్మర్ ని తొలగించాలని వేడుకున్నారు. అనంతరం యువ సమాజ్ నిర్మాణ్ సేవ సంస్థ ఫౌండర్-చైర్మన్,నేషనలిస్ట్ జనశక్తి పార్టీ తిరుపతి జిల్లా ఇంచార్జ్. ఐతీ గానుగపెంట రమేష్ మాట్లాడుతూ



గతంలో పాతవీరాపురం గ్రామం హరిజన వాడ నందు గురవయ్య ఇంటిదగ్గర ఇలాంటి ఇబ్బంది ఉండటం మంటలు రావడం, పొగలు రావడం, ఎర్త పాస్ అవడం జరిగేవి అక్కడ పిల్లలు, చుట్టు పక్కల కుటుంబ సభ్యులు భయపడటం ఇలాంటివి జరిగేవి పత్రిక ముఖంగామరియు సోషల్ మీడియా ద్వారా మన సేవ సంస్థ నుండి విషయాన్ని అధికారులకు తెలియజేయడం జరిగింది వెంటనే సమస్య పరిష్కరించారు. అలానే ఇప్పుడు కూడా సమస్యను అధికారులకుపత్రిక ముఖంగా మరియు సోషల్ మీడియా ద్వారా విషయాన్నీ తెలియజెస్తున్నాము వృద్ధులకు వారు అక్కడ జంతువులను కట్టుకోవడం లేదా వారికీ ఉన్న వస్తువులను దాచుకోవడం వారు ఉండటం జరుగుతుంది వారు ఎన్నిసార్లు నాయకులకు మరియు అధికారులకు చెప్పిన ప్రాణాపాయ పరిస్థితి ఉందని తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం తప్పు ప్రాణాపాయ పరిస్థితి జరగక ముందే సంబంధిత అధికారులు దయచేసి స్పందించి ఇంట్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి చర్యలు తీసుకోగలరు. శాసన సభ్యులు సుధీర్ రెడ్డి ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని పరిష్కరించాలని కోరుకుంటున్నాను వృద్దులు మీ మాట పైన బలంగా నమ్మకం పెట్టుకుని ఉన్నారు.

## కూరగాయల మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచండి-కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

కూరగాయల మార్కెట్లను మరింత పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి అధికారులకు, నిర్వాహకులకు సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా మంగళవారం నగరంలోని జయనగర్, పరసాల వీధి, చింతకాయల వీధి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కాగా జయ నగర్ కాలనీలో కాలువలు పాడైపోయాయని ప్రజలు కమిషనర్ ను కోరగా వాటిని వెంటనే బాగు చేయాలని అధికారులకు చెప్పారు. నగరంలోని అన్ని ప్రధాన కాలువల్లో షిల్టు తీపించి శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. నగరంలో ఎక్కడా కూడా చెత్తకుప్పలు లేకుండా పారిశుద్ధ్య సిబ్బంది తొలగించాలని సూచించారు. రామచంద్ర పుష్కరిణి చుట్టూ ఎక్కడ చెత్త వేయకుండా చూడాలని తెలిపారు. పరసాల వీధిలోని మార్కెట్లో సమస్యలను వ్యాపారులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. రాత్రి వేళల్లో అనుమానితులు గోడదూకి మార్కెట్లోకి వస్తున్నారని, ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని కోరారు. మార్కెట్ లోకి ప్రజలు ఎక్కువగా వస్తుంటారని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. తన దృష్టికి తీసుకు వచ్చిన స్థానికుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డిఈ లు మధు, లలిత, శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.



## కల్పవృక్ష వాహనంపై కాళీయమర్ధనుడిగా దివ్య దర్శనం

### భక్తులను మంత్రముగ్ధులను చేసిన వేణుగోపాలస్వామి
### గోవింద నామస్మరణలతో మారుమోగిన కార్వేటినగరం

ప్రజా భూమి ప్రతినిధి కార్వేటినగరం



కార్వేటినగరం రుక్మిణి--సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి వైభవాలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో నాలుగో రోజైన మంగళవారం ఉదయం స్వామివారు కాళీయమర్ధనుడి అలంకారంలో కల్పవృక్ష వాహనంపై విచ్చేసి భక్తులకు దివ్య మంగళ దర్శనమిచ్చారు. గ్రామ వీధుల్లో స్వామివారి వాహనసేవ అత్యంత వైభవోపేతంగా సాగింది. వాహనం ముందుగా భక్తబృందాలు చెక్కభజనలు, కోలాటాలు నిర్వహిస్తూ గోవింద నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి.మంగళవాయిద్యాల నినాదాల మధ్య స్వామివారి ఊరేగింపు కనులపండువగా సాగగా, భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి భక్తిశ్రద్ధలతో సేవలో పాల్గొన్నారు. పురాణాలలో కల్పవృక్షం కోరిన వరాలన్నింటినీ ప్రసాదించే దివ్య వృక్షంగా వర్ణించబడింది. అటువంటి కల్పవృక్ష వాహనంపై కాళీయమర్ధనుడి రూపంలో విరాజిల్లిన వేణుగోపాలస్వామి భక్తుల కోర్కెలను తీర్చి, సకల శుభాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని ఆశీర్వదించినట్లుగా భక్తులు భావించి పరవశించిపోయారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ధర్మయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెంగల్రాయులు, అర్చకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ పై, రాస్తారోకో నిర్వహించిన రేణిగుంట వామపక్ష పార్టీలు.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రేణిగుంట పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో, ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్మికులు, మరియు వామపక్ష పార్టీ నాయకులు పాల్గొని ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ఇంధన ధరలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. పెరుగుతున్న ఇంధనధరల కారణంగా, నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలపై ,తీవ్ర ఆర్థిక భారం పడుతోందని వామపక్ష నాయకులు, ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రేణిగుంట మండల కార్యదర్శి వైయస్ మణి మరియు సిపిఎం మండల కన్వీనర్ కొండ్రెడ్డి హరి నాథ్ లు మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరల పెరుగుదల వల్ల పేద, మధ్యతరగతి ప్రజల జీవనం మరింత కష్టతరంగా మారిందన్నారు. ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వాలు వెంటనే ఇంధన ధరలను, తగ్గించాలని( వై,యస్ మనీ)డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకుని సామాన్య ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్తీక్ సుబ్బరాజు, రమణ, భాను మరియు సిపిఎం నాయకులు వెంకటరమణ, శివానందం, దీప, సత్య శ్రీ, ఈశ్వరమ్మ, దిలీప్ భాషా, భారతి, మునిస్వామి, గురుమూర్తి, హరి, వెంకటేష్, పద్మమ్మ, చీరాలమ్మ, సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జా... కనీస చలనం లేని కమిషనర్




ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట

బోర్డుని పీకి పక్కన పడేసిన కబ్జాదారులు.దర్జాగా ప్రహరీ గోడ నిర్మిస్తున్నారు.తిరుపతి జిల్లా నాయుడుపేట లోని ఎక్సైజ్ ఢ ప్రొహిబిషన్ స్టేషన్ సమీపంలో గల సర్వే నంబర్ 66/5... 27 సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది.ఈ స్థలం నాయుడుపేట పురపాలక సంఘమునకు చెందినదని నాయుడుపేట కమిషనర్ గతంలో బోర్డును ఏర్పాటు చేశాడు.అయినా సరే కబ్జాదారులు ఆ బోర్డుని పీకి పక్కన పడేసి ప్రహరీ గోడ నిర్మాణం చేస్తున్నారు.రెవిన్యూ అధికారులకి,మున్సిపల్ అధికారులకి,ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తున్న దృశ్యం కనిపించడం లేదా లేక కబ్జాదారులకు ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయ్యేదాకా మీ స్థలం వైపు రాము,చూడము,అంటూ మాటేమైనా ఇచ్చారా,కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమి రోజురోజుకు కబ్జా దారుల చేతిలో పడి కుదించుకుపోతుంది.పరిరక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు మాత్రం ఉలకడం లేదు,పలకడం లేదు.ఇదే స్థలం విషయంలో ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజలు ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్య పరిష్కారిక వేదికలో అనేకమార్లు అర్జీలు సమర్పించుకున్న అధికారులు మాత్రం స్పందించడం లేదు.ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కబ్జాదారుల కబంధహస్తాల నుంచి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.

## వివాహిత అనుమానాస్పద మృతి కేసు నమోదు

### వరకట్న వేధింపుల ఆరోపణలపై నలుగురిపై కేసు

ప్రజా భూమి ప్రతినిధి పాకాల

పాకాల మండలం దామలచెరువు పంచాయతీ కుక్కలపల్లి గ్రామంలో వివాహిత పేరుకాలా మునిలత (30) అనుమానాస్పద మృతి చెందిన ఘటనపై పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాకాల సీఐ టి. చిన్న గోవిందు తెలిపిన వివరాల ప్రకారం, మృతురాలి తండ్రి పేరుకాలా శంకరయ్య ఫిర్యాదు మేరకు మునిలత భర్త గొడుగుచింత ఉదయ్ కుమార్, అతని పినతల్లి బుజ్జమ్మ, అక్క ఉష, చిన్నాన్న చంద్రబాబులపై వరకట్న వేధింపులు, ఆత్మహత్యకు ప్రేరేపించడం తదితర నేరాల కింద కేసు నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, వివాహం జరిగినప్పటి నుంచి అదనపు వరకట్నం కోసం మునిలతను మానసికంగా, శారీరకంగా వేధించడంతో పాటు బంగారం, నగదు తీసుకురావాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపించారు. ఇటీవల కూడా వేధింపులు కొనసాగిన నేపథ్యంలో జూన్ 9న అర్ధరాత్రి ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక, సాక్ష్యాధారాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



## సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన ప్రసన్న రంగనాథ స్వామి

### బ్రాహ్మణపట్టు ఆలయంలో భక్తి పారవశ్యానికి నిలయమైన వైభవోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి సమీపంలోని బ్రాహ్మణపట్టు గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి ఆలయంలో నేడు ఉదయం సూర్యప్రభ వాహనోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. వేదఘోషాలు, మంగళవాయిద్యాలు, గోవింద నామస్మరణల మధ్య సూర్యప్రభ వాహనంపై ఊరేగిన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తులచే ఆరాధించబడుతున్న శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి, తన అనుగ్రహ దృష్టితో భక్తుల కోర్కెలను నెరవేర్చే దయామయుడిగా ప్రసిద్ధి చెందారు. ఆదిశేషునిపై శయనించి జగత్తును కాపాడే మహావిష్ణువు స్వరూపమైన స్వామివారు, భక్తులకు శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు ప్రసాదిస్తారని విశ్వాసం. సూర్యప్రభ వాహనోత్సవం సందర్భంగా స్వామివారు దివ్య అలంకారంలో భక్తులకు దర్శనమివ్వగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. సూర్యుని తేజస్సుకు ప్రతీకగా భావించే ఈ వాహనసేవలో పాల్గొనడం ద్వారా జీవితంలో విజయాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం సిద్ధిస్తాయని పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, గ్రామ పెద్దలు, భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. సూర్యకాంతుల వలె భక్తుల జీవితాలను ప్రకాశవంతం చేస్తూ, అనుగ్రహ కటాక్షాలను ప్రసాదిస్తున్న శ్రీ ప్రసన్న రంగనాథ స్వామివారి సూర్యప్రభ వాహనోత్సవం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది.

## కేంద్రంతో చర్చించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి.

### ఏపీ ఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి
### పాండిచ్చేరి సీఎం ను సన్మానించిన ఢిల్లీ బాబు రెడ్డి.


ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట



రేణిగుంట కేంద్ర ప్రభుత్వంతో చర్చించి జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని పాండిచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామిని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి కోరారు. పాండిచ్చేరిలోని సీఎం రంగస్వామిని కలుసుకొని శాలువాతో ఘనంగా సత్కరించి ఢిల్లీ బాబు రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ బాబు రెడ్డి మాట్లాడుతూ దాదాపు ఒక దశాబ్దం తరువాత గౌరవపాండిచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి ని కలవడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్ట్ సమస్యలపై భారత జర్నలిస్ట్ సంఘం ప్రతినిధిగా చర్చించడం జరిగిందన్నారు. జర్నలిస్ట్ సమస్యలపై సానుకూలంగా స్పందించారనీ పేర్కొన్నారు. సీఎం రంగస్వామితో నాకు రెండు దశాబ్దాలుగా చిరు పరిచయం ఉందన్నారు. చిన్న రాష్ట్రమైనా మన ఆంధ్రప్రదేశ్ తో అనుబంధం కలిగిన రాష్ట్రం కనుక అనేక విషయాలపై వారికి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. పాండిచ్చేరి సీఎం కార్యాలయంలో వారిని కలిసి సత్కరించి ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ యొక్క ఘనతను తెలియజేసామన్నారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఢిల్లీ బాబు రెడ్డి ప్రతిపాదనలను సానుకూలంగా స్పందించి కేంద్రంతో ఖచ్చితంగా చర్చించి తెలియజేస్తానన్నారు. ఈ సందర్భంగా సీఎం రంగస్వామి సానుకూలంగా స్పందించినందుకుగాను ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.వి. కృష్ణారెడ్డి!

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పురపాలక సంఘ నూతన కమిషనర్‌గా కె.వి. కృష్ణారెడ్డి(మంగళ వారం) స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన కార్యాలయ సిబ్బందితో మరియు అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ కె.వి. కృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణ సమగ్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడం, మరియు వీధి దీపాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా, పారదర్శకంగా అమలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. పట్టణ ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేసి శ్రీకాళహస్తిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రజాసమస్యల పరిష్కార వేదికలో మానవత్వం:

### వికలాంగుడికి వీల్ చైర్ మంజూరు చేసిన కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్.




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ డే) అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే కాకుండా, బాధితులకు తక్షణ ఉపశమనం కలిగించే వేదికగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మరోసారి నిరూపించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఒక వికలాంగుడి అభ్యర్థనపై కలెక్టర్ మానవత్వంతో స్పందించి, తక్షణమే వీల్ చైర్ మంజూరు చేశారు.తక్షణమే స్పందించిన కలెక్టర్. శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఎంపేడు గ్రామానికి చెందిన డి. వెంకటేశ్వర్లు అనే శారీరక వికలాంగుడు తన కదలికల కోసం ఒక వీల్ చైర్ కావాలని కోరుతూ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. బాధితుడి పరిస్థితిని, అతని అవసరాన్ని స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ వెంటనే స్పందించారు. వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులను పిలిపించి, బాధితుడికి అవసరమైన వీల్ చైర్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు నిమిషాల వ్యవధిలోనే వీల్ చైర్‌ను సిద్ధం చేసి బాధితుడికి అందజేశారు."ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ సామాన్య ప్రజల, ముఖ్యంగా దివ్యాంగుల అవసరాలకు అండగా ఉంటుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు సకాలంలో అందడమే మా ప్రాధాన్యత. డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా కలెక్టర్ బాధితుడి ఆనందం తన అర్జీపై కలెక్టర్ అంత వేగంగా స్పందించి, అక్కడికక్కడే వీల్ చైర్ మంజూరు చేయడంపై డి. వెంకటేశ్వర్లు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా నడవలేక, ఎక్కడికీ వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడ్డానని, కలెక్టర్ చూపిన చొరవ వల్ల ఇకపై తన పనులను తానే చేసుకోగలుగుతానని ఆనందం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, గ్రీవెన్స్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రగిరిలో బాలికపై లైంగిక దాడి ఆరోపణ

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

ప్రజాభూమి ప్రతినిధి చంద్రగిరి




చంద్రగిరి మండల పరిధిలో ఎనిమిదేళ్ల బాలికపై 16 ఏళ్ల బాలుడు లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వెలుగులోకి రావడం స్థానికంగా కలకలం రేపింది. బాలిక అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆమెను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. బాలికకు చికిత్స అందిస్తున్న వైద్యులు అనుమానాస్పద పరిస్థితులను గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. అనంతరం బాలిక కుటుంబ సభ్యులు సంబంధిత బాలుడి కుటుంబాన్ని నిలదీయగా, తమను బెదిరించారని ఆరోపించారు. మైనర్ బాలుడు గంజాయి వినియోగించే యువకుల గుంపుతో సంబంధాలు కలిగి ఉన్నాడని బాలిక కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తమ కుమార్తెకు జరిగిన అన్యాయం మరెవరికీ జరగకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి గుంపులపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన చంద్రగిరి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. వైద్య నివేదికలు, బాధిత కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు మరియు ఇతర ఆధారాలను పరిశీలిస్తూ తదుపరి చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## రేణిగుంట ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నేత మిధున్ శాలి



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట

తిరుపతి జిల్లా రేణిగుంట నూతన మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో), మండల మెజిస్ట్రేట్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఐ. శ్రావణ్ కుమార్‌ను రేణిగుంట జనసేన పార్టీ నాయకులు మిధున్ శాలి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ రోజు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నూతన ఎమ్మార్వోను కలిసిన మిధున్ శాలి, ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కలయిక సందర్భంగా రేణిగుంట మండలంలో రెవెన్యూ పరంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అర్హులకు ప్రభుత్వ సేవలు సకాలంలో, పారదర్శకంగా అందేలా చూడాలని, భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ స్పందిస్తూ..ప్రజల సమస్యల పరిష్కారానికి, మండల అభివృద్ధికి తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రజలందరికీ పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందిస్తానని, అందరి సహకారంతో రేణిగుంట మండల రెవెన్యూ పాలనను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిధున్ శాలితో పాటు పలువురు జనసేన పార్టీ స్థానిక నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరిస్తే ప్రాణ రక్షణే కాదు.. బహుమతులూ సొంతం - చిత్తూరులో వినూత్న రోడ్డు భద్రత కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు

రోడ్డు ప్రమాదాల నివారణ, ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా చిత్తూరు జిల్లా పోలీసు శాఖ చేపట్టిన "సురక్షిత చిత్తూరు- మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన "హెల్మెట్ పెట్టు - బహుమతులు పట్టు" కార్యక్రమం విజేతలకు నగదు ప్రోత్సాహకాలు, ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చిత్తూరు పట్టణంలోని ముద్రిత, దృశ్య మాధ్యమాల ప్రతినిధులకు జిల్లా పోలీసు అధికారి తుషార్ డూడి, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, అదనపు పోలీసు అధికారి (ఆపరేషన్లు) ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, చూడా ఛైర్‌పర్సన్ కటారి హేమలత తదితరులు కలిసి హెల్మెట్లను పంపిణీ చేశారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజల్లో సానుకూల మార్పు తీసుకురావడంలో మీడియా సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.



అనంతరం గాంధీ కూడలి నుంచి విజయం ఇంజినీరింగ్ కళాశాల వరకు సుమారు 200 మంది పాల్గొన్న భారీ హెల్మెట్ అవగాహన ద్విచక్ర వాహన ర్యాలీని జిల్లా పోలీసు అధికారి తుషార్ డూడి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో పోలీసులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, యువత పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం విజయం ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సభలో "హెల్మెట్ పెట్టు - బహుమతులు పట్టు" కార్యక్రమంలో భాగంగా ఎంపికైన వారపు, నెలవారీ విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు, ఇతర ప్రోత్సాహక బహుమతులను ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారి తుషార్ డూడి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్నాయని, ప్రతి సంవత్సరం వేలాది మంది ప్రాణాలు కోల్పోతుండగా వారిలో అధిక శాతం మంది ద్విచక్ర వాహనదారులేనని తెలిపారు. ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించి ఉంటే అనేక ప్రాణాలను కాపాడవచ్చని, హెల్మెట్ అనేది కేవలం ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాకుండా ప్రాణాలను రక్షించే భద్రతా కవచమని అన్నారు. ప్రజలు జరిమానాల భయంతో కాకుండా తమ కుటుంబ సభ్యుల భద్రత, తమ ప్రాణాల విలువను గుర్తించి స్వచ్ఛందంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. "సురక్షిత చిత్తూరు- మీ భద్రత మా బాధ్యత" లక్ష్యంతో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగానే "హెల్మెట్ పెట్టు - బహుమతులు పట్టు" వంటి వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. శిక్షల కంటే ప్రోత్సాహం ద్వారా ప్రజల్లో మంచి మార్పు తీసుకురావచ్చనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.



ప్రతి ద్విచక్ర వాహనదారుడు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ప్రజల సహకారంతో చిత్తూరు జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అదనపు పోలీసు అధికారి ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, హెల్మెట్ వినియోగం, అతివేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండటం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న "సురక్షిత చిత్తూరు- మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కలిగిస్తోందని, "హెల్మెట్ పెట్టు - బహుమతులు పట్టు" వంటి వినూత్న కార్యక్రమాలు ప్రజల్లో మంచి అలవాట్లను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా "హెల్మెట్ పెట్టు - బహుమతులు పట్టు" కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించిన విజయం విద్యా సంస్థల చైర్మన్ తేజోమూర్తికి జిల్లా పోలీసు శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు పోలీసు అధికారి ఎం. దేవదాస్, ఉప పోలీసు అధికారి జె. వెంకటనారాయణ, చూడా ఛైర్‌పర్సన్ కటారి హేమలత, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నిత్యబాబు, ప్రత్యేక శాఖ ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ నెట్టికంటయ్య, జీడీ నెల్లూరు ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, చిత్తూరు తూర్పు వలయ ఇన్‌స్పెక్టర్ రామచంద్ర, మాజీ శాసన మండలి సభ్యుడు దొరబాబు, ట్రాఫిక్ విభాగం సిబ్బంది, విజయం విద్యా సంస్థల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 2026 ఓటరు జాబితా లోని ఓటర్లు 2002 జాబితాతో మ్యాపింగ్ చేసుకోవాలి

### తిరుపతి ఆర్ డి ఓ, చంద్రగిరి నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, రామ్మోహన్

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 2026 ఓటరు జాబితా లోని ఓటర్లు 2002 జాబితాతో మ్యాపింగ్ చేసుకోవాలని తిరుపతి ఆర్డిఓ, చంద్రగిరి నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రామ్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలం దామినేడు గ్రామంలో నిర్వహిస్తున్న ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ప్రస్తుత ఓటర్లు 2002 సంవత్సరపు ఓటరు లిస్ట్ తో మ్యాపింగ్ కావలసి ఉందని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఓటర్లు భాగస్వామ్యం కావాలని తెలిపారు, బిఎల్ఓ లు ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటి వరకు ఓటరు జాబితా మ్యాపింగ్ చేసుకొని ఓటర్లు జూన్ 14వ తేదీ లోపు తప్పని సరిగా సంబంధిత బూత్ లెవెల్ అధికారి వద్ద ఓటర్ల వివరాలు సమర్పించి సహకరించవలసిందిగా కోరారు.



## ఆరేళ్లుగా కూలిన వంతెన... అధికారులకు కనిపించదా?

### తిరుచానూరు--అప్పలాయగుంట ప్రజల ఆవేదన..

### వెంటనే వంతెన పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి
తిరుపతి రూరల్

తిరుచానూరు నుంచి అప్పలాయగుంటకు వెళ్లే ప్రధాన రహదారిపై స్వర్ణముఖి నదిపై ఉన్న వంతెన వర్షపు నీటి ప్రభావంతో కూలిపోయి దాదాపు ఆరు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు పునర్నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాంత ప్రజలకు అత్యంత ఉపయోగకరంగా ఉన్న ఈ వంతెన కూలిపోవడంతో తిరుచానూరు, అప్పలాయగుంట మరియు పరిసర గ్రామాల ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల సమయం, ఇంధనం వృథా కావడంతో పాటు విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంత కీలకమైన వంతెన కూలిపోయి ఆరు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఇప్పటివరకు పునర్నిర్మాణంపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజల అవసరాలకు సంబంధించిన అంశాలపై స్పందించాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ వంతెన పునర్నిర్మాణం పూర్తయితే తిరుచానూరు నుంచి అప్పలాయగుంటకు చేరుకోవడం మరింత సులభమవుతుందని, వేలాది మంది ప్రయాణికులు నేరుగా ప్రయోజనం పొందుతారని ప్రజలు పేర్కొంటున్నారు. అలాగే అత్యవసర సేవలు, వ్యవసాయ రవాణా, స్థానిక వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఈ వంతెన ఎంతో ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అందువల్ల జిల్లా యంత్రాంగం, రోడ్లు-భవనాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి వంతెన పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. "ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో జాప్యం సమంజసం కాదు. ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న తిరుచానూరు--అప్పలాయగుంట వంతెనకు ఇకనైనా మోక్షం కల్పించాలి" అని ప్రజలు కోరుతున్నారు.



## శివయ్య దర్శనం చేసుకోవాలన్న దర్శనం టికెట్లు ఇక్కట్లు

### రాహు కేతు పూజ టికెట్లు ఆన్లైన్లో ఉండాలి

### ఆఫ్లైన్ కూడా ఇవ్వాలి ఈవో కి వినతి పత్రం

### శివయ్య భక్తులు అసంతృప్తి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఆన్‌లైన్ టికెట్ పద్ధతి వల్ల భక్తులు ఎదుర్కొంటోన్న ఇబ్బందులపై జనసేన నాయకులు దేవస్థానం ఈవో కి మరియు పాలకమండలి చైర్మన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దేవస్థానంలో టికెట్లు పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతి ద్వారా మాత్రమే తీసుకునే అవకాశం ఉండడంతో యాప్ పని చెయ్యని కారణంగా భక్తులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆన్‌లైన్ పేమెంట్ యాప్‌లు ఉపయోగించడం తెలియని భక్తులు, స్మార్ట్ ఫోన్ లేని వారు, మొబైల్ ఫోన్‌లు దేవాలయంలోకి తీసుకుని రాని వారు ఈ ఆన్‌లైన్ పద్ధతి వల్ల గందరగోళానికి గురవుతున్నారు. పూర్తిగా డిజిటలైజ్ చెయ్యాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన మంచిదే అయినప్పటికీ, విడతలవారీగా ఆన్‌లైన్ పద్ధతి ప్రవేశపెట్టి ఉంటే ప్రజల్లో అవగాహన వచ్చే వరకు ఇబ్బంది లేకుండా ఉండేదని ఈసందర్భంగా జనసేన నాయకులు దేవస్థానం ఈవో కి మరియు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈవో మరియు చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ ఈ ఇబ్బందులను దేవాదాయశాఖ దృష్టికి తీసుకువెళ్ళి వీటికి తక్షణమే పరిష్కారం చూపెట్టడానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జయప్రకాష్, కుమార్, మహేష్, డిల్లీ బాబు, చిరంజీవి, రఘు, గిరి, లీలాధర్, నారాయణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర గవర్నర్ , అబ్దుల్ నజీర్, కి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్.

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా మూడు రోజుల పర్యటన లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్,కి రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట డిఎస్పీ శ్రీనివాసరావు, ఎయిర్పోర్ట్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్,కి స్వాగతం పలికారు.





## మెగూమి విద్యాసంస్థల కరస్పాండెంట్ కె.సి. ప్రేమ సుందరం కి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

వైబ్రెంట్స్ ఆఫ్ కలాం సంస్థ జాతీయ స్వచ్ఛంద సేవా లక్ష్యంగా నిర్వహించిన దండి మార్చ్ 2.0 కార్యక్రమంలో మాదకద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్ కోసం డ్రగ్స్‌పై అవగాహన కల్పించడంలో విశిష్ట సేవలు అందించినందుకు మెగూమి విద్యాసంస్థల కరస్పాండెంట్ కె.సి. ప్రేమ సుందరం కి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆదివారం విజయవాడలోని కేబీఎన్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు, ఈగల్ టీమ్ ఎస్పీ మహేష్ బాబు, వైబ్రెంట్స్ ఆఫ్ కలాం వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ కలాం చేతుల మీదుగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు అయిన ప్రశంసాపత్రాలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రేమ సుందరం యువత సమాజానికి ఆదర్శంగా నిలిచి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు



## గంగులపూడి యువజన సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామస్థులకు డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ను వితరణ

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలం గంగలపూడి పంచాయతీలో గంగలపూడి యువజన సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గంగలపూడి యువజన సేవా సమితి అధ్యక్షుడు చేమూరు సురేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు అత్యవసర సమయాల్లో ఉపయోగపడే విధంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మనిషి జీవితంలో జననం ఎంత ముఖ్యమో, మరణానంతర గౌరవం కూడా అంతే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు దూర ప్రాంతాల్లో ఉండడం లేదా ఇతర కారణాల వల్ల అంత్యక్రియలు ఆలస్యమైన సందర్భాల్లో మృతదేహాన్ని భద్రంగా ఉంచేందుకు డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సేవ పూర్తిగా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుబాటులోకి తీసుకువచ్చామని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజ సేవే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా, కష్టకాలంలో వారికి తోడుగా నిలవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కీర్తిశేషులు చిట్టత్తూరు శ్రీనివాసులు, జ్ఞాపకారంగా కుమారుడు హరీష్ సహకారంతో డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను గంగలపూడి యువజన సేవా సమితికి విరాళంగా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. వారి సేవా దృక్పథం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీ. శ్రీహరి బాబు , వంకాయల సిద్ధులయ్య. గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు





## జె వి వి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ..

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నెల్లూరు జిల్లా గూడూరు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వాకాటి రామమోహన్ దాతృత్వంలో నిరుపేద గర్భిణి స్త్రీలకు ముఖ్య అతిధులు డాక్టర్ షరీనా, చలపతి గార్ల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. షరీనా మాట్లాడుతూ జె.వి.వి ఆధ్వర్యంలో 13 సంవత్సరముల నుండి మా ఆసుపత్రికి వచ్చే నిరుపేద గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా మంచి భోజనాలు ఏర్పాటు చేస్తున్నారని ఈ నెలలో దాతగా వ్యవహరించిన వాకాటి రామమోహన్ కి అభినందనలు తెలిపారు. రామమోహన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుంటారని వారికి భగవంతుడు ఆరోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించాలని వారు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆశించారు. జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలు సమాజానికి చాలా అవసరమని సభ్యులందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు .ఈ కార్యక్రమంలో వాకాటి రామమోహన్ , నాగరాజు, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, ప్రభాకర్ , ఇబ్రహీం, రజనీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## వెన్నుపోటుకు రెండేళ్లు... ప్రజల ముందు నిజాలు

ప్రజా భూమి ప్రతినిధి ,తిరుపతి

మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, తిరుపతి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతి పద్మావతిపురంలోని పార్టీ కార్యాలయంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా ఫోటో ఎగ్జిబిషన్ మరియు నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం చేసిన వైఫల్యాలు, నెరవేరని హామీలు, యువత, మహిళలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడులను ఫోటోలు, ఆధారాల రూపంలో ప్రజల ముందుంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి మాజీ మేయర్ డాక్టర్ ఆర్. శిరీష నగర అధ్యక్షులు మల్లం రవి చంద్రా రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించి, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఫోటో ఒక వాస్తవం... ప్రతి ఆధారం ఒక ప్రశ్న... ప్రతి హామీ ఒక గుర్తు...ప్రజలకు ఇచ్చిన మాటలను గుర్తు చేస్తూ, ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. హామీలు మరవలేదు... ప్రజలు గమనిస్తున్నారు.







## పెట్రోల్ డీజిల్ ధరలపై నిరసన

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఈరోజు ఏర్పేడు కుడలిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనాల్ అనాలోచిత నిర్ణయాల వల్ల ఈ పరిస్థితి దాపురించిందని విమర్శించారురాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ పై 50% పన్ను విడుస్తుందని దీన్ని తగ్గించినా పెట్రోల్ ధర తగ్గుతుందని. తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల క్షేమం కోరి పెట్రోల్ పై వసూలు చేస్తున్న సుఖాన్ని వెంటనే తగ్గించాలని మధ్య తరగతి కుటుంబాలను కాపాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు రంగయ్య వెంకటాద్రి వెంకటేష్. అజయ్ కృష్ణ. నాగరాజు ఆటో కార్మికులు శీను వెంకటముని. రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటిల్లిపాది పస్తులతో అల్లాడుతున్నాం..

**-పారిశుద్ధ్య కార్మికుల ఆవేదన పట్టదా..!**

**-పెండింగ్ లో ఉన్న 6 నెలలు జీతాలు చెల్లించాలి**

**-ఏరియా ఆస్పత్రి ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల ధర్నా**

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు 6 నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని గూడూరు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్, పట్టణ కన్వీనర్ సునీల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఏరియా ఆస్పత్రి ఎదుట పారిశుధ్య కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు గత 6 నెలలుగా జీతాలు ఇవ్వలేదన్నారు. వారు పస్తులు ఉంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. వారి పిల్లలకు పాఠశాల ఫీజులు కట్టుకోలేక బడి మానేస్తున్నారన్నారు. వారి పిఎఫ్ ఖాతాలోని డబ్బులను చెల్లించాలన్నారు. వారికి పని భద్రత కల్పించాలన్నారు.కాంట్రాక్టర్ మారినా ఇప్పుడు పనిచేస్తున్న కార్మికులను కొనసాగించాలన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణితో జీతాలు పెండింగ్ లో పడుతున్నాయన్నారు. ఇకనైనా ప్రతి నెలా జీతం సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పని ఒత్తిడితో సతమతమవుతున్న, జీతాలు మాత్రం సక్రమంగా రావట్లేదన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ జమాలుల్లా మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఏరియా ఆస్పత్రిలో పారిశుధ్య కార్మికులుగా 20 మంది మహిళలు పనిచేస్తున్నారని, కాంట్రాక్టర్ మారినప్పుడల్లా కార్మికులను మార్చాలని, కొంతమందిని నిలిపివేయాలని నూతన కాంట్రాక్టర్ ప్రయత్నించడం దారుణమన్నారు. కరోనా సమయంలో సొంత బంధువులు దూరంగా ఉన్నా పారిశుధ్య కార్మికులు కరోనా రోగులకు ప్రాణాలకు తెగించి సేవలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వెంటనే కార్మికులకు రావాల్సిన ఆరు నెలల జీతాలు వారి ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. పారిశుధ్య కార్మికురాలు వాణి మాట్లాడుతూ కాంట్రాక్టర్ రోజుకో రకంగా మాట్లాడుతూ ఆరు నెలల జీతాలు నిలిపివేశారన్నారు. అప్పులు పెరిగి ఇంటిల్లి పాది పస్తులుండాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జమాలుల్లా, ఏ. ఐవైఎఫ్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తిలో "వెన్నుపోటు" పై సమరశంఖం

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నల్లబెలూన్స్ ఎగురవేసి నిరసనలు.
- నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కుమార్తె మరియు వైఎస్ఆర్సిపి శ్రేణులు .





ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన మరియు ముఖాముఖి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి పవిత్ర రెడ్డి బియ్యపు ,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా చంద్రబాబు రెండేళ్ల పాలనకు నిరసన తెలిపి నల్ల బెలూన్లు ఎగురవేసిన పవిత్ర రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి శ్రేణులు. అలాగే ఈ రెండేళ్ల లో తెలుగుదేశం పార్టీ చేసిన దాడులను మరియు గతంలో జగనన్న చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా పవిత్ర రెడ్డి మాట్లాడుతూ,చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం ద్వారా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను ప్రజల ముందుకు తీసుకువస్తున్నాం అన్నారు. ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది అని అన్నారు. యువతకు ఉద్యోగాలు, మహిళలకు సంక్షేమం, రైతులకు భరోసా, పేదలకు అభివృద్ధి అనే పేరుతో ఎన్నో హామీలు ఇచ్చారు. ఆ హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రజలే పరిశీలించాలి. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ప్రతిపక్షంగా మా బాధ్యత. ప్రజల తరఫున నిలబడి వారి గొంతుకగా పనిచేయడం మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాము.గతంలో 2019లో నాన్న ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు కాకుండా శ్రీకాళహస్తిలో నాన్న తన సొంత పథకాలను ప్రవేశపెట్టారు. అందులో నిరుపేదలు ఎవరు చనిపోయిన వారి అంతిమ సంస్కారాలకు పదివేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద హిందువుల పెళ్లిళ్లకు బంగారు తాళిబొట్లు పట్టు వస్త్రాలు ఉచితంగా అందజేశారు. నిరుపేద ముస్లిం పెళ్లి కుమార్తెకు మేనమామ సాంగ్యం కింద డబుల్ కాట్ మంచము ఫ్రిడ్జ్ బీరువా మొదలైనవి అందజేశారు.అలాగే రోడ్డు పక్కన వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారస్తులకు ఉచితంగా తోపుడుబండ్లను అందజేశారు. నేడు మనం ఇచ్చిన తోపుడు పనులకు రంగులు మార్చి ఏదో వాళ్ళు ఇచ్చినట్లు కలరింగ్ ఇచ్చుకుంటున్నారు అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆటోలు, వికలాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్, అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గం లో చదువుకుంటున్న పిల్లలకు ఫీజు కట్టలేని వారికి నారాయణ శ్రీ చైతన్య వంటి కళాశాలలో ఉచితంగా చదివించారు.ఇంత మంచి చేసిన మనకి రేపు కచ్చితంగా దేవుడు మంచే చేస్తారు.గతంలో మనం గెలిచినప్పుడు ఎందరో మన పార్టీలోకి వచ్చి సంపాదించుకొని మరల వాళ్ల సొంత తెలుగుదేశం పార్టీలోకి వెళ్లిపోయారు.ఆ సమయంలో మనం వారి నాటకాన్ని గ్రహించలేకపోయాము కానీ ఈసారి అలా జరిగే ప్రసక్తే లేదు. ఇప్పుడు ఎవరెవరు కష్టపడుతున్నారో నాన్న ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటున్నారు. రేపు అధికారంలోకి మనం కచ్చితంగా వస్తున్నాము మనం అధికారంలోకి రాగానే నేడు మనకు కష్టకాలంలో తోడుగా మనతోపాటు ఉన్న వాళ్లందరి జీవితాలు మారబోతున్నాయి.మీ అందరి జీవితాలకు నాన్న భరోసాగా ఉంటారు.శ్రీకాళహస్తిలో నిరుపేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలలో కట్టుకున్న ఇళ్లను కూడా కూల్చివేశారు. శ్రీకాళహస్తి నాలుగు మాడవీధులలో బ్యానర్లు ఉండకూడదని చెప్పిన కూటమి బ్యానర్లు కనిపిస్తున్నాయి. మీరు ఈరోజు పోయి చూసినా కూడా 4 వీధుల్లో ఎవరు బ్యానర్లు ఉన్నాయో చూడవచ్చు. చివరికి నాలుగు మడ వీధుల్లో స్వామి అమ్మవార్లలో రథం తిరగడానికి ఇబ్బందిగా ఉందని అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ తీసుకొచ్చింది మా నాన్న. ఆ అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీకి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్లకు కూడా కూటమి పోస్టర్లను అతికించేశారు. గతంలో నాన్నగారి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో శివరాత్రి ఎలా జరిగిందో మీ అందరికీ తెలిసిందే కానీ ఇప్పుడు శివరాత్రి ఎలా చేస్తున్నారో నేను చెప్పనక్కర్లేదు. అలాగే సామాన్య ప్రజలకు నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. డీజిల్ పెట్రోల్ రేట్లు చొప్పనక్కర్లేదు. నేడు డీజిల్ పెట్రోల్ ధరలు సెంట్రల్ గవర్నమెంట్ చేతిలో ఉంటుంది అని చెప్తున్నా మేధావులు నాడు అదే పెట్రోల్ బంకుల వద్ద వెళ్లి సెల్ఫీ దిగి జగనన్న మీద అబద్ధపు ఆరోపణలు చేశారు.నాడు మీకు తెలియలేదా అవి సెంట్రల్ గవర్నమెంట్ చేతిలో ఉంటుందని. గతంలో ప్రతినెల జగనన్న సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొందుతున్న ప్రజలు నేడు ఒక్క సంక్షేమం కూడా అందకుండా దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. ప్రజలందరూ బాగుండాలి మా అక్క చెల్లెలు అందరూ బాగుండాలని జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇచ్చిన మాటను తప్పకుండా అమలు చేసిన మంచి మనసున్న మనిషినీ ఓడించామని ప్రజలందరూ బాధపడుతున్నారు. 2027 లో జగనన్న ప్రాథయాత్ర ప్రారంభం అవ్వగానే ప్రజలందరూ స్వచ్ఛందంగా జగనన్నకు ఎలా బ్రహ్మరథం పడతారో మీరందరూ చూస్తారు.మరలా జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలందరూ వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.అలాగే ఈ నెల 12 తేదీన జరగబోయే చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంనకు నిరసనగా నియోజకవర్గం స్థాయిలో జరగనున్న ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. అలాగే నిన్నటిదినం విశాఖ స్టీల్ ప్లాంట్ లో మరణించిన కార్మికుల ఆత్మ శాంతి చేకూరాలని ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. అలాగే గతంలో ఇలాంటి సంఘటన జరిగినప్పుడు వారి కుటుంబం పెద్దగా జగనన్న చనిపోయిన ఒక్కొక్కరికి కోటి రూపాయలు అందజేసి తన గొప్ప మనసును చాటుకున్నారు. ఇప్పుడు కూడా కూటమి ప్రభుత్వం కార్మికుల కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,జడ్పిటిసి సంధ్యా,కొగిలి సుబ్రహ్మణ్యం,కిషోర్ రెడ్డి,గంగారి రమేష్,సిరాజ్ బాషా,ఉత్తరాజి శరవణ కుమార్, కోవి చంద్రయ్యః నాయుడు,కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి,వయ్యాల మనోహర్ రెడ్డి,పఠాన్ ఫరీద్,గోరా, మున్నా రాయల్,బుల్లెట్ జై శ్యామ్ రాయల్, పంతులు,కోలూరు హరి నాయుడు,ప్రభాకర్,పులి రామచంద్ర, ఫజల్, శివకుమార్ యాదవ్, ముని కృష్ణారెడ్డి, సునీల్,ఆరిఫ్, ఎక్స్ కౌన్సిలర్ మహబూబ్ బాషా, ఎక్స్ కౌన్సిలర్ నాగరాజ్, లక్కమనేని కృష్ణ,గఫూర్,కామి మనోహర్, భాస్కర్, శ్రీరాములు రెడ్డి, గిరిధర్ రెడ్డి గంగాధరం, తూకివాక ముని, యోగేశ్వర్ రెడ్డి, గిరి ,షబ్బీర్, ఖాదర్, పర్వీన్, గుర్నాథ్ రెడ్డి ,అమర్నాథ్ రెడ్డి, వెంకటేశ్వర నాయుడు, మొద్దుమూడి రవి, రాజారెడ్డి,భాస్కర్ రెడ్డి,మోహన్ రెడ్డి, గురవారెడ్డి జనార్ధన్, సుమతమ్మ, సాగర్ బి, షర్మిల ఠాగూర్, ముని లక్ష్మి, మాధవి, రాజేశ్వరి, భారతి, శంకర్, గుణ, అస్లాం, కొట్టే శరవణ, బాలిశెట్టి శేఖర్, అట్ల రమేష్, జూమ్లేష, ఖాదర్ బాషా, గౌస్ బాషా,జిలాని, జీవికే రెడ్డి, కుమార్, ప్రసాద్ మేస్త్రి ,సతీష్, సురేష్, సూర్య,శివ, యాకూబ్, వహీద్, దివ్య, సుబ్రహ్మణ్యం నాయుడు, అల్లయ్య, చింతా రాజేంద్ర, భాస్కర్ రెడ్డి, వెంకీ, గంగి రెడ్డి,వెంకటయ్య, అలంకారయ్య, సుబ్రమణ్యం యాదవ్ ,రాజు ప్రకాష్, దాము నాయుడు, కృష్ణమూర్తి,రవేష్, హరిప్రసాద్, సుబ్రహ్మణ్యం ,వీరభద్రయ్య, జయప్రకాష్, ముద్దుమూడి గురవయ్య, నారాయణ, రామచంద్ర రెడ్డి, సుందర రామయ్య, సుధాకర్ రెడ్డి, ప్రభు ,ప్రభాకర్ రెడ్డి, రవి ,శేఖర్ రెడ్డి మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవెల్ ఏజెంట్లు బి ఎల్ ఎస్ రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, మహిళా ప్రజాప్రతినిధులు మరియు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోయలేం మోడీ భారాలు

## శ్రీకాళహస్తిలో వామపక్షాల రాస్తారోకో సక్సెస్



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

పెరిగిన గ్యాస్, పెట్రోలు, డీజిల్ నిత్యావసర ధరలకు వ్యతిరేకంగా మంగళ వారం శ్రీకాళహస్తిలో వామపక్ష పార్టీలు చేపట్టిన రాస్తారోకో విజయవంతమైంది. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద సిపిఎం, సిపిఐ నాయకులు ఖాళీ గ్యాస్ సిలిండర్లతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మోయలేం మోడీ భారాలంటూ నినదించారు. చమురు తక్కువ ధరకే పుష్కలంగా దొరికే అవకాశాలున్నా మోడీ ప్రభుత్వం ట్రంప్, కార్పొరేట్ల చేతుల్లో కీలుబొమ్మగా మారి దేశ ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి సంయుక్తంగా ఆరోపించారు. నెల రోజుల వ్యవధిలో నాలుగుసార్లు గ్యాస్, పెట్రోలు ధరలు పెరగడం వల్ల నిత్యావసర దరలు ఆకాశాన్నంటుతున్నాయని మండిపడ్డారు. ధరల పెరుగుదలను అదుపు చేయకుంటే జాతీయ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, గెడి వేణు, రాధమ్మ, గురునాధం, సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య, మించల శివకుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు

నవచేతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినూత్న కార్యక్రమం అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం గూడూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలకు నిర్వహించడం జరిగింది. నవచేతన అనేది 0 నుండి 6 సంవత్సరాల పిల్లల అభివృద్ధిని ప్రారంభ దశలోనే గుర్తించడానికి రూపొందించిన మొబైల్ ఆధారిత డిజిటల్ అభివృద్ధి స్క్రీనింగ్ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎస్.కె మహబూబి మాట్లాడుతూ పిల్లలు జీవితంలో మొదటి 1000 రోజుల ప్రాధాన్యత, మరియు మెదడు అభివృద్ధి అనేది ఈ దశలోనే 80% పూర్తవుతుందని చెప్పారు. ఈ దశలో పిల్లలకు పెట్టుబడి జీవితాంతం ఫలితాలు ఇస్తుందని వివరించారు. పిల్లల అభివృద్ధి సంపద అని కూడా వివరించారు. తర్వాత ఏ సి డి పి ఓ శారదాంబ మాట్లాడుతూ పిల్లల అభివృద్ధి దశలను గురించి వివరించారు తర్వాత అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ రోహిత్ పిల్లల్లో ఆటిజం ఎలా వస్తుంది? ఎలా గుర్తించాలి? అదేవిధంగా పుట్టుకతో వచ్చే వ్యాధులు, విటమిన్ లోపాలు, పిల్లల పెరుగుదలలో ఆలస్యంగా వచ్చే అభివృద్ధి దశలను వివరించారు. సూపర్వైజర్లు సుజన, హైమావతి చెంచులక్ష్మి యాప్ గురించి వివరిస్తూ ఎలా స్క్రీనింగ్ చేయాలి వివరించారు. తల్లుల సమక్షంలో పిల్లలను వాళ్ళ అభివృద్ధి దశలను పరివేక్షిస్తూ నమోదు చేయాలని తల్లులు సమ్మతి తీసుకుని పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ఇది స్క్రీనింగ్ మాత్రమేనని రోగ నిర్ధారణ కాదని కూడా వివరించారు. ఈ శిక్షణలో అంగన్వాడి కార్యకర్తలు 50 మంది పాల్గొన్నారు.

# గంగమ్మకు చెవిరెడ్డి సారె సమర్పణ



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి

చంద్రగిరి మండలం చంద్రగిరి గ్రామ పంచాయతీ సప్తగిరి కాలనీ (జోగుల కాలనీ)లో మంగళవారం జరిగిన గంగమ్మ జాతరకు తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి సారె తీసుకువెళ్లి సమర్పించారు. చంద్రగిరి నియోజకవర్గం





వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సారెను తీసుకువెళ్లి జాతర నిర్వాహకులకు అందించారు. గ్రామ పెద్దలు, కాలనీ వాసులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సాదర స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళిరెడ్డితో పాటు వైఎస్ఆర్సీపీ నేతలు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రామ్‌తేజ్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు శివ, హరినాథ్‌లు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెంట వెళ్లి సారెను అందించారు.

# ఎస్ఐఆర్ సర్వేలో భాగంగా ఓటర్లు మ్యాపింగ్ చేసుకోవాలి



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఎస్ఐఆర్ పేరుతో జరుగుతున్న ఓటరు జాబితా సర్వేలో భాగంగాయి అర్హులైన ఓటర్లు ఈ నెల 14వ తేదీలోపు తప్పనిసరిగా మ్యాపింగ్ చేసుకోవాలని సీపీఎం నాయకుడు కరీముల్లా సూచించారు. ఓటర్లు తమ వోటర్ ఐడీతో పాటు తల్లిదండ్రుల వోటర్ ఐడీ వివరాలను తీసుకుని సంబంధిత సచివాలయంలోని బీఎల్ఓను సంప్రదించి మ్యాపింగ్ పూర్తి చేసుకోవాలని తెలిపారు.జూన్ 14 తర్వాత మ్యాపింగ్ కోసం ఎంఆర్వో కార్యాలయాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఎస్ఐఆర్ జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ గడువులోపు మ్యాపింగ్ చేసుకోవాలని సీపీఎం తరపున కరీముల్లా కోరారు.

# పలకరింపులు.. పరామర్శలు..!

## --చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటన



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి

చంద్రగిరి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ముందుగా చంద్రగిరి పంచాయతీకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగంకు చెందిన నాయకుడు అంగేరి రాజశేఖర్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతన్ని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆ తరువాత అగరాల గ్రామానికి చేరుకుని ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మాజీ సర్పంచ్ టి.భాస్కర్‌రెడ్డి సోదరుడు దేవారెడ్డిని పరామర్శించి ఆ కుటుంబానికి అండగా వుంటామని భరోసా కల్పించారు. అలాగే ఈనెల 11వ తేదీన భాస్కర్‌రెడ్డి దశదిన కర్మక్రియలు జరుగుతుండటంతో ఆ ఏర్పాట్లుపై చర్చించారు. పరామర్శించిన వారిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో పార్టీ నేతలు కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, బోడిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డిలతో పాటు అగరాల పంచాయతీకి చెందిన నేతలు వున్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

## .. వామ పక్షాలు ఆద్వర్యంలో ధర్నా




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నానాటికి పెరిగిపోతున్న పెట్రోల్ , డీజిల్ , గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్ లు పేర్కొన్నారు. వామ పక్షాల రాష్ట్ర పిలుపు మేరకు గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో రాస్తా రోకో చేపట్టారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనెల లో కేవలం 11 రోజుల్లో మోడీ ప్రభుత్వం నాలుగు సార్లు డీజిల్, పెట్రోల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. యుద్ధం సాకుతో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను రోజు రోజు కి పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఎద్దేవా చేశారు. పెట్రోల్ , డీజిల్ ధరలు పెరగడం వలన రవాణా రంగం అస్తవ్యస్థానికి గురైందన్నారు. ఈ గ్యాస్ ధరలు వలన విద్యార్థుల , యువకులు చాలా రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. విశాఖ పట్నం లో గ్యాస్ నిల్వలు విపరీతంగా ఉన్నాయి , రిలయన్స్ కార్పొరేట్ శక్తులకు లాభాలు గడించే విధంగా కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందన్నారు.మన రాష్ట్ర భూభాగంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ ను మన రాష్ట్ర ప్రజలు ఉపయోగించలేక పోవడం బాధాకరం అన్నారు .ఇకనైనా కూటమి ప్రభుత్వం మేలుకొని అందుబాటులో ఉన్న గ్యాస్ ను మన రాష్టానికి వినియోగించుకొని ఇతర రాష్ట్రాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోదీ తన 12 ఏళ్ల పరిపాలనలో దేశాన్ని చిన్నాభిన్నం చేశారు అన్నారు.కార్పొరేట్లు కు దారాదత్తం చేసి కార్మికులకు తీవ్ర నష్టం చేశారు అన్నారు.ఈ ధర్నా వలన వాహనాలు కిలో మీటరు పై గా వాహనాలు ఆగిపోయాయి. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ , డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించి , సామాన్యులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జమాలుల్లా , సీపీఐ పట్టణ కన్వీనర్ యాదాల సునీల్ , ఏ. ఐ. వై ఎఫ్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు , ముఠా వర్కర్స్ నాయకులు వెంకటయ్య, ఏ. ఐ.ఎస్.ఎఫ్ నాయకులు రిజ్వాన్ , హర్షద్, బాలాజీ, హనీఫ్, దీవెన్, సీపీఎం నాయకులు పామంజి మణి , బి.వి.రమణయ్య , అడపాల ప్రసాద్ , ఎంబేటి చంద్రయ్య , దారా కోటేశ్వర రావు , బి.చంద్రయ్య , మధు , తదితరులు పాల్గొన్నారు.

# ముద్దు కృష్ణమ సేవలు అమూల్యం,అమోఘం, ఆదర్శం

- వెంకట్రామాపురంలో ఘనంగా ముద్దుకృష్ణమనాయుడు 80 వ జయంతి వేడుకలు.
- వెంకటరామాపురంలో ముద్దు కృష్ణమ స్మృతి వనం ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, పుత్తూరు టైగర్ దివంగత మంత్రి గాలి ముద్దు కృష్ణమ నాయుడు సేవలు ఎంతో అమూల్యమైనవని, అమోఘమైనవని, అందరికీ ఆదర్శమైనవని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) ప్రశంసించారు. మంగళవారం మండలంలోని వెంకటరామపురం గ్రామంలో "ముద్దన్న స్మృతి వనం"ను ఆయన కుమారుడు, నగరి శాసనసభ్యులు గాలి భానుప్రకాష్, చంద్రగిరి యంయల్ఏ పులివర్తి నాని, చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి, తదితరులుతో కలిసి ప్రారంభించారు. ముద్దన్న 80 వ జయంతిని అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పలు మండలాల నుంచి అభిమానులు జయంతి ఉత్సవంలో పాల్గొని ముద్దుకృష్ణమ నాయుడు చిత్రపటానికి స్మృతి వనంలో ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ తన తండ్రి ముద్దుకృష్ణమనాయుడు తమకు విలువలతో కూడిన రాజకీయ వారసత్వాన్ని ఇచ్చారని చెప్పారు. తన తండ్రి ముద్దు కృష్ణమ ఆశయాల సాధన కోసం కష్టపడి ప్రజాసేవకు అంకితం అవుతానన్నారు. ఆయన పాటించిన నిబద్ధత మనందరికీ ఆచరణీయంగా భావిస్తున్నామని చెప్పారు. ఏ ప్రాంతానికి వెళ్లిన అభిమానులు ముద్దుకృష్ణమ నాయుడుతో కల అనుబంధాన్ని ఆనందంతో పాలుపంచుకుంటున్నారని పేర్కొన్నారు. చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు షణ్ముగరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నేటితరం నాయకులకు ముద్దన్న ఆది గురువుని కొనియాడారు.ఆయన ఏ పదవిని చేపట్టినా దానికి వన్నె తెచ్చేవారిని గుర్తు చేశారు. విద్యాశాఖలో ముద్దుకృష్ణమనాయుడు తీసుకువచ్చిన సంస్కరణలు నేటికి ఎంతో ఆదర్శంగా ఉన్నాయన్నారు. ఎదుటి పార్టీ వాడిని కూడా ఆకర్షించగలిగే ముద్దు కృష్ణ నాయుడు భావితరాలకు ఓ దిక్సూచి వంటి వారన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ముద్దుకృష్ణమనాయుడుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముద్దన్న అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షానికి నోరెత్త లేని విధంగా ప్రసంగించే వారిని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పక్షానికి కునుకు లేనివిధంగా ఆధారాలతో సహా సభలో ఆకట్టుకునే వారిని తెలిపారు. ముద్దన్న భౌతికంగా తమ మధ్య లేనప్పటికీ ఆయన చేపట్టిన పలు పనులు ఇప్పటికీ మన ముందు ముద్దనను గుర్తు చేస్తున్నాయని చెప్పారు. విద్యాశాఖ మంత్రిగా ఒకేసారి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 7 జూనియర్ కళాశాలలు ప్రారంభించిన ఘనత ముద్దుకృష్ణమనాయుడుదని కొనియాడారు. అటవీశాఖామంత్రిగా తరతరాలు గుర్తుపెట్టుకునే విధంగా ప్రపంచంలోనే పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలోఅతి పెద్దదైన శ్రీ వెంకటేశ్వర జూలాజికల్ పార్కు ఏర్పాటులో ముద్దన్న కృషి ఎంత గొప్పదన్నారు. ఎంతోమందికి రాజకీయ గురువుగా చెప్పుకోవచ్చని వివరించారు. రాష్ట్ర చిన్న మధ్య సూక్ష్మ పరిశ్రమల డైరెక్టర్ నల్లపనేని చిన్నబాబు మాట్లాడుతూ ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి జీవనభృతికి మార్గం ఏర్పరచారన్నారు. ఏ అర్ధరాత్రి లోనైన ఆపదైతే ఫోన్ చేసి సమస్యను చెబితే వెంటనే స్పందించే గుణం ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. ఏ ఇంటిలో శుభకార్యమైన అశుభకార్యమైన హాజరయ్యేవారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా ఎవరు వచ్చిన సహాయపడే గుణం ముద్దుకృష్ణమనాయుడుదని తెలియజేశారు. ఆయన నేర్పిన దర్శాలను తామంతా శిరోధార్యంగా భావిస్తూ కొనసాగిస్తున్నట్లు వివరించారు.ఈ క్రమంలోనే ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి వచ్చిన పలువురు అభిమానులు నాయకులు తమకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి మాట్లాడుతూ ముద్దుకృష్ణమనాయుడు పదవిలో ఉండినా,పదవిలో లేకపోయినా ప్రజల మధ్యలోనే ప్రజల కోసం పనిచేసేవారన్నారు. పాఠశాల లేని ఊరు.....రోడ్డు సౌకర్యం లేని గ్రామం ఉండకూడదని ప్రజా సేవకు జీవితం అంకితం చేశారని కొనియాడారు. ముద్దన్న పేదల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే వారినిపేర్కొన్నారు. స్మృతి వనం ముందునిర్వహించిన సంగీత కచేరి అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముద్దు కృష్ణ నాయుడు సోదరులు గాలి ధనంజయుల నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, ఆరి లీలా మోహన్ నాయుడు, శంకర్య నాయుడు, సింగల్ విండో అధ్యక్షులు జనార్దన్ చౌదరి, సురేష్ నాయుడు, అమిలినేని మధుసూదన్, మాజీ ఎంపీపీ కేశవ నాయుడు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి పెద్ద ఎత్తున నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌కు రైతులను సన్నద్ధం చేయాలి

### రైతులకు అందుబాటులో నాణ్యమైన సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

### రైతు యాప్ వినియోగం, అన్నదాత సుఖీభవ పెండింగ్ అంశాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:
ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో రైతులకు సీజన్‌కు అనుగుణమైన పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా,డివిజన్,మండల స్థాయి వ్యవసాయ అధికారులతో రైతులకు వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవలు, సంక్షేమ కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయదగిన పంటలు, ఆధునిక సాగు విధానాలపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కేలు) పనితీరును మరింత మెరుగుపరచి రైతులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు.రైతు యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించి, యాప్ డౌన్‌లోడ్లు మరియు లాగిన్‌ల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎరువుల పంపిణీ ప్రక్రియపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో ఉన్న లోపాలు, పెండింగ్ కేసులను పరిశీలించి వెంటనే సరిదిద్దాలన్నారు.అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను కారణాల వారీగా విశ్లేషించి ఆర్ఎస్‌కే వారీగా సమగ్ర నివేదిక అందించాలన్నారు.ఈ-క్రాప్ మరియు ఇతర రైతు డేటా నమోదుల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. రైతుల వివరాలను మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పూర్తిగా ధృవీకరించాలన్నారు.రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల ప్రాముఖ్యతను వివరించి వాటి ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకురావాలి.ప్రకృతి వ్యవసాయం పట్ల రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు.వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు అందించాలని సూచించారు. ఎరువులు, విత్తనాల పంపిణీలో బ్లాక్ మార్కెటింగ్‌కు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.వేరుశెనగ విత్తనాల పంపిణీకి సంబంధించి రైతులకు అవగాహన కల్పించి, విత్తనాల వినియోగం పూర్తిగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. ఏపీసీఎన్ఎఫ్ కార్యక్రమంలో చిన్న, సన్నకారు రైతులను చురుకుగా భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో రైతుల వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి ప్రభుత్వ సమాచారం, వ్యవసాయ సూచనలు త్వరితగతిన చేరేలా చూడాలన్నారు.రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది రైతులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అందుబాటులో ఉండాలని సూచించారు.యూరియా పంపిణీని ప్రత్యేక అధికారుల ద్వారా యాదృచ్ఛికంగా తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. సన్న, చిన్నకారు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అర బస్తా లేదా ఒక బస్తా అవసరమైతే అంత మేరకే యూరియా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, రైతు యాప్ ద్వారా రైతుల వివరాలను ధృవీకరించి, ప్రతి గ్రామం నుండి కనీసం పది మంది రైతుల సంతకాలతో కూడిన ధృవీకరణ ప్రతులను సేకరించి సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతుకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా అందేలా అధికారులు పనిచేయాలని సూచించారు.

## సామాన్యుల ఆత్మ బంధువు "బొజ్జల రిషితా రెడ్డి - శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్





ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్
అత్తారింటి గౌరవ మర్యాదలకు ఎక్కడా భంగం కలగకుండా చూసుకోవడమే కాక, అభాగ్యులకు అవసరమైన సేవలు అందిస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఎమ్మెల్యే "బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి" అర్ధాంగి "బొజ్జల రిషితా రెడ్డి" సామాన్యుల ఆత్మబంధువు అని తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి "కాసరం రమేష్" కొనియాడారు. ''బొజ్జల రిషితా రెడ్డి'' జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు స్థానిక కుమారస్వామి తిప్ప వద్ద ఉన్న రిపబ్లిక్ క్లబ్ కూడలిలో "కాసరం రమేష్" ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "బొజ్జల బృందమ్మ" కి వేదపండితులు ఆశీర్వాదములు ఇచ్చి, అనంతరం చిన్న పిల్లల చేతుల మీదుగా కేక్ కట్ చేసి పంచి పెట్టడం జరిగింది. స్వర్గీయ "బొజ్జల గోపాలకృష్ణారెడ్డి రెడ్డి" రాజకీయ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు "బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి" గత ఎన్నికలలో సాధించిన విజయంలో కీలకపాత్ర పోషించడమే కాక, పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి కష్టనష్టాలకు తగిన పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న "రిషితా రెడ్డి" "బొజ్జల" కుటుంబ ఔన్నత్యాన్ని మరింతగా పెంచుతోందని కొనియాడారు. పై కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ చంచయ్య నాయుడు, రాష్ట్ర కార్యదర్శి సుబ్బయ్య,క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, వన్నెకుల క్షత్రియ సభ్యులు మిన్నల్ రవి,టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్ రావు మోరే, ధర్మకర్తల మండలి సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి,తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,టౌన్ బ్యాంకు చెర్మెన్ ఖాదర్ బాషా, తొట్టంబేడు సింగల్ విండో చైర్మన్ బీమాల భాస్కర్,టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ డీవీ నారాయణ,టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీబాబు,సోషల్ మీడియా కన్వీనర్ కోటా చంద్ర, ఆర్టీసీ రామచంద్రయ్య,నెమల్లూరు బుజ్జి,పట్టణ అధ్యక్షురాలు సుమతి, సీనియర్ నాయకురాలు రేణుకమ్మ,చంద్రమ్మ,మునిరాజ యాదవ్,అస్మత్,రామకృష్ణ యాదవ్,వంకాయల సిద్దులయ్య,ఆర్ముగం,గంగలపూడి హరి, మణి, రాకేష్, ఎంపీ శ్రీను, కోలా సుబ్రహ్మణ్యం, నవీన్, బాబు నాయుడు,కొండ సతీష్,కాసరం శ్రీను, క్లబ్ గాంధి, లక్ష్మీనారాయణ గుప్త, తదితరులు పాల్గొన్నారు

## చంద్రగిరి నుంచే కూటమి ప్రభుత్వంపై సమరశంఖం

- రెండేళ్ల అరాచకాలపై వైఎస్సార్‌సీపీ పోరాటాలకు శ్రీకారం
- వెన్నుపోటు పాలనపై గ్రామస్థాయిలో ప్రజలకు వివరిస్తాం
- ప్రజా వ్యతిరేక పాలనను నిలదీస్తామన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి




ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్
తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గం నుంచి కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పాలనపై వైఎస్సార్‌సీపీ సమరభేరి మోగించింది. "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరిట నిర్వహించిన ఇండోర్ మీటింగ్, ఫొటో ఎగ్జిబిషన్ రాజకీయంగా వేడిని రగిలించింది. ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేరని హామీలు, స్థానికంగా ఎమ్మెల్యే నానీ చేస్తున్న అక్రమాలు, అరాచకాలపై వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో జరిగిన ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. రెండేళ్ల పాలనలో అభివృద్ధి కనిపించకపోయినా, దాడులు, బెదిరింపులు, భూ ఆక్రమణలు, సహజ వనరుల దోపిడీ మాత్రం పెరిగిపోయాయని ఆరోపించారు.

**"హామీలతో అధికారంలోకి వచ్చి... ప్రజలకు వెన్నుపోటు"**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు వాటి గురించి మాట్లాడలేని పరిస్థితిలో ఉందన్నారు. ప్రజలకు సమాధానం చెప్పలేక ప్రతిపక్షాలపై దాడులు, డైవర్షన్ పాలిటిక్స్ చేసి ప్రతి నిత్యం జగన్నామ స్మరణ చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, యువతకు ఉద్యోగాలు లేవని, మహిళలకు హామీ ఇచ్చిన ఆర్థిక సాయం అందడం లేదని, అర్హులైన వేలాది మంది నిరుపేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యారని ఆరోపించారు.

**"చంద్రగిరిని అక్రమాల అడ్డాగా మార్చారు"**

చంద్రగిరి నియోజకవర్గంలో గత రెండేళ్లుగా భూ ఆక్రమణలు, ఇసుక--మట్టి దోపిడీ, ప్రకృతి వనరుల దుర్వినియోగం, మద్యం--గంజాయి మాఫియాల ఆగడాలు పెరిగిపోయాయని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆరోపించారు. వీటిపై ఇప్పటివరకు ఆధారాలతో ప్రజల ముందు అనేక విషయాలు ఉంచామని, ఇకపై ప్రత్యక్ష ప్రజా ఉద్యమాలతో ముందుకెళ్తామని ప్రకటించారు. ఫొటో ఎగ్జిబిషన్‌లో అరాచకాల బహిర్గతం నియోజకవర్గంలో చోటుచేసుకున్న వివిధ ఘటనలు, దాడులు, ఆక్రమణలు, అక్రమాల ఫొటోలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అక్కడ ప్రదర్శించిన చిత్రాలను పరిశీలించిన నాయకులు, కార్యకర్తలు కూటమి పాలనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**"అధికారంలో లేకున్నా ప్రజల మధ్యే"**

వైఎస్సార్‌సీపీ అధికారంలో లేకున్నా ప్రజల పక్షాన పోరాటం ఆగదని, కార్యకర్తలపై ఎక్కడ అన్యాయం జరిగినా పార్టీ అండగా ఉంటుందని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేసి, ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్తామని ప్రకటించారు. నల్లబెలూన్లతో నిరసన వ్యక్తం చేస్తూ చంద్రగిరి నుంచి ప్రభుత్వం ప్రజలకు చేసే మోసాలపై యుద్ధానికి సిద్ధంగా వున్నట్టు స్పష్టం చేశారు.


## నూతన తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



ప్రజాభూమి, వేంపల్లె
నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ జిల్లా శివశంకర్ రెడ్డిని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్.ఎండి. షబ్బీర్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి(దిల్మాంగే) లు మర్యాద పూ ర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంత రం వారికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అందిం చాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కా రంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో పనిచేస్తే మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. అనంతరం తహశీల్దార్‌కు అభినంద నలు తెలియజేసి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి,ఎం.గంగాధర్, మహమ్మద్ అలీ (సేట్), ఇమ్రాన్, మంజు, నరసింహ, ఖాసీం వల్లి తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనుపల్లెలో గంగ జాతర

### వైభవంగా గంగమ్మకు అంబళ్లు, ప్రత్యేక పూజలు



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం
మండలంలోని అనుపల్లి గ్రామంలో బుధవారం గంగ జాతర నిర్వహించినట్లు గ్రామస్తుల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గంగ జాతర సందర్భంగా మంగళవారం నడివీధి గంగమ్మకు మూడు రోజులపాటు గ్రామంలో మహిళలు అంబళ్లు పోసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగ జాతర కు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు నిర్వాహకులు తెలిపారు. గంగ జాతర సందర్భంగా అనుపల్లి గ్రామంలో ఆర్సిపురం పోలీసులు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గంజాయి మహమ్మారిపై పోలీసుల యుద్ధం

### గ్రామ గ్రామాన అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న సత్యవేడు పోలీసులు



ప్రజాభూమి ప్రతినిధి, సత్యవేడు
గంజాయి వాడకం వల్ల వ్యక్తుల శారీరక, మానసిక ఆరోగ్యంపై పడే దుష్ప్రభావాలతో పాటు కుటుంబాలు, సమాజంపై కలిగే అనర్థాలను ప్రజలకు వివరించేందుకు సత్యవేడు పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సత్యవేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళి నాయుడు, ఎస్సై సాయినాథ్ చౌదరి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా నేరాల పెరుగుదలకు దారితీస్తుందని ప్రజలకు వివరించారు.ఈ రోజు దాసుకుప్పం గ్రామపంచాయతీలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సమక్షంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గంజాయి వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, విద్యార్థులు మరియు యువతపై దాని ప్రభావం, కుటుంబాల్లో ఏర్పడే ఇబ్బందుల గురించి వివరంగా తెలియజేశారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గంజాయి నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

### -రౌండ్ టేబుల్ సమావేశంలో దీపికా వేణు రెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతులు చేయాలని హిందూపురం నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి సూచించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం పార్టీ కార్యాలయంలో 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమంలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు పార్టీ కార్యాలయం ఎదుట కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నల్ల బెలూన్ లు ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సంక్షేమం, ప్రజా పాలన ఏమాత్రం పట్టించుకోకుండా వైకాపా శ్రేణులను ఇబ్బందులకు గురి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు పరిస్థితి, ప్రజలు

## చెత్త సంపద కేంద్రం నిర్లక్ష్యం.. తడి, పొడి చెత్త కలగలిపి గాలికి వదిలివేత



ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని తలారివెట్టు గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రం నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వెలుగుచూసింది. గ్రామంలోని చెత్త సేకరణ కేంద్రంలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేయకుండా ఒకేచోట పోసి గాలికి వదిలేయడంతో దుర్వాసనలు వెదజల్లుతూ పరిసర ప్రాంతాల్లో కాలుష్యానికి కారణమవుతోంది. ప్రభుత్వం స్వచ్ఛ గ్రామాల లక్ష్యంతో కోట్లాది రూపాయల వ్యయంతో చెత్త సంపద కేంద్రాలను ఏర్పాటు చేసి, తడి చెత్తను కంపోస్టుగా మార్చడం, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపడం వంటి చర్యలను అమలు చేస్తున్నప్పటికీ, తలారివెట్టులో మాత్రం ఆ లక్ష్యాలు కాగితాలకే పరిమితమయ్యాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారుచెత్తను వర్గీకరించకుండా కలిపి వేయడం వల్ల చెత్త సంపద కేంద్రం అసలు ఉద్దేశమే దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన చెత్త వర్గీకరణ తడి, పొడి చెత్త వేరు చేయడం ఘన వ్యర్థాల నిర్వహణలో కీలకమని నిపుణులు పేర్కొంటున్నారు. చెత్త కేంద్రం చుట్టుపక్కల ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడంతో ఈగలు, దోమలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెత్త సంపద కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించడంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. చెత్త సంపద కేంద్రాలు సంపదను సృష్టించాలే గానీ, చెత్తకుప్పలుగా మారకూడదు అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఓటు హక్కు పరిరక్షణకు మసీదు కమిటీ చొరవ

### -ఎస్ఐఆర్‌పై మసీదు ఆవరణలో అవగాహన

### -ఓటరు కార్డుల పరిశీలనతో ప్రజలకు మార్గనిర్దేశం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ పట్టణంలోని మేళాపురం కౌసర్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మసీదు కమిటీ ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని మసీదు ఆవరణలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజల ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, దాని ప్రాముఖ్యతపై వివరించారు. ఈ సందర్భంగా యువకులు స్థానికుల వద్ద ఉన్న ఓటరు గుర్తింపు కార్డులను పరిశీలించి, వాటిలోని వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపులు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు చురుకుగా పాల్గొని తమ వివరాలను ధ్రువీకరించుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని యువత ప్రజలను కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటరు జాబితా సక్రమంగా ఉండటం ఎంతో అవసరమని వివరించారు. ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మసీదు కమిటీ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు. సామాజిక బాధ్యతతో యువత ముందుకు వచ్చి ప్రజలకు మార్గనిర్దేశం చేయడం ఆదర్శనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శ్రీనివాసులకి మాతృవియోగం

### నివాళులు అర్పించిన సిఐటియు, ప్రజాసంఘ నాయకులు.



ప్రజాభూమి ప్రతినిధి: తొట్టంబేడు
యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాసులు మాతృమూర్తి జి. కాలమ్మ (90) గుర్రపు నాయుడు కండ్రిగ గ్రామంలో సోమవారం రాత్రి మృతి చెందడం జరిగింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు గుర్రపు నాయుడు కండ్రిగ గ్రామానికి చేరుకొని కాలమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలపడంజరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పి. గురవయ్య, గురునాథం, వేణు, రాజా, రాధమ్మ, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరి వివరాలూ ఫార్మర్స్ పోర్టల్ లో నమోదు కావాలి



ఈనెల 11న కేంద్రం నుండి జిల్లాకు ప్రత్యేక యాప్

పోర్టల్‌లో పేరుంటేనే యూరియా పంపిణీ

చేపల చెరువులకు యూరియా ఇస్తే ఉపేక్షించేది లేదు

వ్యవసాయ అధికారులకు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశం

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రైతు పోర్టల్ (Farmers Registry Portal) లో జిల్లాలోని రైతులందరి వివరాలను సత్వరమే నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వ్యవసాయ అధికారులతో యూరియా పంపిణీ ఏర్పాట్లపై ఆయన ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడిన ముఖ్యమైన అంశాలు100 శాతం నమోదు లక్ష్యం: జిల్లాలో ప్రస్తుతం 75 శాతం రైతుల వివరాలు మాత్రమే పోర్టల్‌లో నమోదయ్యాయి. దీనిని యుద్ధప్రాతిపదికన నూటికి నూరు శాతం పూర్తి చేయాలి. పోర్టల్‌లో రైతుల పేర్లు ఉంటేనే యూరియా పంపిణీ వీలవుతుంది, లేనిపక్షంలో రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.జూన్ 11న ప్రత్యేక యాప్:ఈనెల 11వ తేదీన కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా కృష్ణా జిల్లాకు ఒక కొత్త యాప్ రాబోతుందని కలెక్టర్ తెలిపారు. దీని ద్వారానే రైతులకు యూరియా తదితర ఎరువులు సులభంగా అందుతాయని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించి, గ్రామ వ్యవసాయ సహాయకుల (VAAs) ద్వారా రైతుల వివరాలను ముమ్మరంగా నమోదు చేయించాలని స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీలో రైతులు ఏమాత్రం ఇబ్బంది పడినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు.చేపల చెరువులకు యూరియా నిషిద్ధం:చేపల చెరువుల వివరాలను కూడా సేకరించి అందుబాటులో ఉంచు కోవాలని కలెక్టర్ ఆదేశించారు. చేపల చెరువుల వాడకానికి ఎలాంటి యూరియా ఇవ్వరాదని... కేవలం వ్యవసాయ, ఉద్యాన పంటలకు మాత్రమే యూరియా పంపిణీ చేయాల్సి ఉంటుందని ఆయన కరాఖండిగా చెప్పారు. చాలాచోట్ల చేపల చెరువులు లేకపోయినప్పటికీ, నమోదు ప్రక్రియను ఆలస్యం చేయడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ టెలికాన్ఫరెన్స్ సమీక్షలో జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి మణి, సహాయ సంచాలకులు, మరియు వివిధ మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం



జనసేన నాయకులు లింగం నాగేశ్వరరావు

ప్రజా భూమి పెడన

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై పెడన జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగం నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు వారి కార్యాలయం నుంచి విడుదైన ఒక ప్రకటనలో లింగం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఘోర ప్రమాదంలో 8 మంది కార్మికులు మృతి చెందటం తనను కలచి వేసిందని , అంతులేని విషాదానికి గురిచేసిందని వాపోయారు.ఎన్నో ఆశల తో పనికి వెళ్ళిన కుటుంబ పెద్దలు తిరిగి రాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారని, హఠాత్తుగా చోటు చేసుకున్న ఈ దుర్ఘటనతో మృతుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయని లింగం నాగేశ్వరరావు వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి చేపట్టిన సహాయ చర్యలు పట్ల మరియు క్షతగాత్రులకు అందిస్తున్న వైద్య సహాయం పట్ల లింగం నాగేశ్వరరావు ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొమరవోలు డ్రైనేజీ పూడికతీత పనులు వేగవంతం చేయాలి



అధికారులను ఆదేశించిన కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

2013 తర్వాత ఇప్పుడే తొలిసారిగా పూడికతీత పనులు

పనులకు అడ్డంగా ఉన్న కరెంట్ స్తంభాలు...

ఫోన్‌లోనే విద్యుత్ అధికారులను ఆదేశించిన కలెక్టర్

రెండు వారాల్లో పనులు పూర్తి చేస్తామన్న డ్రైనేజీ శాఖ అధికారులు

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

గుడివాడ మండల పరిధిలోని కొమరవోలు డ్రైనేజీ పూడికతీత పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కొమరవోలు డ్రైనేజీ పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు.ముందుగా గుడివాడ ప్రధాన రహదారికి సమీపంలో చేపట్టిన పనులను పరిశీలించిన కలెక్టర్, పనులు పూర్తి కావడానికి ఇంకా ఎంత సమయం పడుతుందని అధికారులను ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ... రాబోయే రెండు వారాల్లో పనులన్నీ పూర్తి చేస్తామని కలెక్టర్‌కు వివరించారు.13 ఏళ్ల తర్వాత తొలిసారిగా పనులు:2013 సంవత్సరం తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు (దాదాపు 13 ఏళ్ల తర్వాత) కొమరవోలు డ్రైనేజీకి పూడికతీత పనులు చేపట్టడం ఇదే తొలిసారని అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.స్పాట్‌లోనే విద్యుత్ అధికారులకు కలెక్టర్ ఆదేశం:అనంతరం శేరిదింటకుర్రు సమీపంలో ప్రోక్లైన్ యంత్రాలతో కొనసాగుతున్న పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలించారు. అయితే, డ్రైనేజీ కట్ట లోపల దిగు వ భాగంలో విద్యుత్ స్తంభాలు ఉండటం వల్ల పూడికను తీసి కట్టపై వేయడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనివల్ల పనుల పురోగతి



మందగిస్తోందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.దీనిపై కలెక్టర్ తక్షణమే స్పందించారు. అక్కడికక్కడే విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, విద్యుత్ స్తంభాల లైన్‌ను కట్టపైకి మార్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకుని పూడికతీత కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసి రైతులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని స్పష్టం చేశారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో కలెక్టర్ వెంట డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్, ఇంజనీరింగ్ అధికారులు కుమార్, చిరంజీవి పాల్గొన్నారు.

## మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు: సానా సతీష్



విజయవాడ

ప్రజా భూమి ప్రతినిధి

సొంత తల్లి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి మహిళల గౌరవం గురించి మాట్లాడటం అత్యంత హాస్యాస్పదమని, ఆయనకు ఆ నైతిక హక్కు లేదని టీడీపీ రాజ్యసభ అభ్యర్థి సానా సతీష్ తీవ్రంగా విమర్శించారు.మంగళవారం విడుదల చేసిన వీడియో ప్రకటనలో ఆయన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తీరుపై మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 11 మందికి రాజ్యసభ సభ్యత్వాలు ఇచ్చినా, కనీసం ఒక్క మహిళకైనా అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు. మహిళల పట్ల నిజమైన గౌరవం ఉంటే అప్పుడే చూపించాల్సిందని అన్నారు.పదవులు పంచేటప్పుడు మహిళలను పట్టించుకోని జగన్, ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం మహిళల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు.

"అప్పుడు మహిళలు గుర్తుకు రాని జగన్‌కు, ఇప్పుడు మహిళా సాధికారత గురించి మాట్లాడే నైతికత ఎక్కడిది?" అని ప్రశ్నించారు.రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ ప్రకటించినప్పటి నుంచి జగన్ దిక్కుతోచని స్థితిలో ఉన్నారని సతీష్ పేర్కొన్నారు. మహిళా ఓటు బ్యాంకును ఆకట్టుకునేందుకు అబద్ధపు ప్రచారాలకు తెరలేపారని ఆరోపించారు.సొంత తల్లిని విశాఖలో రాజకీయంగా ఓడించడం, చెల్లిని రాజీనామా చేయించడం వంటి ఘటనలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కుటుంబ సభ్యులకే గౌరవం ఇవ్వలేని వ్యక్తి రాష్ట్ర మహిళల గురించి మాట్లాడటం ప్రజలను మభ్యపెట్టడమేనని విమర్శించారు.మహిళల సాధికారత, భద్రత, ఆర్థిక అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని సానా సతీష్ స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వానిది దుస్సంస్కారం..

### సీఎంకు తీరిక లేదు, లోకేష్‌కు అహంకారం

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదం యాజమాన్య నిర్లక్ష్యం, కాస్ట్ కటింగ్ వల్లే..

మృతుల కుటుంబాలను పరామర్శించకుండా విజయవాడలో సీఎం కాలయాపన

జగన్ వచ్చాడా అంటూ లోకేష్ వ్యంగ్య వ్యాఖ్యలు.. తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి పేర్ని నాని



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ దుర్ఘటన కేవలం ప్రమాదం కాదు.. అది ముమ్మాటికీ యాజమాన్య బాధ్యతారాహిత్యం, పర్యవేక్షణా లోపమేనని మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ మంత్రుల అహంకార పూరిత వైఖరిపై, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సత్యదూ రపు మాటలపై నిప్పులు చెరిగారు.1. కాస్ట్ కటింగ్ ప్రాణాలు తీసిందిసిబ్బంది కొరత: ప్రమాదం జరిగిన సెక్షన్‌లో 22 మంది పనిచేయాల్సి ఉండగా.. కేవలం 11 మందితోనే పనులు చేయించడం వల్లనే ఈ దారుణం జరిగింది. ఎంతో అనుభవం ఉన్న ఉద్యోగులను VRS (స్వచ్ఛంద పదవీ విరమణ) పేరిట ఇంటికి పంపించి, సాంకేతిక పరిజ్ఞానం, అనుభవం లేని వారితో విధులు నిర్వహించడమే ప్రమాదానికి ప్రధాన కారణం. కార్మికుల సంఖ్య తగ్గింపు గతంలో 3.2 మిలియన్ టన్నుల ఉత్పాదన సామర్థ్యం ఉన్నప్పుడు 18 వేల మంది కార్మికులు ఉండేవారని.. ఇప్పుడు 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యానికి పెరిగినా, కార్మికుల సంఖ్యను 8 వేలకు తగ్గించడం యాజమాన్యం చేసిన ఘోర తప్పిదం. లాభాల కోసం కాస్ట్ కటింగ్ చేస్తూ కార్మికుల పొట్టన పెట్టుకున్నారు.2. మంత్రులది చిల్లర మనస్తత్వం.. సీఎంకు తీరిక లేదుయావత్ కార్మిక లోకం శోకసముద్రంలో ఉంటే.. వారిని ఓదార్చాల్సిన రాష్ట్ర మంత్రులు అత్యంత సంస్కారహీనంగా, కర్కశంగా ప్రవర్తించారు. మంత్రుల తీరు పార్థివ దేహాల మీద చిల్లర ఏరుకునే విధంగా ఉంది. కేంద్ర మంత్రి ఘటనా స్థలానికి వస్తే.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాత్రం అక్కడికి వెళ్లేందుకు తీరిక లేదు. విజయవాడలో రివ్యూల పేరిట ఆయన కాలయాపన చేస్తున్నారు.నారా లోకేష్ అహంకారం బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన ఐటీ మంత్రి నారా లోకేష్ అహంకారంతో ప్రవర్తించారు. జగన్ వచ్చాడా? అంటూ ఆయన మాట్లాడిన వ్యంగ్య వ్యాఖ్యలు దుస్సంస్కారానికి నిదర్శనం. సీఎం చంద్రబాబు తన కొడుకుకు ఎక్కడ ఏ విధంగా మాట్లాడాలో అన్న సంస్కారాన్ని నేర్పాలి.3. పవన్ కళ్యాణ్ మాటలు సత్యదూరండిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైజాగ్ వెళ్లి సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ప్రైవేటీకరణను తానే అడ్డుకున్నట్లు తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు.అసలు నిజం ఇదీ: కేంద్ర ప్రభుత్వం దీపం పథకం కింద విశాఖ స్టీల్ ప్లాంట్‌ను 100% ప్రైవేటీకరణ చేయాలని చూస్తే.. అప్పటి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేశారు. వైఎస్ జగన్ చేసిన ఉధృత పోరాటం వల్లే ప్రైవేటీకరణ నిలిచిపోయిందనేది అక్షర సత్యం.కార్మిక సంఘాలు సహకరించలేదనే నెపంతో క్యాపిటల్ మైన్స్ కేటాయించలేదని పవన్ వ్యాఖ్యానించడం దుర్మార్గం. నాడూ నేడూ వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటుంది.పేర్ని నాని డిమాండ్లుఈ ప్రమాదంలో 8 మంది కార్మికులు మరణించడం, మరికొందరు క్షతగాత్రులు కావడం అత్యంత బాధాకరం. మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలి. గతంలో జగన్ ప్రభుత్వ హయాంలో ప్రమాద బాధితులకు అందించిన భారీ పరిహారం మాదిరిగానే.. ప్రస్తుత మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం మానవత్వాన్ని చాటుకోవాలి.

## ప్రజా ఉద్యమంగా యోగాంధ్ర..



- స్వర్ణాంధ్ర, ఆరోగ్యాంధ్ర దిశగా ముందడుగు వేద్దాం
- ప్రతిఒక్కరూ జీవనశైలిలో యోగాను భాగం చేసుకోవాలి
- పండగలా ఊరూవాడా యోగా శిక్షణ కార్యక్రమాలు
- జిల్లాలో అందుబాటులో 10 వేల మంది ట్రైనర్లు

- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

యోగాంధ్ర-2026లో భాగంగా ప్రజా ఉద్యమంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. స్వర్ణాంధ్ర, ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామని, ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. విజయవాడ అర్బన్ పరిధిలో బీఆర్‌టీఎస్ రోడ్డులో మంగళవారం ఉదయం యోగా అభ్యసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. వివిధ శాఖల అధికారులు, ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి దిశానిర్దేశం, స్ఫూర్తిపథంతో జిల్లాలో ఊరూవాడా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బీఆర్‌టీఎస్ రోడ్డు, బెరం పార్కు తదితర ప్రాంతాలతో పాటు ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, ఆలయాలు, పార్కులు, ప్రభుత్వ కార్యాలయాలు ఇలా ప్రతిచోటా యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరినీ ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర, ఆరోగ్యాంధ్ర నిర్మాణం లక్ష్యంగా రాష్ట్రమంతటా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.

ఆయుష్, వైద్య ఆరోగ్యం, పురపాలక, రెవెన్యూ, పంచాయతీరాజ్, యువజన సంక్షేమం, విద్య ఇలా వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయని.. వీటిలో సమాజంలోని ప్రతిఒక్కరినీ భాగస్వా ములను చేయాలనే ఉద్దేశంతో రోజుకో థీమ్‌తో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే పోలీస్ థీమ్ యోగా జరిగిందని తెలిపారు. జిల్లాలో దాదాపు పదివేల మంది యోగా ట్రైనర్లు ఉన్నారని.. వీరి శిక్షణ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోజూ 45 నిమిషాలు యోగాను అభ్యసిస్తే జీవనశైలి వ్యాధుల నుంచి దూరంగా ఉండొచ్చని.. 60 నుండి 70 శాతం వరకు ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. ప్రతి కుటుంబంలో అందరూ యో గాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగాభ్యాసం ద్వారా ఒత్తిడి తగ్గ డంతో పాటు ఏకాగ్రత, శక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్నప్రియదర్శిని, యువజన సంక్షేమ అధికారి డా. కొల్లేటి రమేష్, డీఎంహెచ్‌వో డా. జె.ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

వై జె ఆర్ డి ఎం ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో వరల్డ్ ఓషన్ డే వేడుకలు

పరిసర్ సంవాద్ ఇండియా ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన సదస్సు

ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాతీయ ప్రతినిధులు రెహమాన్, తల్హా బేగ్



మచిలీపట్నం/ రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక వై జె ఆర్ డి ఎం ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో వరల్డ్ ఓషన్ డే (ప్రపంచ మహాసముద్రాల దినోత్సవం) పురస్కరించుకొని పరిసర్ సంవాద్ ఇండియా ఆంధ్రప్రదేశ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల అవగాహన - సామాజిక స్పృహ అనే అంశంపై జరిగిన ఈ సదస్సుకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిసర్ సంవాద్ ఇండియా జాతీయ డిజిటల్ మీడియా ప్రతినిధులు మొహమ్మద్ ఉబెదుర్ రెహమాన్, సహేబ్ తల్హా బేగ్ మొహమ్మద్ హాజరయ్యారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి మొహమ్మద్ ఉబెదుర్ రెహమాన్సదస్సులో ముఖ్య అతిథి మొహమ్మద్ ఉబెదుర్ రెహమాన్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ మార్పులకు అనుగుణంగా మనం పర్యావరణాన్ని సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భూతాపాన్ని తగ్గించడంలో మొక్కల పాత్ర కీలకమని, ప్రతి విద్యార్థి బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాలు కోతకు గురికాకుండా ఉండేందుకు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, తీరప్రాంత పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు.పరిసరాల శుభ్రత ఒక సామాజిక బాధ్యత: తల్హా బేగ్మరొక అతిథి సహేబ్ తల్హా బేగ్ మొహమ్మద్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కేవలం వ్యక్తిగత విషయమే కాదు, అదొక సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఈ బాధ్యతకు కట్టుబడి ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన వాతావరణం సాధ్యమవుతుందని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఘనంగా నిర్వహణ..ఈ అవగాహన సదస్సులో కళాశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు వీరమాచినేని కిరణ్, ప్రిన్సిపల్ డా.టి. రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.బి. నాగజ్యోతి, హ్యుమానిటీస్ అండ్ సైన్స్ విభాగాధిపతి డా.అబ్దుల్ నబి పాల్గొన్నారు. వారు మాట్లా డుతూ విద్యార్థి దశ నుంచే ఇలాంటి సామాజిక స్పృహ కలిగి ఉండటం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిన బూనారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమరం భీమ్

## పోలవరం శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమరం భీమని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు.టి.నర్సాపురం మండలం ఎపిగుంట పంచాయతీ రామమ్మగూడెం గ్రామంలో ఆదివాసి నాయకులు కొమరం భీమ్ మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్ర హాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని కొమ రం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు ఆదివాసి నాయకులు సంప్రదాయ థింసా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం విగ్రహా లకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ఆదివాసుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడు కొమరం భీమ్ అని, జల్-జంగల్-జమీన్ నినాదంతో గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి కోసం చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని కొనియాడారు. యువత కొమరం భీమ్, అంబేద్కర్ ఆశయా లను ఆదర్శంగా తీసుకుని విద్య, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, విద్యా మరియు ఉపాధి అవకాశాల పెంపు కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని



తెలిపారు. పోలవరం నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధికి నిరంత రం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరుగుల శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఎస్టీ కమిషన్ నెంబర్ కాకి లక్ష్మి, సభాధ్యక్షులు కోసం అంజిబాబు,ఏఎంసీ చైర్మన్ పొట్ట రామారావు, మాజీ జెడ్పిటిసి నల్లూరి వెంకట చలపతిరావు, ఏఎంసీ డైరెక్టర్లు జట్ల సత్యనారాయణ, తొమ్మిదేళ్ల శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్, కూటమి నాయకులు పిన్నమనేని మధు, జీవరపు శ్రీరామ్మూర్తి, కాల్నీడి రాంబాబు, శ్రీనివాస్, చింతలపూడి నవీన్, తోట సత్యనారాయణ, పింగుల మధు, ఆదివాసి జేఏసీ వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాస్, ఆదివాసి సంఘం సలహాదారులు కొవ్వాసు శ్రీనివాస్, సోదెం ముక్కయ్య, తదితర కూటమి నాయకులు, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణుల ఆరోగ్య పరిరక్షణకు పోషకాహారమే కీలకం



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

పీఎంఎస్ కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న మాతృ పథకానికి నూజివీడు ప్రాజెక్టు ఎంపిక కావడంతో ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక అవ గాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక ప్రమాద గర్భధారణ (హై రిస్క్)లో ఉన్న గర్భిణులకు సమతుల్య పోషకా హారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, రక్తహీనత ను నివారించేందుకు అవసరమైన మందులు వాడటం, పరిశుభ్రత పాటించడం వంటి అం శాలపై వైద్యులు వివరించారు. గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యం బాగుంటే శిశువు ఆరోగ్యంగా జన్మిస్తాడని, పోషకాహార లోపం తల్లి, బిడ్డ ఇద్దరిపైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జ్ఞాన సందీప్, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారి డాక్టర్ మంజులాదేవి, డాక్టర్ టీనా, గుర్రం రాగమయి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వేలో తప్పులను సరి చేసుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

రాష్ట్ర భూ పరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి మంగళవారం నూజివీడు మండ లం పల్లెర్లమూడి గ్రామంలో రీ సర్వే, పట్టా దార్ పాస్ పుస్తకాల పంపిణీని పరిశీలించారు. సర్వే సిబ్బంది క్షేత్రస్థాయిలో రీ సర్వే చేస్తున్న విధానం ను పరిశీలించి, అక్కడ రైతు రామ కృష్ణ ని కలిసి మీ గ్రామంలో రీ సర్వే పనులు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నించారు. వారి సమస్యలు ఏమైనా ఉంటె తెలియజేయాలని కోరగా, ఎటువంటి సమస్యలు లేవని తెలియ జేసారు. రాజముద్రతో ముద్రించి అందించిన పట్టాదార్ పాస్ పుస్తకంలో భూ యజమాని పేరు, సర్వే నెంబర్, విస్తీర్ణం, తదితర వివరా



లు సక్రమంగా ఉన్నదీ, లేనిదీ రైతులు పరిశీ లించుకోవాలన్నారు. వివరాలలో ఏదైనా పొరపాటు ఉంటె వెంటనే రెవిన్యూ సిబ్బందికి అందించి, పొరపాటుగా ముద్రించిన వివరాల ను తెలిజేసినట్లైతే, రెవిన్యూ సిబ్బంది రికార్డులు మరోసారి పరిశీలించి, పొరపాటుకు ముద్రించి నట్లు గుర్తించినట్లైతే వాటిని వెంటనే మార్పు చేసి ఇస్తారన్నారు. భూ రికార్డుల స్వచ్ఛీకరణ కు రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రైతులందరూ ఈ కార్యక్రమా న్ని సద్వినియోగం చేసుకుని పొరపాట్లు లేని పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందాలని విజ్ఞప్తి చేశారు. అన్నవరం స్వర్ణ గ్రామ సచివాలయం లో రీ సర్వే వివరాలు ఆన్లైన్ లో నమోదు, ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకుని, ఆన్లైన్ లో పరిశీలించా రు.అనంతరం నూజివీడు మండలం అన్నవ రం చేరుకొని సర్వే సిబ్బంది క్షేత్రస్థాయిలో రీ సర్వే చేస్తున్న విధానం ను పరిశీలించి, అక్కడ రైతులతో జయలక్ష్మి మాట్లాడారు. సిసిఎల్ఏ జయలక్ష్మి వెంట జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్, తహసీల్దార్ , ప్రభృతులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో పర్యటించిన విఆర్ పురం మండల టీడీపీ బృందం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

మండలంలోని బూరుగువాడ బొడ్డు గుంపు, రామాపురం గ్రామాలలో మంగళవారం మం డల టీడీపీ నాయకులు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగు దేశం పార్టీ బృందం గిరిజనుల సమస్యలను తెలుసుకొని, రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కి ఫోను ద్వారా వారి స్థితిగతులను వివరించారు. సాను కూలంగా స్పందించిన ఎమ్మెల్యే బృందానికి ఇంత మారుమూల గ్రామంలో ఉన్నటువంటి గిరిజనులు వారి సమస్యలను తెలుసుకున్నం దుకు అభినందనలు తెలిపారు. ఆ గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించాలని వారికి





మెరుగైన సౌకర్యాల కల్పనకై మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ సంద ర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ మా ది మంచి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కు తోడుగా ఉండేది ఒక్క తెలుగుదేశం పార్టీ ఏనని, కౌంటర్లు ఇవ్వడం మా పని కాదు అభివృద్ధి చేసి చూపించడమే మా విధానమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, యూనిట్ ఇంచార్జ్ బీరక సూర్య ప్రకాష్ రావు, బింగి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలకు నిరసన

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాకంటక విధానా లపై రాష్ట్ర వామపక్షాల పిలుపులో భాగంగా విఆర్పురంలో సీపీఎం శ్రేణులు కదం తొక్కా యి. పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలకు నిరసనగా మంగళవారం రేకపల్లి జంక్షన్ లోని అమ రవీరుల స్తూపం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ఉధృత రాస్తారోకో తో పాటు నిరసన ప్రద ర్శన చేపట్టారు. సామాన్యుడి నడ్డి విరుస్తూ తాజాగా వంట గ్యాస్‌పై పెంచిన రూ.29 ధరను తక్షణం రద్దు చేయాలని, కృష్ణా-గోదా వరి బేసిన్‌లో లభ్యమవుతున్న సహజ వనరుల్లో ఆంధ్రప్రదేశ్‌కు 50 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నినదించారు. ఈ సందర్భం గా సీపీఎం కార్యకర్తలు భుజాలపై గ్యాస్ బండ లు మోస్తూ, తాడుతో ఆటోలను లాగుతూ ప్రభుత్వాల దోపిడీని ఎండగట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యద ర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు మాట్లాడు తూ మోడీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. దేశంలో



సామాన్య ప్రజలపై ఎడాపెడా ధరల భారం మోపడం అత్యంత దుర్మార్గమన్నారు. అంత ర్జాతీయంగా ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధాన్ని సాకుగా చూపిస్తూ ఇప్పటికే చమురు ధరలను ఆకాశానికి చేర్చారని, గతంలో ఎన్నడూ లేని విధంగా లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఏకంగా రూ.8 పెంచి ప్రజల రక్తాన్ని తాగుతున్నారని మండిపడ్డారు.

కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను ఏకంగా రూ.1300 పెంచేసి వ్యాపారా లను దెబ్బతీశారని, ఇప్పుడు ఇళ్లల్లో వాడే ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ.29 బాదడం పాలకు ల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. "పేదవాడు వాడే గ్యాస్ ధరలు పెంచుతూ, ధనవంతులు, కార్పొరేట్లు ప్రయాణించే విమా న ఇంధనం ధరలను తగ్గించడం ఏ రకమైన న్యాయం?" అని ఆయన ప్రశ్నించారు. విమా నయాన సంస్థలకు సబ్సిడీల రూపంలో మోడీ ప్రభుత్వం రూ.10,000 కోట్లు ధారాదత్తం చేసిందని లెక్కలతో సహా ఎండగట్టారు. మోడీ 'జీడీపీ' అంటే.. గ్యాస్, డీజిల్, పెట్రోల్ పెంపే! అధికారంలోకి వస్తే 'జీడీపీ') పెంచుతామని నాడు ప్రగల్భాలు పలికిన మోడీ నేడు జీడీపీ అంటే "గ్యాస్, డీజిల్, పెట్రోల్" ధరలను పెంచడమేనని నిరూపించా రని సున్నం రాజులు ఎద్దేవా చేశారు. ప్రజల కు మాత్రం "విదేశీ ప్రయాణాలు మానేయండి ప్రజా రవాణాను వాడండి" అని సుద్దులు చెప్పే మోడీ, చంద్రబాబులు మాత్రం విదేశీ పర్యటనలకు, ప్రచారాలకు చార్టర్డ్ ఫ్లైట్లు, హెలికాప్టర్లు వాడుతూ విలాసాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బయటకు మాత్రం సైకిళ్లు తొక్కుతూ ప్రజలను మోసం చేయడానికి ప్రచా రార్భాటాలు చేస్తున్నారని మండిపడ్డారు. మన రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో లభ్యమవుతున్న అమూల్యమైన గ్యాస్ నిక్షేపాలను రిలయన్స్ కంపెనీ ఇక్కడి ప్రజలకు కాకుండా, గుజరాత్, మహారాష్ట్రలకు తరలించుకుపోతుంటే రాష్ట్ర పాలకులు చేష్టలు డిగి చూస్తున్నారని విమర్శించారు. మన గ్యాస్‌పై రాష్ట్రానికి 50 శాతం వాటా దక్కే వరకు లడాయి ఆపేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలొ సీపీఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు సత్తిబాబు, కారం సుందర య్య, వడ్లది రమేష్, ఎంపీటీ పూనం ప్రదీప్ కుమార్, మండల నాయకులు తుర్రం సిరపు తాతబాబు, గుండె పొడి లక్ష్మణరావు, ఆత్మకూ ర్ కాంతారావు, సార పాండు, కార్యకర్తలుతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు, సామాన్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూ రికార్డుల శాస్త్రీయ ఆధునికీకరణకు రీ-సర్వేను వేగవంతం చేయండి

## కలెక్టర్:ఆర్. మహేష్ కుమార్.

ప్రజభూమి ప్రతినిధి-అమలాపురం

జిల్లాలో భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతుల్లో అమలు చేయాలని కోన సీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, భూ పరి పాలన ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూము లు, రీ-సర్వే పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, అటవీ భూములు, గృహవసతి తదితర అంశా ల పురోగతిపై ఉన్నతాధికారులు జిల్లాల వారీగా కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రెవె న్యూ, సర్వే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రైతుల భాగస్వామ్యానికి పెద్దపీట వే స్తూ, వారి సమక్షంలో వారి ఆమోదంతోనే భూ సరిహద్దులను నిర్ధారించాలన్నారు.సర్వే ప్రక్రియలో ప్రతి అడుగులోనూ రైతుల ప్రమే యం తప్పనిసరన్నారు.ఆధునిక సాంకేతికత వినియోగంతో భూ సరిహద్దులు పక్కాగా ఉండేలా అత్యాధునిక రోవర్లను వినియోగించా లన్నారు. రికార్డుల భద్రత కోసం బ్లాక్ చెయిన్ టెక్నాలజీని, భూ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు పాస్ పుస్తకాలపై డైనమిక్ క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రానున్న జనవరి నాటికి జిల్లాలో రీ-సర్వే ప్రక్రియను సంపూర్ణంగా ముగించి, రైతులకు సురక్షితమైన కొత్త పాస్ పుస్తకాలను అందించాలన్నారు.ప్రస్తుత నెలలో



8 గ్రామాలు, వచ్చే నెల నాటికి 18 గ్రామాల రీ-సర్వే డేటాను సిద్ధం చేసి సమర్పించాల న్నారు. రెవెన్యూ అధికారులు ప్రతి రోజూ కనీసం రెండు గంటల సమయాన్ని రీ-సర్వే పనుల పర్యవేక్షణకు కేటాయించాలన్నారు. రాజోలు, ముమ్మిడివరం, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. సర్వే ప్రక్రియ చివ రి దశకు చేరుకున్న తరుణంలో, జిల్లా జాయిం ట్ కలెక్టర్ ప్రతి గ్రామానికి సంబంధించిన సర్వే డేటాను నిశితంగా పరిశీలించి ఉంటుందన్నారు. భూములకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వాటిని గ్రామ సభల ద్వారా తక్షణమే పరిష్కరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. మ్యాప్‌లలో విస్తీర్ణ లోపాలు, సరి చేసే పూర్తి బాధ్యత గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ అధికారులదేనన్నారు. రైతుల నుంచి ఇ-కేవైసీ ప్రక్రియ ద్వారా తుది ఆమోదం తీసుకున్న తర్వాతే, భూ హక్కుల తుది రికార్డును జిల్లా గెజిట్‌లో అధికారికంగా ప్రచురించి, గ్రామ సభల ద్వారా పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి, డిఆర్ఓ వి .సుబ్బారావు, ఆర్డీవోలు జి .మమ్మీ, జీ.వి.వి సత్యనారాయణ, ఏ.సరళావతి జిల్లా అటవీ శాఖ అధికారి ఎం. వి.ప్రసాద రావు, సర్వేన ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. కే.ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## "కోట" మండలంలో మోటారు వైర్లు దొంగతనాలు జోరందుకున్నాయి

### -వేసవిలో పశువులకు నీటి ఎద్దడి ఏర్పడుతుంది





ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

కామవరపుకోట పరిసర ప్రాంతాలలో జోరుగా మోటార్ కేబుల్ వైర్లు దొంగతనం సోమవారం రాత్రి కొత్తూరు పరిసర ప్రాంతాలలో పలువురు పొలాలలో బోరు మోటర్ కేబుల్ వైర్లు దొంగ లించి వెళ్ళినట్లు రైతులు తెలిపారు. సుమారు రెండు లక్షల రూపాయలు పైగా నష్టం ఉంటుం దని పేర్కొన్నారు.సోమవారం అంకాలంపాడు పరిసర ప్రాంతాల్లో కూడా ఇలాగే మోటారు బోరు కేబుల్ వైర్లు దొంగిలించినట్లు తెలిపారు. వేసవికాలంలో మోటార్ వైర్లు దొంగతనం జరగడంతో పశువులకు నీటి ఎద్దులు ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు. గతంలో కూడా రావికం పాడు, తాడిచర్ల, వెంకటాపురం పరిసర ప్రాంతాలలో మోటార్ వైర్లు దొంగతనాలు విపరీతంగా జరిగాయి. గతంలో జరిగిన దొంగతనాలలో అశ్వరావుపేట, సత్తుపల్లి ప్రాంతాల నుండి వచ్చిన దొంగతనాలకు పాల్పడినట్లు నాడు కేసు నమోదు చేశారు. తిరిగి ఈ వేసకాలంలో దొంగత నాలు జరగడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మరి కొంతమంది వరినాడు మడులు పోసుకునే పరిస్థితి నెలకొంది. ఎప్పటికీ కొంతమంది ఓరి నారిమడులు పోసుకొని సిద్ధంగా ఉన్న ఈ నేపథ్యంలో దొంగతనాలు ఊపింది కావటంతో రైతులు బేజారు ఎత్తుతున్నారు. గతం లో దొంగతనాలు పైన రైతులు రాత్రి వేళలో కాపుల కాశి దొంగలను పట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. ఏది ఏమైనా పోలీసు యంత్రాంగం దృష్టి పెట్టి దొంగతనాలను అరికట్టాలని ఈ ప్రాంతపు వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## మహిళల సజీవ దహనం విషయంలో సమగ్ర విచారణ చేపట్టాలి! : జనసేన



ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

వేలేరుపాడులో ఇద్దరు వృద్ధ మహిళల సజీవ దహన సంఘటన పై సమగ్ర విచారణ చేపట్టాల ని జనసేన నియోజకవర్గ స్థాయిలో జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందించారు. వేలేరుపాడు మం డల కేంద్రంలో సంత బజార్ సెంటర్లో వద్ద 10 రోజుల క్రితం అర్ధరాత్రి సమయంలో వల గాని సావిత్రి, సిగ పుల్లమ్మ అనే ఇద్దరు వృద్ధ మహిళలు నిద్రిస్తున్న సమయములో సజీవ దహ నం అయ్యినారు.వీరి సజీవ దహనాలపై అనుమానాలు ఉన్నట్లు పోలవరం నియోజకవర్గం ఏడు మండలల జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఏలూరు ఎస్పీ కి మంగళవారం ధరఖాస్తు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వలగాని సావిత్రికి పోలవరం ప్రాజెక్ట్ క్రింద ముంపుకు గురి అవుతున్న ఆమెకు ఇంత వరకు రాలేదు. కావున ఆమె కుటుంబ సభ్యులకు ప్యాకేజి ఇప్పిం చాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ స్టేట్ డైరెక్టర్ పాదం కృష్ణ మరియు ఏడు మండలల అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ, ములి శెట్టి యుగంధర్, పసుపులేటి రాము, తోట రవి, చిన్ని, శ్రీనివాస్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మలేరియా రహిత గ్రామాలే లక్ష్యం

### జాతీయ మలేరియా అవగాహన మాసోత్సవంలో భాగంగా వైద్య సిబ్బంది ర్యాలీ, ప్రజల్లో చైతన్యం

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

మలేరియా వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు దోమల వ్యాప్తిని అరికట్టే చర్యలు చేపట్టాలని వైద్యులు సూచించారు. జ్వరం, వణుకు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. జూన్ నెల పొడవునా నిర్వహి స్తున్న మలేరి యా అవగాహన మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఈదర, ఆగిరిపల్లి, సగ్గూరు ప్రాథమి



క ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కె. జ్ఞాన సందీప్, డాక్టర్ టీనా, డాక్టర్ మంజులాదేవి నాయకత్వం వహించారు. ర్యాలీ ద్వారా మలేరియా నివారణ చర్య లు, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమతెరల వినియో గం, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య సిబ్బంది, సహాయక నర్సు మిడ్‌వైఫ్‌లు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాసనాలతో ఆరోగ్యం - యోగాంధ్ర పోటీలతో ప్రతిభకు ప్రోత్సాహం

### మండల స్థాయి పోటీలు ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లి మండలంలోని గ్రామ స్థాయి యోగా పోటీలను మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ పోటీ లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి అబ్దుల్ సలాం, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధి కారి ఆనంద్‌బాబు సందర్శించి పాల్గొన్న



విద్యార్థులకు, యోగా గురువులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ సలాం మాట్లాడుతూ యోగాసనాలు శారీరక, మానసిక ఆరో గ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, నిత్యం యోగా చేయడం ద్వారా ఏకాగ్రత పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. యోగాభ్యాసం ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడుతుందని పేర్కొన్నారు. మండల స్థాయి యోగా పోటీలు ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యోగా గురువులు టీవీ కుమార్, సాంబశివరావు, జ్యోతికుమారి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 14
బుధవారం 10, జూన్ 2026

# రామచంద్రపురం రైతు బజార్‌లో దళారుల దోపిడీ

- రేట్లతో ఉండాల్సిన ధరల పట్టిక ఖాళీ దర్శనం.
- ప్రభుత్వ నిబంధనకు తూట్లు.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

సామాన్య ప్రజలను దళారులు దోచుకోకుండా కూరగాయలు ధరలు ఒక నిర్ణీత ధర ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం పకడ్బందీగా "రైతు బజార్" అనే పేరుతో కూరగాయలు మార్కెట్లను రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టింది . రామచంద్రపురం పట్టణంలో కూడా ఒక రైతు బజార్ ఇట వల నూతనంగా ఏర్పాటు చేయటం సుభపరినామమే అని ప్రజలు భావించినప్పటికీ ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి సామాన్యుల జేబులకు చిల్లులు పెడుతూ దళారులు రాజ్యమేలుతున్న సంఘటన రామచంద్రపురం రైతు బజార్లో చోటు చేసుకుంటుంది. దీంతో గత నాలుగు రోజుల నుండి అబ్జర్వ్ చేస్తూ రైతు బజార్లో కూరగాయ ధరల పట్టిక ఉన్నప్పటికీ దానిపై రేట్లు ప్రకటించకుండా ఇష్టం వచ్చిన రేట్ల తో అమ్ముతూ



సామాన్లు దోచుకుంటున్న సందర్భాన్ని గమనించినట్లు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ మేడిశెట్టి ఇశ్రాయేల్ ఆరోపించారు. రామచంద్రపురం స్థానిక రైతు బజార్‌లో కాయగూరల ధరల పట్టిక (ప్రైస్ బోర్డు) కూరగాయల ధరలు ప్రకటించకపోవడం ఖాళీగా దర్శనమిస్తుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు .అధికారులు ప్రతిరోజూ నిర్ణయించిన కూరగాయల ధరలను బోర్డుపై రాయకపోవడం వల్ల, ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని దళారులు



సామాన్యులను నిలువునా దోచుకుంటున్నారని, నిజమైన రైతులకు బదులుగా దళారులు , వ్యాపారులు రైతుల ముసుగులో రైతు బజార్ లోకి ప్రవేశించారని ధరల పట్టికలో రేట్లు లేకపోవడంతో, వీరు ఇష్టానుసారంగా ధరలు పెంచి వినియోగదారుల వద్ద నుంచి అధిక మొత్తంలో డబ్బులు కాజేస్తున్నారని, ప్రశ్నించే వారు లేకపోవడంతో సామాన్యులు వారు అడిగినంత చెల్లించుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని ఇజ్రాయిల్ ధ్వజమెత్తారు.రైతు బజార్ల ముఖ్య ఉద్దేశం దళారీ వ్యవస్థను నిర్మూలించి, రైతులకు మరియు వినియోగదారులకు నేరుగా మేలు చేకూర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కానీ ఇక్కడ పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా తయారై దళారులకు అడ్డాగా మారుతోందని అన్నారు. ధరల పట్టికల నిర్వహణ సంబంధిత ఎస్టేట్ ఆఫీసర్ మరియు మార్కెటింగ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, ప్రతిరోజూ ఉదయాన్నే కాయగూరల ధరలను పట్టికలో స్పష్టంగా రాయించాలని, రైతుల ముసుగులో కూరగాయలు విక్రయిస్తూ, ప్రజలను మోసం చేస్తున్న దళారులను వెంటనే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోని వారి గుర్తింపు కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ప్రతిరోజూ రైతు బజార్‌ను తనిఖీ చేసి, నిర్ణీత ధరలకే కూరగాయలు విక్రయించేలా పర్యవేక్షణ పెంచాలని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రామచంద్రపురం రైతు బజార్‌లో జరుగుతున్న ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, సామాన్య ప్రజలకు మరియు నిజమైన రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ఈ సందర్భంగా అధికారులను ఆయన కోరారు.

## బదిలీపై వెళుతున్న పంచాయతీ కార్యదర్శి సాయిరాం రెడ్డికి ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ర్యాలి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా సేవలందించిన సాయిరాం రెడ్డి గ్రేడ్–2 కార్యదర్శిగా పదోన్నతి పొంది పిఠాపురం నియోజకవర్గానికి బదిలీ కావడంతో స్థానిక సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది సంయుక్తంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాయిరాం రెడ్డి విధి నిర్వహణలో నిబద్ధత, ప్రజల సమస్యల పట్ల చూపిన స్పందన ఆదర్శప్రాయమని కొనియాడారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేసేవారని, ప్రజలు, సిబ్బందితో సత్సంబంధాలు కొనసాగించారని పేర్కొన్నారు. ఆయన పదోన్నతి సాధించడం ఆనందకర విషయమని, కొత్త బాధ్యతల్లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన సాయిరాం రెడ్డి ర్యాలి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అందించిన సహకారాన్ని గుర్తు చేసుకుంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన సేవా కాలంలో అందరి సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయగలిగానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పెండెం వెంకన్న, పాలింగి రవిచంద్ర, గార్లపాటి గోపాలకృష్ణమూర్తి, బండెల గురవయ్య, మాజీ సర్పంచ్ కొడమంచిలి లక్ష్మి, పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి: సి.పి.ఐ డిమాండ్




ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మరియు అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో జిన్నగట్టు గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ మాట్లాడుతూ పెరిగిన ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు, రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఎరువుల ధరలు పెరగడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీజిల్, పెట్రోల్ రేట్ల పెంపుతో నిత్యావసర సరుకుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయని ఆరోపించారు.కేంద్రం వెంటనే ధరలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలి. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులు , మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు సీపీఐ సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ, మాజీ సర్పంచ్ భద్రమ్మ, సున్నం శ్రీను, గడ్డం వెంకటేశ్వర్లు, రవి, లక్ష్మి, అన్నపూర్ణ, సింగరాజు, చిన్నక్క, వీరమ్మ, కాంతమ్మ,రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సోములగూడెం యువతకి వాలీబాల్ కిట్లు అందజేసిన వై.యస్.ఆర్.సి.పి మండల సెక్రటరీ



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

మండలంలోని సోములగూడెం గ్రామ యువతకి వాలీబాల్ కిట్లును వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మండల సెక్రటరీ ఆసు లక్ష్మణరావు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆటలు ఆడటం వలన మానసిక స్థితి మెరుగుపడుతుందని, ఉత్సహం కలుగుతుందని, ఒత్తిల్ల నుండి కొంత ఉపశమనం, శరీరక ఆనందం కలుగుతుందని జీవితంలో గెలవాలి అంటే పట్టుదల ముఖ్యం అని ఆయన యువతకి సవివరంగా చెప్పారు. అలానే యువత పెడదారిన పడకుండా చెడుమార్గాలను విడిచి పెట్టి మంచి మార్గం వైపు ప్రయాణం చెయ్యాలని, తల్లితండ్రులు చెప్పే విషయాలు గురుతు చేసుకుంటూ, వారిని గౌరవిస్తూ ఇంట్లో అందుబాటులో ఉంటు, మీకు నచ్చిన వృత్తిలో రానిస్తూ సమాజంలో మంచి పేరు ప్రఖ్యతలు తెచ్చుకోవాలి అని ఆయన వారిని కోరారు. ఈ కార్యక్రములో గ్రామ యువకులు ఆసు రాంబాబు, నారకొండ రాజకుమార్, ఆసు రాకేష్, మడివి శ్రీకాంత్, నారకొండ గణేష్, సోడే తమ్మయ్య, గోల్కొండ సాగర్, సరియం పవన్, ఆసు రాజు, సోడే దూలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యదర్శిగా అవార్డు అందుకున్న నవీన



ప్రజాభూమి ప్రతినిధి–తాడిపూడి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ద్వారా శానిటేషన్ అండ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పంచాయతీ కార్యదర్శులకు జిల్లాల వారీగా అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుంది .దీనిలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలోని 5 గ్రామ పంచాయతీలను ఉత్తమ పంచాయతీలుగా అధికారులు ఎంపిక చేశారు. ఎంపిక చేసిన పంచాయతీలో తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామం ఉండటం గమనార్హం. ఈ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు తాడిపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి తానేటి నవీన మంగళవారం పి.ఆర్ ఎ ఆర్డి అడిషనల్ కమిషనర్ సుధాకర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి నవీన మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత పారిశుద్ధ్యంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తానన్నారు. అవార్డు అందుకున్న నవీన ను ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తోటి పంచాయతీ కార్యదర్శులు మరియు తాడిపూడి గ్రామ నాయకులు ప్రజలు అభినందించారు.

## ఓటర్ల జాబితా సవరణలో ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలి

- అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్–ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తపేటలోని కాపు కళ్యాణ మండపంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లకు నిర్వహించిన అవగాహన



సమావేశంలో ఆయన పాల్గొని మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రతి కార్యకర్త పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బూత్ కమిటీ ఇన్‌చార్జులు, బీఎల్ఏలు తమ పరిధిలోని ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఓటరు నుంచి ఫారం–2ను సక్రమంగా పూర్తి చేయించి సమర్పించేలా చూడాలని, పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు అనవసరంగా తొలగించబడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా అందరూ బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైందని, ప్రజాస్వామ్య బలోపేతానికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జులు, కో–ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, యూనిట్ కో–ఇన్‌చార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రాయనపేటలో కిశోర వికాసం అవగాహన కల్పించిన అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

మండల పరిధిలోని రాయనపేట గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిశోర వికాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐ.సి.డి.యస్ సూపర్వైజర్ రాధమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కౌమార దశలోని బాలబాలికల్లో వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యంపై అవగాహన, జీవన నైపుణ్యాలు పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాల నివారణ, గుడ్ టచ్–బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. బాలలకు కెరీర్ గైడెన్స్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు సునీత , రమణ , నాగలక్ష్మి , మహిళలు , విధ్యార్థులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోలేటి

### పలువురు అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రాపురం

భారతీయ జనతా యువ మోర్చా డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామచంద్రాపురానికి చెందిన యువ నాయకులు, సామాజిక కార్యకర్త తోలేటి సూర్య గంగాధర్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి యువ మోర్చా ఉన్నతాధికార యంత్రాంగం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. గత కొంతకాలంగా పార్టీ బలోపేతానికి, యువతను రాజకీయాల వైపు నడిపించడంలో ఆయన చేసిన విశేష



సేవలను గుర్తించి ఆపార్టీ అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి తోలేటి సూర్య గంగాధర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన బిజెపి , యువ మోర్చా రాష్ట్ర, జిల్లా నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో యువమోర్చాను మరింత బలోపేతం చేయడానికి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అంకితభావంతో పనిచేస్తానని ఈసందర్భంగా. సూర్య గంగాధర్ పేర్కొన్నారు. ఈయన నియామకం పట్ల రామచంద్రపురం నియోజకవర్గ బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేసారు.

## పోలిశెట్టి మెమోరియల్ ట్రస్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలు రొట్టెలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో గల ఏరియా హాస్పిటల్ లో శ్రీపోలిశెట్టి లక్ష్మి సుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు,జనసేనపార్టీ ఇంచార్జ్ శ్రీపోలిశెట్టి చంద్రశేఖర్ నేతృత్వంలో,ప్రముఖ న్యాయవాది పోలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోగులకు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. ప్రతి నెల 9వ తారీఖున విధిగా చేపడుతున్న కార్యక్రమం మంగళవారం పలువురు జనసైనికులతో ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన నాయకులు గొల్లపల్లి కృష్ణ ,కొండ్రెడ్డి శ్రీనివాస్ ,నంబుల నాగేశ్వరరావు , పోలిశెట్టి పెద బాబు ,వడ్డి సత్యనారాయణ పర్యవేక్షణలో, ఇచ్చేపాలు, రొట్టెలు, యధావిధిగా గర్భిణీస్త్రీలకు, బాలింతలు తోపాటు ఇతర రోగులకు, అందజేశారు.

## ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలి

- అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు.
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్–ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రతి నాయకుడు, కార్యకర్త పూర్తి అవగాహన కలిగి ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. మంగళవారం రావులపాలెంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్త లు, బూత్ లెవెల్ ఏజెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రజాస్వా



మ్య వ్యవస్థకు అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరిని నమోదు చేయడంతో పాటు, అవసరమైన ఫారం–2ను సక్రమంగా పూర్తి చేసి సమర్పించేలా చర్యలు లని సూచించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు అనవసరంగా తొలగించబడకుండా అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధ్రువీకరించాలని, కొత్తగా అర్హత పొందిన యువతను ఓటర్ల జాబితాలో నమోదు చేయించేందుకు కృషి చేయాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు కీలకమని, ప్రతి అర్హుడికి ఆ హక్కు అందేలా చర్యలు తీసుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జులు, కో–ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, యూనిట్ కో–ఇన్‌చార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం మరియు ఐఏటీఓ మధ్య అవగాహన ఒప్పందం

- రాజమహేంద్రవరంలో జరిగిన ఎంవోయూతో విశాఖపట్నంలో 41వ ఐఏటీఓ వార్షిక సదస్సు నిర్వహణకు మార్గం సుగమం
- 41వ ఐఏటీఓ వార్షిక సదస్సుకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వడం ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో గర్వకారణమని తెలిపిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగ ప్రమోషన్ మరియు డెస్టినేషన్ మార్కెటింగ్‌కు మరింత ఊతం ఇచ్చేలా ఒక కీలక పరిణామం చోటు చేసుకుంది. విశాఖపట్నం నగరంలో 2026 సెప్టెంబర్ 10 నుండి 12 వరకు 41వ ఐఏటీఓ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్) వార్షిక సదస్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో రాజమహేం ద్రవరంలోని హుకుంపేట క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అథారిటీ మరియు ఐఏటీఓ మధ్య ఈరోజు అధికారికంగా అవగాహన ఒప్పందం (వీశిఖ) కుదిరింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక అథారిటీ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ(ఎఫ్ ఏసీ) ఎ.ఎ.ఎల్. పద్మావతి, ఐఏటీఓ జాతీయ అధ్యక్షుడు రవి గోసేన్ ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. లిఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ. 41వ ఐఏటీఓ వార్షిక సదస్సుకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వడం ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో గర్వకారణమన్నారు. దేశంలోనే అత్యున్నత పర్యాటక పరిశ్రమ సంస్థకు మన రాష్ట్ర పర్యాటక సామర్థ్యంపై ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశాలమైన తీరప్రాంతం, స్వచ్ఛమైన బీచ్‌లు, బౌద్ధ వారసత్వ ప్రదేశాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, ఎకో–టూరిజం ప్రాంతాలు, హిల్ స్టేషన్లు, అడ్వెంచర్ టూరిజం అవకాశాలు మరియు వేగంగా విస్తరిస్తున్న ఆతిథ్య రంగాల అద్భుతమైన కలయిక ఉందని మంత్రి



అభిప్రాయపడ్డారు. ఈ సదస్సు ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పర్యాటక రంగ భాగస్వాములలో ఆంధ్రప్రదేశ్ యొక్క కీర్తి ప్రతిష్టలు మరింత పెరుగుతాయని, దీనివల్ల రాష్ట్రానికి పర్యాటకుల రాక, పెట్టుబడులు మరియు ఉపాధి కల్పన గణనీయంగా పెరుగుతాయని , ఆర్థికాభివృద్ధి జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు దేశం నలుమూలల నుండి 1,000 కంటే ఎక్కువ మంది ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. వీరిలో ప్రముఖ టూర్ ఆపరేటర్లు, హోటల్ యజమానులు, రవాణా ఆపరేటర్లు, డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ కంపెనీలు, ట్రావెల్ ప్రొఫెషనల్స్, పర్యాటక పారిశ్రామికవేత్తలు, మీడియా ప్రతినిధులు మరియు కేంద్ర, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు ఉంటారని పేర్కొన్నారు.ఈ మూడు రోజుల కార్యక్రమంలో బిజినెస్ సెషన్స్, పర్యాటక ప్రదర్శనలు, డెస్టినేషన్ ప్రెజెంటేషన్లు, బిజినెస్–టు–బిజినెస్ నెట్‌వర్కింగ్ సమావేశాలు, పర్యాటక పరిశ్రమ చర్చలు, ఫెమిలియరైజేషన్ (ఫ్యామ్) టూర్లు మరియు భాగస్వాముల పరస్పర చర్చలు ఉంటాయని మంత్రి వివరించారు. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్ పర్యాటక బలాలను మరియు అభివృద్ధి అవకాశాలను జాతీయ వేదికపై చాటడానికి ఎంతగానో తోడ్పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.సదస్సు ఏర్పాట్లలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఇప్పటికే స్థానిక పర్యాటక భాగస్వాములు, ఆతిథ్య రంగ ప్రతినిధులు, ట్రావెల్ ట్రేడ్ అసోసియేషన్లతో సమన్వయ ప్రక్రియను ప్రారంభించింది. తద్వారా ఎలాంటి లోటుపాట్లు లేకుండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.